

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగవంతం చేయాలి**

- ఏజెన్సీ ప్రాంతాల్లో అవకాశాలు కాదు... అవగాహన లేకే వెనుకబాటుతనం
- హైపవర్ కమిటీ సమావేశంలో సీఎం చంద్రబాబు

5






# భవిష్యత్ నిర్మాతలు టీచర్లే

- ప్రతి పాఠశాలకూ ఓ బ్రాండ్ ఉండాలి
- దేశానికే ఆదర్శంగా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్
- ఏఐ వచ్చినా టీచర్ స్థానం భర్తీ కాదు
- ఉపాధ్యాయ దినోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

*భవిష్యత్ పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. శనివారం విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి పాల్గొన్న ఆయన సమాజంలో సాంకేతిక మార్పులకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో 2027 నాటికి 100 శాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ప్రకటించారు. ఏఐ వంటి వ్యవస్థలు వచ్చినా ఉపాధ్యాయుల స్థానాన్ని ఏదీ భర్తీ చేయలేదని, టీచర్ల వద్ద లేని సమాధానం ఏఐ కూడా చెప్పలేదన్నారు. ప్రతి పాఠశాలకూ ఓ బ్రాండ్ ఉండాలని పిలుపునిచ్చారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతో పాటు మానవీయ విలువలు, దేశభక్తి, ప్రకృతి పట్ల ప్రేమ పెంపొందించాలని సూచించారు. తాను చదువుకునే రోజుల్లో భక్తవత్సలం అనే ఉపాధ్యాయుడి చేతిలో దెబ్బలు తిన్నానని సీఎం నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 175 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు.*

2



## యూనివర్సిటీల్లో విద్యా సంస్కరణలపై దృష్టి సారించాం



- వచ్చే ఏడాది ఏప్రిల్‌నాటికి ఫ్యాకల్టీ రిక్రూట్ చేస్తాం
- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో నెం.1గా నిలపడమే నా ధ్యేయం
- మరో మూడు డీఎస్సీలను కూడా విజయవంతంగా నిర్వహిస్తాం
- విద్యా శాఖ మంత్రి నారా లోకేష్

6

*యూనివర్సిటీల్లో విద్యా సంస్కరణలపై దృష్టి పెట్టామని, పెండింగ్‌లో ఉన్న ఫ్యాకల్టీ నియామకాలను వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి పారదర్శకంగా భర్తీ చేస్తామని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో విశ్వవిద్యాలయాలను నెం.1గా నిలపడమే తన ధ్యేయమన్నారు. విజయవాడలో శనివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవంలో లోకేష్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో తొలి మెగా డీఎస్సీని ఎంత పారదర్శకంగా నిర్వహించామో 2029 నాటికి మరో మూడు డీఎస్సీలను కూడా అదే రీతిలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. జీవో నెం.117 రద్దు చేసి 10వేల ప్రాథమిక పాఠశాలల్లో 'వన్ క్లాస్–వన్ టీచర్' విధానాన్ని అమలు చేశామని తెలిపారు. ఫలితంగా ఈ ఏడాది ఏకంగా 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఒక 'లీప్' మోడల్ స్కూల్‌ను అభివృద్ధి చేసి రాబోయే రోజుల్లో సర్కారీ బడుల ముందు 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టే స్థాయికి విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.*

# ఉద్యోగులకు శుభవార్త



- 12వ పీఆర్సీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి హామీ
- రెండు డీఏలు విడుదల చేస్తామని చంద్రబాబు ప్రకటన

4

*రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారుల దీర్ఘకాలిక డిమాండ్లపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన శనివారం ఉద్యోగ సంఘాల నేతలతో జరిగిన సుదీర్ఘ చర్చలు విజయవంతమయ్యాయి. 12వ వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) నియామకం, అక్టోబరు 1 నుంచి రెండు కరువు భత్యాల (డీఏ) విడుదల, సంక్రాంతి నాటికి సరెండర్ లీవుల చెల్లింపుతో పాటు అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పునరుద్ధరణకు సీఎం అంగీకారం తెలిపారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టుకు నిధుల విడుదలతో ఈహెచ్ఎస్ సమస్యకూ పరిష్కారం చూపారు. వార్షికంగా రూ.2,880 కోట్ల అదనపు భారాన్ని భరిస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలపై ఉద్యోగ వర్గాలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నాయి.*

## బాలల సంరక్షణ మనందరి ఉమ్మడి బాధ్యత

**హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్ ఉద్బోధ**

**జువైనెల్ జస్టిస్ చట్టం-2015 అమలుకు దశాబ్దం పూర్తి**


**భవిష్యత్ కార్యాచరణపై రాష్ట్ర స్థాయి సంప్రదింపుల సమావేశం**

14

## గ్రామీణ ప్రజలకు పూర్తిస్థాయి తాగునీటి భద్రత

- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చర్యలు
- తాగునీటి వ్యవస్థల బలోపేతంపై దృష్టి
- రాష్ట్రవ్యాప్తంగా యుద్ధప్రాతిపదికన ఫిల్టర్ బెడ్ల పునరుద్ధరణ పనులు

18



## గిరిజనుల ఆరోగ్యానికి మరింత భరోసా

- జన్యుపర రక్త వ్యాధులు ముందస్తుగానే గుర్తింపు
- తలసేమియా, సికిల్‌సెల్ కోసం విశాఖ కేజీహెచ్‌లో ప్రత్యేక ల్యాబ్
- 3 నెలల్లో 121 పరీక్షలు, 94 మందిలో సమస్యల గుర్తింపు
- పరీక్షలు, చికిత్స ఉచితం.. దీర్ఘకాలిక వైద్య పర్యవేక్షణ
- మంత్రి సత్యకుమార్ ప్రత్యేక దృష్టితో సత్ఫలితాలు

17

చైతన్యరథం





# భవిష్యత్ నిర్మాతలు టీచర్లే

- ప్రతి పాఠశాలకూ ఓ బ్రాండ్ ఉండాలి
- దేశానికే ఆదర్శంగా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్
- ఏఐ వచ్చినా ఉపాధ్యాయుల స్థానం భర్తీ కాదు
- సున్నితమైన పరిస్థితుల్లో విద్యా బోధన టీచర్లకు ఓ సవాల్
- ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

విజయవాడ (చైతన్యరథం): విద్యార్థులను భవిష్యత్ ప్రపంచానికి సిద్ధం చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు కోర్సులను రీస్ట్రక్చరింగ్ చేయాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఏఐ, క్వాంటం, రోబోటిక్స్, డేటా అనలటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. విజయవాడలో శనివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. దేశ భవిత అయిన విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వేదిక వద్ద ఏర్పాటుచేసిన ప్రదర్శనను తిలకించి విద్యా శాఖ చేపడుతున్న కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న విద్యా సంస్కరణలను విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ముఖ్యమంత్రికి వివరించారు. ఏఐ వంటి వ్యవస్థలు వచ్చినా ఉపాధ్యాయుల స్థానాన్ని ఏదీ భర్తీ చేయలేదని, టీచర్ల వద్ద లేని సమాధానం ఏఐ కూడా చెప్పలేదని చంద్రబాబు అన్నారు. సాంకేతికతతో పాటు విద్యార్థుల్లో విలువలు, సంస్కృతి, దేశ భక్తి, ప్రకృతి పట్ల ప్రేమ పెంపొందించాలని సూచించారు. పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై మరింత పెరిగిందన్నారు. విద్య కేవలం థియరీకే పరిమితం కాకూడదని, విద్యార్థులు బయటకు వెళ్లి అనుభవపూర్వకంగా నేర్చుకునేలా అవకాశాలు కల్పించాలని సూచించారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యా విధానం ఉండాలన్నదే తన ఆలోచన అని వెల్లడించారు.




భవిష్యత్తును ముందుగానే ఊహించి నిర్ణయాలు తీసుకోవడం వల్లే ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకున్నామని సీఎం చెప్పారు. పాలనా సంస్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలు తెలుగు వారిని అగ్రస్థానంలో నిలిపాయని పేర్కొన్నారు. వచ్చే 10-15 ఏళ్లలో విభిన్నమైన భారతదేశాన్ని చూడబోతున్నామని చెప్పారు.

## 2027 నాటికి సంపూర్ణ అక్షరాస్యత

ఉపాధ్యాయులు తమ పాఠశాలలను ప్రత్యేక బ్రాండ్‌గా తీర్చిదిద్దాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.చదువుకునే వయసులో ప్రతి విద్యార్థీ బడిలో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివేలా ప్రోత్సహించాలని, ఆవిష్కరణలు, సృజనాత్మకత, కష్టాలను ఎదుర్కొనే తత్వాన్ని వారిలో పెంచాలని సూచించారు. ఏడో తరగతి చదివే విద్యార్థులు సైతం ఏఐలో ప్రావీణ్యం సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి పాఠశాలా మోడల్ స్కూల్‌గా మారితే కుటుంబాలు, గ్రామాలు, చివరకు దేశం మారుతుందని చెప్పారు. విద్యార్థులను నాయకత్వ లక్షణాలతో తీర్చిదిద్దాలని కోరారు. క్రీడలు, ప్రకృతితో విద్యార్థులను అనుసంధానం చేయాలని, ప్రతి శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా మొక్కలు నాటాలని సూచించారు. 2027 నాటికి రాష్ట్రంలో వంద శాతం అక్షరాస్యత సాధించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం తెలిపారు. క్లిక్కర్, ఏఐ ట్యూటర్ వంటి సాంకేతికతలను ఉపయోగించి బోధనలో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటే.. ఆంధ్రప్రదేశ్ దేశంలో నెం.1గా ఉండాలని ఆకాంక్షించారు. ఆ లక్ష్యానికి పునాది పాఠశాలల్లోనే పడాలని, దాన్ని సాధించేది ఉపాధ్యాయులేనని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఉపాధ్యాయుల నియామకాలు అవసరమనే ఆలోచనతో తమ హయాంలోనే డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చామని చంద్రబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామక ఫైలు పైనే చేశామని చెప్పారు. నియామకాలను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు 350కి పైగా పిటిషన్లు వేసినా వాటన్నింటినీ అధిగమించి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఉపాధ్యాయుల ప్రతిభే వారికి కొలమానంగా ఉండేలా కౌన్సెలింగ్ ప్రక్రియను తీసుకొచ్చామని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక చట్టం తీసుకొచ్చామని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని చెప్పారు.







ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన తూర్పు గోదావరి జిల్లా రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీచర్ రమ్యసుధ, కడప జిల్లా పోరుమామిళ్లలోని ఏపీఎస్ఎస్ డీసీ స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ కె.వెంకట్రావులకు వేదికపై సీఎం చంద్రబాబునాయుడు పక్కనే కూర్చొనే అవకాశం కల్పించి సమున్నతంగా గౌరవించారు

## సవాళ్లను సమర్థంగా ఎదుర్కొందాం

టెక్నాలజీతో ఉపాధ్యాయులకు కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయన్నారు.

(తరువాయి 3లో..)



చైతన్యరథం



# భవిష్యత్ నిర్మాతలు టీచర్లే

(2వ పేజీ తరువాయి.. )

టీచింగ్ ప్రొఫెషన్ పూర్తిగా మారిపోయిందన్నారు. గతంలో దండనతో అయినా పాఠాలు నేర్పించేవారని, ఇప్పుడు కనీసం తిట్టినా ఇబ్బందులు ఎదురవుతున్నాయని సీఎం వ్యాఖ్యానించారు. సున్నితమైన పరిస్థితుల మధ్య ఉపాధ్యాయులు వివేకంతో ఆలోచన చేసి వ్యవహారాన్ని చక్కబెట్టాలన్నారు. మానసిక బలహీనతతో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని.. సామాజిక మాధ్యమాల ప్రభావంతో చెడు అలవాట్లకు బానిస అవుతున్నారని, ఈ పరిస్థితులు ఆవేదన కలిగిస్తున్నాయని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు ఈ తీరుకు అద్దం పడుతున్నాయన్నారు. పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ప్రిన్సిపల్‌ను చంపేయగా విజయనగరంలో ఓ పిల్లాడు తల్లినే హత్య చేశాడని అన్నారు. విశాఖలో టీచర్ ఓ దెబ్బ కొట్టగానే ఆరేళ్ల బాబు షాక్‌తో ప్రాణాలు విడిచాడని... ఈ తరహా ఘటనలను గతంలో ఎప్పుడూ



చూడలేదన్నారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో విద్యా బోధన సవాళ్లతో కూడిన అంశంగా మారిపోయిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దీనికి పరిష్కారంగా ఆధ్యాత్మికతను, యోగా, ధ్యానం లాంటి ఉత్తమ పద్ధతుల్ని అలవాటు చేయాలని పిలుపునిచ్చారు.

## ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వరాలు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీఎం పలు వరాలు ప్రకటించారు. 12వ పీఆర్సీ నియామకానికి అంగీకారం తెలిపామని చెప్పారు. రెండు డీఏలను అక్టోబరు నుంచి ఇవ్వాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. 2022 సరెండర్ లీవ్ మొత్తాన్ని సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. పోలీసులకు ఈ దసరాకు అదనపు సరెండర్ లీవ్ ఇస్తామన్నారు. పెన్షనర్లకు అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్‌ను 10-15 శాతం పెంచుతున్నట్టు ప్రకటించారు. ఎంప్లాయిస్ హెల్త్ ఇన్సూరెన్స్ మొత్తాన్ని ప్రతినెలా జమచేసేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యల్ని కలుపుకుని వెళ్లాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. గతంలో ఉద్యోగులకు ప్రతినెలా మొదటి తేదీన జీతాలు అందేవి కావని, ఇప్పుడు ఆ ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. గత పాలకులు ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద క్యూలో నిలబెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఎప్పుడూ గౌరవం ఇస్తుందని స్పష్టం చేశారు. భారతీయ సంస్కృతి ప్రపంచంలోనే అత్యుత్తమమన్నారు. విలువలను, సంస్కృతి, సంప్రదాయాలు, దేశభక్తి, ప్రకృతి పట్ల ప్రేమను విద్యలో భాగం చేయాలని సూచించారు. జీవితాంతం నేర్చుకునే విధానాన్ని అలవాటు చేసుకోవాలని చెప్పారు. భారత్ మళ్లీ విశ్వగురు స్థానానికి రావాలంటే అది ఉపాధ్యాయుల వల్లే సాధ్యమని... విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దాలని సీఎం ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 175 మంది ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సత్కరించారు. వారికి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. అవార్డు సాధించిన దివ్యాంగ ఉపాధ్యాయుడు ఎం.పద్మనాభాన్ని సత్కరించేందుకు ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి స్వయంగా వేదిక దిగివెళ్లారు. ఆయన్ను సత్కరించి ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ వర్ల రామయ్య, విద్యా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.













# 12వ పే రివిజన్ కమిషన్ నియమిస్తాం

- రెండు పెండింగు డీఏలను విడుదల చేస్తాం
- గత ప్రభుత్వం రద్దు చేసిన అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పునరుద్ధరిస్తాం
- ఈహెచ్ఎస్ స్ట్రీమ్‌లైన్... 2022 ఏడాది సరెండర్ లీవులు విడుదల చేస్తాం
- ఆర్థిక ఇబ్బందులున్నా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నాం
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- ప్రభుత్వ నిర్ణయాలపై ఉద్యోగుల హర్షం... ప్రభుత్వానికి సహకరిస్తామని వ్యాఖ్య







అమరావతి (చైతన్యరథం): ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 12వ పే రివిజన్ కమిషన్ ఏర్పాటుకు ఆయన ఆమోదం తెలిపారు. పెండింగులో ఉన్న నాలుగు డీఏల్లో రెండు డీఏల విడుదలకు అంగీకరించారు. వీటితో పాటు మరికొన్ని ముఖ్యమైన పెండింగు అంశాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. రాష్ట్ర ఆదాయ-వ్యయాల లెక్కలను ఉద్యోగుల ముందుంచారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా.... ఉద్యోగుల సమస్యలపై సానుకూలతతో ఉన్నామని తెలిపారు. ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలను సీఎం ప్రకటించారు. 12వ పీఆర్సీ నియామకానికి అంగీకరించారు. 1-7-2024, 1-1-2025లకు చెందిన రెండు డీఏల విడుదలకు ఆమోదం తెలిపారు.

ఈ రెండు డీఏలను 2026 అక్టోబరు 1 నుంచి చెల్లిస్తామన్నారు. 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవులను వచ్చే సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాలో వేయడానికి అంగీకరించారు. ఇక పోలీసులకు ఒక అడిషనల్ సరెండర్ లీవ్‌ను ఈ దసరాకు చెల్లించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇక గత ప్రభుత్వం రద్దు చేసిన పెన్షనర్ల అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నుంచి ఇచ్చేందుకు నిర్ణయించారు. దీంట్లో భాగంగా 70 ఏళ్లు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిన వారికి 15 శాతం మేర అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ వర్తింపచేయనున్నారు. ఇక ఎంప్లాయిూస్‌ను హెల్త్ స్కీమ్‌ను స్ట్రీమ్ లైన్ చేస్తూ వచ్చే నెల నుంచే ఏ నెలకు ఆ నెల ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌కు చెల్లింపులు జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల కోసం తీసుకున్న ఈ నిర్ణయాలతో ఏటా రూ.2,880 కోట్లు ప్రభుత్వానికి ఖర్చు కానుంది.

## రూ.30వేల కోట్లకు పైగా పెండింగ్ బకాయిలు చెల్లించాం

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... 'మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలి. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా... గత రెండేళ్ల కాలంలో ఒకటో తేదీన క్రమం తప్పకుండా జీతాలు ఇస్తున్నాం. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఇస్తున్నాం. 11వేల మంది సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ వర్తింప చేశాం. ఉద్యోగులకు సంబంధించి ఉన్న పెండింగ్ బిల్లుల్లో ఇప్పటివరకు రూ.30,849 కోట్లు క్లియర్ చేశాం. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా వడ్డీలకు అప్పులు తెచ్చింది. ఆర్థిక సంస్థలతో చర్చించి రూ.1.50 లక్షల కోట్ల మేర అప్పులపై భారీగా ఉన్న వడ్డీలను రీ షెడ్యూల్ చేసి తగ్గించుకోగలిగాం. ప్రస్తుతం సరాసరి 9.1 శాతం వడ్డీని ప్రభుత్వం అప్పులపై చెల్లిస్తోంది. ఈ భారాన్ని ఇంకా తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. విధ్వంసమైన వ్యవస్థలను నెమ్మదిగా గాడిన పెడుతున్నాం. గత పాలకులు ఉద్యోగులను దగ్గరకే రానీయలేదు. రివర్స్ పీఆర్సీ ఇచ్చారు... అలాంటి పరిస్థితులు ఉద్యోగులు మరిచిపోవద్దు. గత ప్రభుత్వం రిటైరైన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్‌ను కూడా పెండింగులో పెట్టింది. ఉద్యోగులను అవమానించేలా వాలంటరీలతో కరపత్రాలు పంపిణీ చేయించారు.. హోర్డింగులు పెట్టించారు... పేపర్లో ప్రకటనలు ఇచ్చారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మధ్యవర్తులతోనే మాట్లాడే పరిస్థితి నాడు ఉండేది. సమస్యల పరిష్కారం కోసం నాటి సీఎం కాళ్లు పట్టుకోవాలని అప్పుడు మంత్రులుగా ఉన్న వారు కామెంట్లు చేశారు... అవమానించారు. మంచికి చెడుకు ఉన్న వ్యత్యాసాన్ని ఉద్యోగులంతా గుర్తించాలి. మేం ఉద్యోగులను గౌరవిస్తున్నాం... సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నాం. రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందిపడకూడదని వారి సమస్యల పరిష్కారానికీ అధిక ప్రాధాన్యతనిచ్చాం. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ సానుకూలంగా ఉంటాం. ఆర్థిక వెసులుబాటు ఉంటే ఉద్యోగులకు సంబంధించిన ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం. 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేశాం. విభజనకు వ్యతిరేకంగా పోరాడింది ఉద్యోగులే. వారిని గౌరవించాలని.. ఇబ్బందులు వస్తాయని తెలిసినా... 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాం. ఉద్యోగులు వారి సమస్యల గురించి.. యూనియన్ల కోసం పని చేస్తారు. నేను రాష్ట్రం కోసం... ప్రజల కోసం ఆలోచించాలి. ఇందులో ఉద్యోగులూ భాగమే." అని ముఖ్యమంత్రి చెప్పారు.

## గత పాలకుల నిర్వాకం వల్ల పెళ్లిళ్లను వాయిదా వేసుకున్నాం: ఉద్యోగులు

ఉద్యోగుల పెండింగు సమస్యలను.. డిమాండ్లను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటనపై సమావేశానికి హాజరైన ఉద్యోగ సంఘాల నేతల హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యలపట్ల సానుకూలత కనబరిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో పీఎఫ్ లోన్లు కూడా ఇవ్వకుండా వేధించడం వల్ల పిల్లల పెళ్లిళ్లు కూడా వాయిదా వేసుకున్న పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. రిటైర్మెంట్ ఉద్యోగులకు మేలు చేసేలా ఉన్న అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను గత ప్రభుత్వం రద్దు చేసింది. దాన్ని కూటమి ప్రభుత్వం పునరుద్ధరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థల్లోని ఉద్యోగులకు ఉద్యోగ విరమణ వయసును పెంచినందుకూ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రానికున్న ఆర్థిక ఇబ్బందులను తాము అర్థం చేసుకున్నామని... రాష్ట్రాభివృద్ధికి, ప్రభుత్వానికి తమవైపు నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తామని ఉద్యోగులు వెల్లడించారు. సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





చైతన్యరథం




## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో

# విచారణ వేగవంతం చేయాలి

- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- ఎస్సీ, ఎస్టీల ఆర్థిక సాధికారతకు సమగ్ర కార్యాచరణ
- ఏజెన్సీ ప్రాంతాల్లో అవకాశాలు కాదు... అవగాహన లేకే వెనుకబాటుతనం
- ఎస్సీ, ఎస్టీ హైపవర్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు





అమరావతి (చైతన్యరథం): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి విచారణ వేగంగా జరిపి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను కోర్టుల్లో త్వరగా పరిష్కరించేలా చూడాలని, ప్రత్యేక సెషన్ కోర్టులు, స్పెషల్ కోర్టుల్లో కేసులను రేషనలైజ్ చేసి పరిష్కరించాలని సూచించారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, తప్పు చేసిన వారికి శిక్షపడేలా వ్యవస్థ పని చేయాలని స్పష్టం చేశారు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు, సంక్షేమంపై రాష్ట్ర స్థాయి అత్యున్నత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల రక్షణ, సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వైద్యారోగ్యం తదితర అంశాలపై సీఎం కీలక సూచనలు చేశారు. గుంటూరు, అనంతపురం, తూర్పు గోదావరి, ప్రకాశం జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలకు సంబంధించి ఎక్కువ కేసులు నమోదైన అంశంపై ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సూచించారు. కేసుల సంఖ్యతో పాటు వాటి స్వభావం, కారణాలు, పరిష్కారానికి పడుతున్న సమయం వంటి అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. కేసుల పరిష్కారం వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు అందుతున్న పరిహారం సద్వినియోగం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిహారంతో పాటు హౌసింగ్ వంటి ఇతర ప్రయోజనాలను కూడా బాధితులకు త్వరితగతిన అందించాలని సూచించారు.

### ఎప్పటికప్పుడు జిల్లా, డివిజన్ స్థాయి సమావేశాలు

జిల్లా స్థాయిలో నిర్వహించాల్సిన సమావేశాలు ఇంకా 131 పెండింగ్‌లో ఉండటంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై జిల్లా కలెక్టర్లు ఈ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదిక వెలువడి రెండున్నర దశాబ్దాలు పూర్తయిన నేపథ్యంలో అప్పటి పరిస్థితులు, ప్రస్తుతం వచ్చిన మార్పులను సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. గతంలో ఉన్నట్టుగా రెండు గ్లాసుల విధానం, దేవాలయాల్లోకి ప్రవేశం వంటి వివక్షలు ఇప్పుడు లేవని... ఎస్సీ, ఎస్టీల్లో ఆర్థిక సాధికారత కల్పించడంతో పాటు ఆత్మవిశ్వాసం పెంచేలా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో ఇంక్లూజివ్ గ్రోత్ సాధించేలా కృషి చేయాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లోని విద్యార్థుల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. విద్యార్థులను ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొందే స్థాయికి తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రంలో 5లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు చదువుతున్న హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడం వల్ల మరింత ప్రయోజనం కలిగే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలోని విద్యా సంస్థల నుంచి కనీసం 5 నుంచి 10 శాతం మంది విద్యార్థులు ఉన్నత స్థాయి విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొందేలా నాణ్యమైన విద్య అందించడంపై దృష్టి పెట్టాలన్నారు. ఇటువంటి మంచి అంశంపైనా కొన్ని పార్టీలు వివాదం సృష్టిస్తున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుని ప్రగతి సాధించకూడదన్న ఉద్దేశంతోనే వారు ఈ అంశాన్ని వివాదం చేస్తున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు.

### ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఉపాధి కార్యక్రమాలు

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని సంక్షేమ పథకాల్లో లీకేజీలు లేకుండా చూస్తూ ఆయా నియోజకవర్గాన్ని ఓ మోడల్‌గా అభివృద్ధి చేసేలా అంతా సమిష్టిగా పని చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. పీ4, ఎంబీకే 10-20 వంటి కార్యక్రమాలను సమర్థంగా వినియోగించుకుంటే ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతిపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కాఫీ వంటి వాణిజ్య పంటలు, అటవీ ఉత్పత్తుల ద్వారా గిరిజనుల ఆదాయాలను పెంచే అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో అవకాశాలు లేక కాదు... అవగాహన లేక మాత్రమే వెనుకబాటుతనం ఉంటోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, వాటిని ఆదాయ వనరులుగా మార్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల హాస్టళ్లలో నెట్ జీరో విధానం అమలు చేయాలని... విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, మౌలిక వసతులపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ యువత నైపుణ్యంపై దృష్టి పెట్టి స్థానికంగా ఉద్యోగాలతో పాటు విదేశాల్లోనూ అవకాశాలు దక్కించుకునేలా ప్రయత్నిస్తామన్నారు. గత పాలనలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని... కూటమి ప్రభుత్వం వచ్చాకే వాటిని పునరుద్ధరించామని వివరించారు.



### ఫిర్యాదులపై తక్షణ స్పందన

ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో టీచర్లు నివాసం ఉండేలా చూడాలని ఎమ్మెల్యే కొండ్రు మురళి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సీఎం తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ గ్రామాలు, రహదారులపై హరిజనవాడ అనే పేర్లను మార్చాలని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై తక్షణ చర్యలు చేపడతామని సీఎం స్పష్టం చేశారు. గిరిజనులకు ట్రైకార్ రుణాలను పెంచాలని వచ్చిన అభ్యర్థనపైనా సీఎం సానుకూలంగా స్పందించారు. సమావేశంలో మంత్రులు డీబీవీ స్వామి, వి.అనిత, జి.సంధ్యారాణి, ఎంపీలు కృష్ణప్రసాద్, దగ్గుమళ్ల ప్రసాద్, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం




# యూనివర్సిటీల్లో విద్యా సంస్కరణలపై దృష్టి సారించాం

- వచ్చే ఏడాది ఏప్రిల్‌నాటికి ఫ్యాకల్టీ రిక్రూట్ చేస్తాం
- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో నెం.1గా నిలపడమే నా ధ్యేయం
- మరో మూడు డీఎస్సీలను కూడా విజయవంతంగా నిర్వహిస్తాం
- 2లక్షల మంది ఉపాధ్యాయులను రిక్రూట్ చేసిన ఘనత సీబీఎన్‌ది
- ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను దేశానికే రోల్ మోడల్ చేద్దాం
- గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): దశాబ్దాలుగా జరగని యూనివర్సిటీ ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్ కూడా పారదర్శకంగా నిర్వహించి వచ్చే ఏడాది ఏప్రిల్‌కి ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియామకాలు పూర్తిచేసి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేస్తామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానోత్సవాన్ని విజయవాడ ఎ-1 కన్వెన్షన్ సెంటర్లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'ప్రజా ప్రభుత్వంలో మొదటి డీఎస్సీని ఏవిధంగా పారదర్శకంగా నిర్వహించామో 2029లోగా మరో మూడు డీఎస్సీలను కూడా అలానే నిర్వహిస్తాం. నాకు క్రమశిక్షణ నేర్పిన తొలి గురువు అమ్మ. సమాజంలో గౌరవంగా నిజాయితీగా ఎలా బతకాలో నేర్పించింది నా తండ్రి చంద్రబాబునాయుడు.' అన్నారు.

## డీఎస్సీ అంటే సీబీఎన్... సీబీఎన్ అంటే డీఎస్సీ

భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మించిన రోజునే మనందరం టీచర్స్ డేగా జరుపుకుంటున్నాం. బిజీ షెడ్యూలులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఇది విద్య, గురువుల పట్ల ఆయనకున్న గౌరవం. సీబీఎన్ హయాంలో 14 డీఎస్సీలు నిర్వహించగా సుమారు రెండు లక్షల మంది ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. సీబీఎన్ అంటే డీఎస్సీ... డీఎస్సీ అంటే సీబీఎన్. ముఖ్యమంత్రిగా 4వసారి ప్రమాణం చేసిన తర్వాత తొలి సంతకం పెట్టింది డీఎస్సీ ఫైలు పైనే. ఆనాడు నేను గౌరవ ముఖ్యమంత్రికి పారదర్శకంగా డీఎస్సీ నిర్వహిస్తానని హామీ ఇచ్చాను. 16వేల టీచర్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత తీసుకున్నాను. ఈరోజు మా విద్యా శాఖ ఆ హామీని అమలుచేసి చూపించింది. పనిచేసేవాళ్లకే రాళ్లదెబ్బలు ఉంటాయి. ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వారు ఈరోజు నాపై అనేక ఆరోపణలు చేస్తున్నారు. ఏమీ పర్వాలేదు. నేను భయపడను.

## ఉపాధ్యాయులపై పవిత్రమైన బాధ్యత

ఇక్కడున్న ఉపాధ్యాయులందరిపైనా ఒక పవిత్రమైన బాధ్యత ఉంది. ఈరోజు ఇంట్లో కన్నా ఎక్కువ సమయం పిల్లలు మనతో ఉంటారు. విలువలు, విద్య, క్రమశిక్షణ పిల్లలు మన దగ్గర నేర్చుకుంటారు. ఈరోజు నేను ఈ స్థాయికి రావడానికి తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులే ప్రధాన కారణం. అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన నెలకి నేను పుట్టాను. ముఖ్యమంత్రి మనుమడు అయినంత మాత్రాన స్కూల్లో డిసిప్లిన్ తప్పితే టీచర్లు ఒప్పుకునేవారు కాదు. క్రమశిక్షణే ఈరోజు నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పాల్సిన పవిత్రమైన బాధ్యత గురువులపై ఉంది. స్విట్జర్లాండ్ విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన యోహాన్ హెన్రిచ్ పెస్టలోజ్జి Give me a child for seven years. ఆ తర్వాత ఎవరూ ఆ పిల్లాడిని మార్చలేరు అని చెప్పారు. ఆ శక్తి ఇక్కడున్న ఉపాధ్యాయుల్లో ఉంది.

## యూనివర్సిటీలను కూడా నెం.1గా తయారుచేస్తాం

ఉపాధ్యాయుల ట్రాక్ రికార్డు, అద్భుతాలు చూసి 175 మందిని ప్రభుత్వం గుర్తించింది. గత ఏడాది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో ఒక టీమ్‌ని సింగపూర్ పంపాం. మరికొంత మందిని ఫిన్లాండ్ పంపాం. అక్కడ మెరుగైన బోధనా పద్ధతులు అధ్యయనం చేసి, ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ని ప్రపంచంలోనే నెం.1గా తీర్చిదిద్దడమే నా ధ్యేయం. మీ అందరికీ మరో పది మంది ఉపాధ్యాయుల చొప్పున అనుసంధానిస్తాం. వ్యవస్థను ఇంకా మెరుగుపరచాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆ ఛాలెంజ్ స్వీకరించాలని ఇక్కడున్న ఉపాధ్యాయులను కూడా కోరుతున్నాం. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తప్పనిసరిగా హయ్యర్ ఎడ్యుకేషన్‌లో కూడా ఎక్స్‌పోజర్ విజిట్స్ ఏర్పాటుచేసి మన ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నెం.1 చేసేందుకు కృషి చేస్తాం.

## టీచర్లలో అద్భుతమైన శక్తి దాగి ఉంది

ఒక టీచర్ పక్షి ఎలా ఎగురుతుంది అనేది క్లాస్‌రూమ్‌లో నేర్పించారు. దాని తర్వాత టీచర్ ఏకంగా బీచ్ దగ్గరకు తీసుకెళ్లి పిల్లలందరికీ పక్షులు ఎలా ఎగురుతాయో అని అద్భుతంగా వివరించారు.

(తరువాయి 7లో..)





# యూనివర్సిటీల్లో విద్యా సంస్కరణలపై దృష్టి సారించాం





(6వ పేజీ తరువాయి.. )

ఆ టీచర్ పేరు శివ సుబ్రహ్మణ్యం. ఆ బ్యాచ్‌లో ఒక వ్యక్తి ఉన్నారు. ఆయన పేరు ఏపీజే అబ్దుల్ కలాం. ఆ టీచర్ ప్రాక్టికల్‌గా ఎక్స్‌ప్లెయిన్ చేసినప్పుడు అబ్దుల్ కలాంకు 'నేను ఒక మిసైల్ మ్యాన్ అవ్వాలి' అన్న ఆలోచన వచ్చింది. అలాంటి శక్తి మీ అందరిలోనూ ఉంది. ఇక్కడున్న ఉపాధ్యాయులే కాదు, ఈరోజు లైవ్‌లో చూస్తున్న ప్రతి ఉపాధ్యాయుడిలోనూ శక్తి ఉంది. ప్రాక్టికల్ లెర్నింగ్ అనేది చాలా చాలా అవసరం. మేము చేయగలిగింది టెక్స్ట్‌బుక్స్, ఎక్స్‌పోజర్ విజిట్స్, వీడియోస్, క్లిక్కర్స్ అందించడం... అవన్నీ మీరు చూస్తున్నారు. ప్రాక్టికల్‌గా నేర్పాల్సిన బాధ్యత ఇక్కడున్న ఉపాధ్యాయుల పైన ఉంది. ఒక్క టీచర్ అబ్దుల్ కలాంను ఏ స్థాయికి తీసుకొచ్చారో ఒకసారి అంతా ఆలోచించాలి. సైంటిస్ట్‌గా, మిసైల్ మ్యాన్‌గా, భారతరత్న అవార్డు గ్రహీతగా, భారత రాష్ట్రపతిగా పనిచేసి దేశం గర్వించదగ్గ వ్యక్తిగా ఎదిగారు. మీ అందరిపైనా ఆ పవిత్రమైన బాధ్యత ఉంది.

### అంగన్‌వాడీ నుంచి పీజీ వరకు నెం.1 చేద్దాం

టీచర్‌గా ప్రభావవంతమైన పాత్ర పోషించిన రెండో వ్యక్తి సావిత్రిబాయి పూలే. పది సంవత్సరాలకే ఆమెకు పెళ్లి చేశారు. ఆమె కాలంలో మహిళలు చదువుకోవడమే నేరం. "నేను చదువుతాను, ఉన్నత విద్యకు వెళ్తాను" అని చెప్పి ముందడుగు వేశారు. మొత్తం విద్యా వ్యవస్థను మార్చిన ఫస్ట్ ఉమెన్ టీచర్ ఆఫ్ ఇండియాగా ఆమె తయారయ్యారు. పట్టుదల, కమిట్‌మెంట్ ఏ స్థాయికి తీసుకెళ్తుందో చెప్పడానికి ఒక అద్భుతమైన ఉదాహరణ. వారిని స్ఫూర్తిగా తీసుకుని నేను విద్యా శాఖను ఎంచుకున్నాను. అంగన్‌వాడీ దగ్గర నుంచి పీజీ వరకు ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను కేవలం భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే నెం.1గా చేయడమే నా లక్ష్యం.

### 10వేల స్కూళ్లలో వన్ క్లాస్-వన్ టీచర్

గత ప్రభుత్వానికి, ప్రజా ప్రభుత్వానికి తేడాను ఉపాధ్యాయులం తా గమనించాలి. గతంలో మీరు వద్దన్నా జీవో 117 తీసుకొచ్చారు. దానివల్ల సుమారు 12 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లారు. నేను పాదయాత్ర చేస్తున్నపుడు ఈ విషయాన్ని టీచర్లు చెప్పారు. ఆనాడు కొంతమంది ఉపాధ్యాయులను ఏకంగా మద్యం షాపుల ముందు నిలబెట్టారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను పారదర్శకంగా నడిపించాలన్న ఆలోచనతో మొదట జీవో 117 రద్దు చేశాం, అందరితో మాట్లాడి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ వ్యవస్థను తీసుకొచ్చాము. మేం అధికారంలోకి వచ్చినప్పుడు కేవలం 3 శాతం పాఠశాలల్లోనే 'వన్ క్లాస్-వన్ టీచర్' ఉండేవారు. ఇప్పుడు 33 శాతం పాఠశాలలకు పెంచి, 10 వేల ప్రాథమిక పాఠశాలల్లో 'వన్ క్లాస్-వన్ టీచర్' విధానం తీసుకొచ్చాం.

### పారదర్శక విధానాలతో విద్యా సంస్కరణలు తెచ్చాం

టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తీసుకొచ్చాం. సీనియారిటీ లిస్ట్ ఫిక్స్ చేశాం. మెగా డీఎస్సీ ద్వారా



16వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. కరిక్యులమ్‌లో అనేక మార్పులు తీసుకొచ్చాం. ఇంకా మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. 'లీప్' యాప్ కూడా తీసుకొచ్చాం. సర్వీస్ మ్యాటర్స్ కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఈరోజు ప్రజా ప్రభుత్వం మీకు ఈ లీప్ యాప్ అందించింది.

### ప్రతి నియోజకవర్గానికి ఒక లీప్ మోడల్ స్కూలు

బాపట్ల మెగా పీటీఎంలో ముఖ్యమంత్రి మధ్యాహ్న భోజనంలో మార్పులు చేయాలని చెప్పారు. ఆయన సూచనల మేరకు ఏకంగా వర్క్‌షాప్ ఏర్పాటు చేసి పిల్లలకు ఫైన్ రైస్ అందిస్తున్నాం. సీఎం ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తారో చెప్పడానికి ఒక అద్భుతమైన ఉదాహరణ. ఈరోజు అందిస్తున్న మిల్లెట్ చిక్కీలను సీఎం టేస్ట్ చేసి ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. అంతేకాకుండా శనివారాన్ని 'నో బ్యాగ్ డే'గా ప్రకటించాం. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావుకి క్యాబినెట్ ర్యాంక్ ఇచ్చి నైతిక విలువలపై పుస్తకాలు రూపొందించి పిల్లలకు అందిస్తున్నాం. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రులో ఒక లీప్ మోడల్ స్కూల్‌ను అభివృద్ధి చేసుకున్నాం. ఆ మోడల్‌ను రాబోయే రోజుల్లో ప్రతి నియోజకవర్గానికీ తీసుకొచ్చి... చివరకు మోడల్ ప్రైమరీ స్కూల్ వరకు తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

### ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలలకు 1.10లక్షల మంది విద్యార్థులు

ఈ ఏడాది ప్రైవేటు నుంచి ప్రభుత్వ స్కూళ్లకి 1.10లక్షల మంది మారారు. అందుకు కారణం మా ఉపాధ్యాయులే. ఇందులో కీలక పాత్ర వహించిన కొంతమంది పేర్లు నేను చదవాలనుకుంటున్నాను. గంగాధర్ అనే టీచర్ ఏకంగా అద్భుతంగా వీడియో తయారు చేసి పిల్లలు ఎందుకు ప్రభుత్వ పాఠశాలకు రావాలో చెప్పారు. ఆయనే స్వయంగా హ్యాండ్ మైక్ పట్టుకుని ఊరూరా తిరిగి చైతన్యం తీసుకొచ్చారు. మరోవైపు అరుణ్‌కుమార్ అనే ఒక టీచర్ తోటి టీచర్ల సహకారంతో ఏకంగా తల్లిదండ్రులను ఒప్పించి 110 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. నడుపూరు హైస్కూల్లో ఉపాధ్యాయులు అద్భుతంగా ఫలితాలు సాధించిన పిల్లలను ఊరేగింపుగా తీసుకెళ్లి ఒక ఆదర్శంగా చూపించారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో 6% ఇంప్రూవ్‌మెంట్ చేసి చూపించాం. అది ప్రారంభం మాత్రమే. నా లక్ష్యం 100% ఫలితాల సాధన. కలసికట్టుగా ఈ లక్ష్యాన్ని సాధించి తీరుతాం. దానికి ఉపాధ్యాయులంతా సహకరించాలి.

### యూనివర్సిటీల్లో సంస్కరణలపై దృష్టి సారించాం

అన్నీ బాగున్నాయని రిలాక్స్ అవ్వడం కాదు. నిరంతరం మనం పురోగతి సాధించాలి. అందుకే ఇదొక పవిత్రమైన బాధ్యత. ఇక్కడున్న ఉపాధ్యాయులందరూ దీనిని సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను. బోర్డ్ ఆఫ్ ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో మొదటిసారి ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌లో ఈసారి 10వేల మంది పిల్లల అడ్మిషన్లు పెరిగాయి. ఒకేషనల్ ఎడ్యుకేషన్‌ను కూడా మేము బలోపేతం చేశాం. కాంపిటేటివ్ ఎగ్జామ్స్ వైపు కూడా మన పిల్లలను తయారు చేయడం జరుగుతోంది. స్కూల్ ఎడ్యుకేషన్‌లో రిఫార్మ్స్ అన్నీ పూర్తి చేశాం. ఇప్పుడు యూనివర్సిటీలపై దృష్టి సారించాం. యూనివర్సిటీలకు యూనిఫైడ్ యాక్ట్ తీసుకు రావాలన్నది మా లక్ష్యం. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఆక్వా ఎకోసిస్టమ్, ఫార్మా ఎకోసిస్టమ్ వస్తోంది, డేటా సెంటర్, సిమెంట్... ఇలా 23 క్లస్టర్స్ వచ్చాయి. అందులో యూనివర్సిటీలు ఇంటిగ్రేట్ అవ్వాలి. రీసెర్చ్ డ్రివెన్ సంస్థలుగా యూనివర్సిటీలు తయారుకావాలి. రాజకీయాలకు అతీతంగా వీసీలను నియమించాం. ఐఐటీలు, ఎన్ఐటీల నుంచి అద్భుతమైన వైస్ ఛాన్సలర్స్‌ను తీసుకొచ్చి నియమించాం. యూనివర్సిటీలను రీసెర్చ్ ఓరియెంటెడ్‌గా చేయడంతో పాటు అకడమిక్ క్యాలెండర్‌ను పర్ఫెక్ట్‌గా అమలు చేయాలనే లక్ష్యంతో మేమందరం పనిచేస్తున్నాం. ఇందుకు మీ అందరి సహకారం అవసరం. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఏపిని నెం.1గా తయారు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

### ఆ విద్యార్థిని మృతి ఆవేదనకు గురిచేసింది

ఈ ఏడాది జూలై 24 పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ఒక చెల్లి అద్భుతంగా మాట్లాడింది. ఆమె ముఖ్యమంత్రి పక్కన కూర్చుని నవ్వుతూ ఫొటో దిగింది. రెండు రోజుల తర్వాత ఆ చెల్లి ఆత్మహత్య చేసుకుంది. ఆమె మృతి ముఖ్యమంత్రిని, నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ప్రతి విద్యార్థి మానసిక స్థితిని అంచనా వేసి సీరియస్‌గా తీసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. అది జరిగిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి నన్ను పిలిచి "ఇంకొకసారి ఇది జరగకూడదు. అది జరగకుండా చూసుకో వాల్సిన బాధ్యత మీ పైన ఉంది" అని చెప్పారు. టెక్నాలజీ ఎంత తీసుకొచ్చినా, కాంటాక్ట్ అవర్స్‌లో పిల్లలు మీ దగ్గరే ఉంటారు. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. కాలానుగుణంగా పిల్లలు సెన్సిటివ్‌గా అవుతున్నారు. వారిలో మనోస్థయిర్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి. ఫెయిల్ అంటే ఫస్ట్ అటెంప్ట్ ఇన్ లెర్నింగ్ అని చెప్పాలి. ఒక పరీక్ష ఫెయిలైనంత మాత్రాన పిల్లలు వాళ్ల జీవితమే ముగిస్తే, తల్లిదండ్రులు ఎంత బాధపడతారో ఆలోచించాలి.

### నో అడ్మిషన్ బోర్డులు వచ్చాయి

గత పేరెంట్-టీచర్ మీటింగ్ నిర్వహించినప్పుడు గౌరవ ముఖ్యమంత్రికి ఒక హామీ ఇచ్చాను. త్వరలో ప్రభుత్వ పాఠశాలల బయట నో అడ్మిషన్ బోర్డులు పెట్టే పరిస్థితి వస్తుందని చెప్పా. ఈ రోజు నేను గర్వంగా చెప్తున్నాను... ఆ పరిస్థితి ఆంధ్ర రాష్ట్రంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే వచ్చింది. అన్నిట్లో వచ్చిందని నేను అనట్లేదు. కానీ అభివృద్ధి వైపు, సంస్కరణల వైపు తొలి అడుగు వేశాం. రాబోయే రోజుల్లో మోడల్ ప్రైమరీ స్కూల్స్‌లో కూడా నో అడ్మిషన్ బోర్డులు పెట్టే పరిస్థితి తీసుకొస్తామని ముఖ్యమంత్రికి హామీ ఇస్తున్నా. పట్టుదలతో నేను విద్యా శాఖను ఎంచుకున్నాను. టైమ్ టు టైమ్ నేను ఫీడ్‌బ్యాక్ తీసుకుంటా. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో నెం.1గా నిలపడమే నా లక్ష్యం. ఇందుకోసం అందరం పట్టుదల, కమిట్‌మెంట్‌తో కలిసికట్టుగా పనిచేద్దాం. యూనివర్సిటీల్లో కోర్సులను సమీక్షించి, ప్రస్తుత కాలంలో అవసరం లేని కోర్సులను తీసేసి, అధునాతన టెక్నాలజీలతో కూడిన కొత్త కోర్సులను తేవాలని ముఖ్యమంత్రి చెప్పారు. నిరంతరం విద్య గురించి ఆలోచించే ముఖ్యమంత్రి మనకు ఉన్నారు. ఆయన నిధులే కాదు, ఆలోచనలు కూడా అందిస్తున్నారు. అటువంటి సీఎం ఉండటం మనందరికీ గర్వకారణమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### ఉపాధ్యాయ దినోత్సవం

## మనలో స్ఫూర్తి నింపాలి

*టీచర్లకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు*



అమరావతి (చైతన్యరథం): 'పాఠ్యాంశాలతో పాటు విలువలు బోధిస్తూ, క్రమశిక్షణ నేర్పుతూ విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించుకునే ఉపాధ్యాయ దినోత్సవం మనందరిలో స్ఫూర్తి నింపాలి. ఆదర్శ జీవితం గడిపి అత్యున్నత స్థానానికి వెళ్లిన ఆయన్ను భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలి.' భావి భారత పౌరులను సమాజానికి అందించి బలమైన దేశ నిర్మాణం కోసం అహర్నిశలూ కృషి చేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సామాజిక మాధ్యమం వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ఒక్కరి విజయంలో టీచర్ పాత్ర కీలకం

అమరావతి (చైతన్యరథం): 'భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పిస్తున్నాను. మహా మహోపాధ్యాయుడి జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం (గురుపూజోత్సవం) ప్రతిఏటా జరుపుకుంటున్నాం. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులు అందరికీ శు భాకాంక్షలు. తల్లి, తండ్రి తర్వాతి స్థానం టీచర్‌దే. ప్రతి ఒక్కరి విజయంలో టీచర్ పాత్ర కీలకం. ఉపాధ్యాయులను గౌరవిద్దాం. విలువలతో కూడిన విద్యా, విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం.' అని సామాజిక మాధ్యమం వేదికగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.



# ఆద్యంతం పండుగ వాతావరణంలో గురుపూజోత్సవం

- **175 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులకు అవార్డుల ప్రదానం**
- **గురువులను ఘనంగా సత్కరించిన సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్**
- **అలరించిన విద్యార్థుల సాంస్కృతిక**

విజయవాడ (చైతన్యరథం): భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని విజయవాడ ఏ-కన్వెన్షన్‌లో మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ దినోత్సవం ఆద్యంతం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ వేడుకకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యాయులు, అధ్యాపకుల అభిప్రాయాలతో ఏర్పాటుచేసిన వాల్ బోర్డులను సీఎం, మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం పలు సూచనలు చేశారు. అనంతరం జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో తూర్పు గోదావరి జిల్లా రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీచర్ రమ్యసుధ, కడప జిల్లా పోరుమామిళ్లలో ఏపీఎస్ఎస్ డీసీ స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న కె.వెంకట్రావులకు వేదికపై సీఎం చంద్రబాబునాయుడు పక్కనే కూర్చొనే అవకాశం కల్పించి సమున్నతంగా గౌరవించారు. అనంతరం 175 మందికి సీఎం, మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రదానం చేశారు. వారిని శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం, మెడల్, జ్ఞాపికతో పాటు రూ.20వేల నగదు అందజేశారు. పాఠశాల విద్యా శాఖ నుంచి 79 మంది, ఇంటర్మీడియట్ నుంచి 24, సాంకేతిక విద్య నుంచి 14, విశ్వవిద్యాలయాల నుంచి 35, కళాశాల విద్య నుంచి 17 మంది, ఇంజనీరింగ్, ఫార్మసీల నుంచి ఆరుగురికి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు బహూకరించారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించు కుని ఏర్పాటుచేసిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.














## ఆంధ్రప్రదేశ్ భవిత కోసం

# చంద్రబాబు టెక్నో- యుటోపియన్ విజన్

చంద్రబాబు నాయుడు ఈ కథను చెబుతున్నప్పుడు చిరునవ్వు చిందించారు. తూర్పుతీరాన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 1995లో బాధ్యతలు చేపట్టినప్పుడు, భవిష్యత్తు ఐటిదేనని గుర్తించి, అమెరికా వెళ్లారు. మొదట్లో బిల్ గేట్స్ ఆయనను కలవడానికి నిరాకరించారు. కానీ చంద్రబాబు పట్టువీడలేదు. బాబు విజన్ తో కన్విన్స్ అయిన గేట్స్ 1998లో బెంగళూరును పక్కన పెట్టి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ భారతీయ స్థావరాన్ని ఏర్పాటు చేశారు. అప్పట్లో హైదరాబాద్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని. ఈరోజు హైదరాబాద్ మైక్రోసాఫ్ట్‌లో 10వేల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఆ తర్వాత నగరానికి భారీ విమానాశ్రయం వచ్చింది. నగర జనాభా కూడా దాదాపు రెట్టింపైంది. చంద్రబాబు దృష్టిలో బిల్ గేట్స్ ఒక పెట్టుబడిదారుడి కంటే ఎక్కువ. ఆయన రాక హైదరాబాద్ ఎదుగుదలకు ఊతమిచ్చే ఒక సంకేతం. ఈ కథ చంద్రబాబుపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుంది --- టెక్నాలజీపై గట్టి నమ్మకం ఉన్న విజనరీ, పెట్టుబడిదారులను ఆకర్షించడంలో నేర్పరి, భారతీయ పాలనను మెరుగుపరచాలనే లక్ష్యంతో పనిచేసే నాయకుడు చంద్రబాబునాయుడు. ఆయన ఇప్పటికీ అదే దిశగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.

### చంద్రబాబు అద్భుతమైన ఆలోచన

అనేక ఒడిదుడుకులతో కూడిన రాజకీయ జీవితాన్ని దాటుకుని, 76 ఏళ్ల వయసులో నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తిచేశారు. 2003లో ఆయనపై హత్యాయత్నం జరిగింది. 2023లో కొద్దికాలం జైలు జీవితం కూడా గడిపారు. రెండుసార్లు ఓటర్లు ఆయనను అధికారానికి దూరం చేశారు. అన్నింటికంటే బాధాకరమైన పరిణామం 2014లో జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండుగా విడిపోయింది. దాని కిరీటంలాంటి హైదరాబాద్ కొత్తగా ఏర్పడిన తెలంగాణకు రాజధానిగా మారింది. దీంతో అప్పటి ఆంధ్రప్రదేశ్.. దాదాపు ట్యునీషియా పరిమాణంలో, సుమారు 5.4 కోట్ల జనాభా కలిగిన వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా మిగిలిపోయింది. రాజధాని లేదు, ఆర్థిక వృద్ధికి ప్రధాన ఇంజిన్ లేదు. ఆ సమయంలో చంద్రబాబు నాయుడు మదిలో ఒక భారీ లక్ష్యానికి బీజం పడింది. ఇక్కడే ఒక అసాధారణమైన ఆలోచన పుట్టింది. విభజిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అమరావతి అనే కొత్త, అద్భుతమైన రాజధాని నగరాన్ని నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు.

### అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ నగరంగా అమరావతి

భారతదేశ చరిత్రలో అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ నగరంగా.. ప్రపంచంలోనే అతిపెద్ద కొత్త నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దాలన్నది ఆయన లక్ష్యం. అంతేకాదు, ఆంధ్రప్రదేశ్‌ను కేవలం బెంగళూరు వంటి సాఫ్ట్‌వేర్ కేంద్రాలకు ప్రత్యర్థిగా కాకుండా.. అధునాతన తయారీ, డేటా సెంటర్లు, క్వాంటమ్ కంప్యూటింగ్‌కు కేంద్రంగా మార్చాలన్నది ఆయన సరికొత్త ఆలోచన. ఈ లక్ష్యాలను సాధించేందుకు ఆయన నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీతో (BJP) మిత్రపక్షంగా కొనసాగుతున్నారు. కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇస్తూ, రాష్ట్రానికి ఆర్థిక సహకారం పొందుతున్నారు.

### భారతదేశంలోనే అత్యంత అందమైన నగరం

అమరావతిలోని తన కార్యాలయం నుంచి, 33వేల ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణదశలో ఉన్న ప్రదేశానికి సమీపంలో చంద్రబాబు ది ఎకనమిస్ట్ తో మాట్లాడారు. అక్కడ దాదాపు 25వేల మంది కార్మికులు పగలు, రాత్రి తేడా లేకుండా పనిచేస్తున్నారు. "నేను భారతదేశంలోనే అత్యంత అందమైన నగరాన్ని నిర్మించే పనిలో ఉన్నాను" అని చంద్రబాబు చెబుతున్నారు. సింగపూర్ స్ఫూర్తితో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌లో విస్తారమైన నీటి వనరులు, పచ్చదనం, మైళ్ల కొద్దీ సైకిల్ ట్రాక్‌లు ఉన్నాయి. గ్రిడ్ విధానంలో నగరాన్ని నిర్మించను న్నారు. మరో ఐదేళ్లలో అమరావతి వీధుల్లో సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు కనిపిస్తాయని ఆయన అంచనా వేస్తు న్నారు. డ్రోన్ పరిశోధన, తయారీ కోసం సుమారు 300 ఎకరాలను కేటాయించారు. త్వరలోనే సంవత్సరానికి 10వేల డ్రోన్ కార్యకలాపాలను సాధించాలని ఆయన భావిస్తున్నారు. దీంతో నగరంలోని రహదారులు చెట్లతో నిండిపోయి, భారీ లారీల రాకపోకలు లేకుండా ఉండే అవకాశం ఉంటుందని ఆయన భావిస్తున్నారు.

### వాస్తవ ఆధారాలతో బాబు ఆలోచన

చంద్రబాబు ఆలోచనలు కొంతమందికి యుటోపియన్‌గా అనిపించవచ్చు. కానీ ఆయన వాదన ప్రకారం, ఈ ప్రణాళికలన్నీ వాస్తవ పరిస్థితుల ఆధారంగానే రూపొందుతున్నాయి. భారతదేశం చాలా కాలంగా హార్డ్‌వేర్ రంగంలో వెనుకబడి ఉంది. అయితే ఇప్పుడు ఎలక్ట్రానిక్స్ తయారీకి కేంద్రంగా ఎదగడం ప్రారంభించింది. చంద్రబాబు తరచూ చైనా సాధించిన విజయాలను

The Economist

ప్రస్తావిస్తూ, భారత్ కూడా ఆ స్థాయిని అందు కోవాల్సిన అవసరం ఉందని చెబుతారు. ఆయన దృష్టిలో ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడే ఫ్యాక్టరీలు, డేటా సెంటర్లు, క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రాలు.. బెంగళూరు, హైదరాబాద్‌లలోని స్టార్టప్‌లు, IT ఔట్‌సోర్సింగ్ రంగాలతో పోటీ పడేవి కావు. అవి పరస్పరం ఒకదానికొకటి బలం చేకూర్చేవి. కానీ సవాలు చాలా పెద్దది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడం అంత సులభం కాదు. 1995లో హైదరాబాద్ టెక్ ఇండస్ట్రీ ప్రారంభదశలో ఉంది. అప్పటికి దాదాపు 50 లక్షల మంది జనాభా ఉన్న నగరం అది. కానీ ఇప్పుడు చంద్రబాబు అరటి తోటల ప్రాంతంలో ఒక హైటెక్ ఆర్థిక కేంద్రాన్ని నిర్మించాలని ప్రయత్ని స్తున్నారు., అమరావతి ప్రాజెక్టుపై కొన్ని అనుమానా లు కూడా ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా బలంగా లేదు. 2019లో చంద్రబాబు ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆ ప్రభుత్వం అమరావతి నిర్మాణాన్ని ఐదేళ్ల పాటు దాదాపు నిలిపివేసింది. 2024లో తిరిగి అధికారం లోకి రావడానికి చంద్రబాబు అనేక ఖరీదైన సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని హామీ ఇవ్వాల్సి వచ్చింది. దీంతో పెట్టుబడులు, అభివృద్ధి కోసం అందుబాటులో ఉండే వనరులపై ఒత్తిడి ఏర్పడింది.

### ఇబ్బందులున్నా ఆకట్టుకునే ఫలితాలు

అయినప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం కొద్దికాలంలోనే గణనీయమైన ఫలితాలను సాధించింది. విశాఖపట్నం పోర్టు సమీపంలో ఏప్రిల్ నెలలో గూగుల్ 1గిగావాట్ సామర్థ్యం కలిగిన ఎఐ డేటా సెంటర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది. భారతదేశంలోనే అతిపెద్ద AI డేటా సెంటర్ ప్రాజెక్టుగా భావిస్తున్న ఈ 15 బిలియన్ డాలర్ల జాయింట్ వెంచర్‌లో భారత పారిశ్రామిక దిగ్గజం గౌతమ్ అదానీ కూడా భాగస్వామిగా ఉన్నారు. ఇది చంద్రబాబు రాజకీయ చతురతకు ఒక ఉదాహరణగా నిలుస్తోంది. అంతేకాదు, ఆయన రాష్ట్రాన్ని వ్యాపారాలకు అనుకూలమైన ప్రాంతంగా మార్చేందుకు నిర్విరామంగా కృషిచేస్తున్నారు. స్టీల్, రక్షణ, ఏరోస్పేస్ రంగాలకు చెందిన కంపెనీలు కూడా రాష్ట్రం వైపు వస్తున్నాయి. అమరావతిలో IBM వంటి సంస్థలను యాంకర్ టెనెంట్లుగా ఆకర్షించారు. వాటిని చూసి మరిన్ని కంపెనీలు రావాలని చంద్రబాబు ఆశిస్తున్నారు. ఇప్పటికే అక్కడ మూడు విశ్వవిద్యాలయాలు, సుమారు లక్ష మంది విద్యార్థులు ఉన్నారు. క్రేన్లు, నిర్మాణ యంత్రాల మధ్య భారీ ప్రభుత్వ భవనాల ఆకృతులు ఇప్పటికే కనిపిస్తున్నాయి. మొత్తం 95 ప్రాంతాల్లో నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

### మోయలేని భారం తలకెత్తుకున్నారా?

నిర్మాణ ప్రదేశంలో ఒక ఫోర్‌మన్ ఉత్సాహంతో గట్టిగా చెబుతున్నాడు. "ఇక్కడే సూపర్ కంప్యూటర్ వస్తుంది!" అని. సాధారణ పరిపాలనా సామర్థ్యం అంతంత మాత్రంగా ఉన్నచోట చంద్రబాబు చూపుతున్న ధైర్యం కొంతమందికి కొత్త ఉత్సాహాన్ని కలిగించవచ్చు. అయితే, ఆయన తాను మోయ గలిగిన దానికంటే పెద్ద భారాన్ని ఎత్తుకున్నారా? అనే ప్రశ్న కూడా ఉంది. అమరావతి ఒక అతిగా ఆశించిన "వానిటీ ప్రాజెక్ట్"గా మారి, చివరికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారంగా మారే ప్రమాదం ఉందని కొందరు విమర్శిస్తున్నారు. రాజకీయ ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్ అభిప్రాయం ప్రకారం చంద్ర బాబు "తన సామర్థ్యానికి మించి లక్ష్యాన్ని పెట్టు కున్నారు." నగర నిర్మాణానికి ప్రధాన ఆర్థిక వనరు లు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి తీసుకుంటున్న సుమారు 1.6 బిలియన్ డాలర్ల దీర్ఘకాలిక రుణాలు... ఈ రుణాలను భూముల విక్రయం ద్వారా తిరిగి చెల్లించాలనే ప్రణాళిక ఉంది. అయితే దీనికి భూముల ధరలు భారీగా పెరగాలి. అదే సమయంలో విదేశీ పెట్టుబడిదారు లు అమరావతికి పెద్ద సంఖ్యలో రావాలి. ఇదే సమయంలో మొత్తం భారతదేశం కూడా విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో కొన్ని సవాళ్లను ఎదుర్కొంటోంది.

### హైదరాబాద్ తర్వాత.. అమరావతి

హైదరాబాద్ విషయంలో చేసినట్లే, కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ కూడా భవిష్యత్తులో పుట్టు కొచ్చే టెక్నాలజీల్లో ముందుగానేఅడుగుపెట్టి ప్రయోజనం పొందాలని చంద్రబాబు ఆశిస్తున్నారు. తన తర్వాత తన కుమారుడు, ప్రస్తుత టెక్నాలజీ మంత్రి నారా లోకేష్‌కు అధికార బాధ్యతలు అప్పగించాలని ఆయన భావిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఆయన రాజకీయాల నుంచి తప్పుకునే ఆలోచనలో లేరు. ఆయన చెప్పే మాటల్లోనే ఈ ప్రయాణం సారాంశం దాగి ఉంది. "ఎప్పుడూ ముందుకే చూడాలి."


మూడు దశాబ్దాల క్రితం కరవు నేలపై పడిన ఓ నీటి విత్తనం.. కాలాన్ని దాటి.. ఇప్పుడు లక్షలాది ఆశలకు జలధారగా మారింది. ఒకప్పుడు టెక్నాలజీతో భవిష్యత్తును నిర్మించిన 'సీఈఓ సీఎం'.. ఇప్పుడు కృష్ణమ్మను కరవు గడపకు చేర్చి 'వాటర్‌మ్యాన్'గా కొత్త చరిత్ర రాస్తున్నారు. వెలిగొండలో పరుగులు తీస్తున్న కృష్ణమ్మ.. పోలవరం ఎడమ కాల్వలో పరవళ్లు తొక్కుతున్న గోదావరి.. రెండూ కలిసి ఆంధ్రప్రదేశ్ పల్లెలు మళ్లీ పచ్చదనపు చరిత్ర రాయడానికి పునాది వేస్తున్నాయి. ఇది కేవలం ప్రాజెక్టుల ప్రారంభం కాదు.. తరతరాల రైతు జీవితాల్లో వెలుగులు నింపే అపర భగరీథ యజ్ఞం! చివరి పొలానికీ జలం చేరుస్తానని మాటిచ్చిన ముఖ్యమంత్రి.. ఒకప్పుడు 'సీఈఓ సీఎం'గా విజన్‌తో తన ముద్ర వేసుకున్నా.. ఇప్పుడు జలవనరులతో భూమికి భరోసానిస్తూ 'వాటర్‌మ్యాన్'గా కొత్త యశస్సు దిశగా అడుగులేస్తున్నారు.



## కరవు నేలలపైకి మహా నదులను పారిస్తోన్న అపర భగీరథుడు చంద్రబాబు

# సీఈఓ సీఎం నుంచి వాటర్‌మ్యాన్ దిశగా..

ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అంటే ఐటీ, విజన్, హైదరాబాద్, హైటెక్ సిటీ.. ఇవే గుర్తుకొచ్చేవి. పరిపాలనలో టెక్నాలజీని ప్రవేశపెట్టి, రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడుల పటంలో నిలబెట్టిన నాయకుడిగా చంద్రబాబుకు 'సీఈఓ సీఎం' ఇమేజ్ వచ్చింది. కాలం మారింది. రాష్ట్రం ఎదుర్కొంటున్న సవాళ్లు మారాయి. ఇప్పుడు అదే నాయకుడి ప్రయాణంలో అంతుకమించిన అధ్యాయం కనిపిస్తోంది. అదే –వాటర్ మ్యాన్. అచ్చ తెలుగులో చెప్పుకోవాలంటే –అపర భగీరధుడు. గతంలో విజన్‌తో భవిష్యత్తును నిర్మించాలని ప్రయత్నించిన చంద్రబాబు.. ఇప్పుడు జల వనరులతో భూమికి భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోన్న దృశ్యం కనిపిస్తోంది. ఒకే వారంలో చోటుచేసుకున్న రెండు కీలక సాగునీటి మైలురాళ్లు ఈ మార్పునకు ప్రతీకలు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ ప్రారంభం.. పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల. ఈ రెండు పరిణామాలు చంద్రబాబు దీర్ఘ రాజకీయ ప్రయాణంలో నీటి ప్రాధాన్యాన్ని మరోసారి ముందుకు తెచ్చాయి.



### మూడు దశాబ్దాల క్రితం వేసిన అడుగు

వెలిగొండ ప్రాజెక్టు కథతో చంద్రబాబుది ప్రత్యేకమైన అనుబంధం. 1996 మార్చిలో ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేశారు. అప్పటికి అది ఒక ఆలోచన. కరవు నేలలకు కృష్ణా జలాలను తీసుకెళ్లాలన్న కల. తర్వాత ప్రభుత్వాలు మారాయి. ప్రాధాన్యాలు మారాయి. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా.. పనులూ ముందువెనుకలకు సాగాయి. కానీ దాదాపు మూడు దశాబ్దాల తర్వాత అదే ప్రాజెక్టు తొలి దశను చంద్రబాబు ప్రారంభించడం.. ఒక రాజకీయ, పరిపాలనా చక్రం పూర్తైందన్న భావన కలుగుతోంది. ఒకప్పుడు శంకుస్థాపన చేసిన నాయకుడే.. ఇప్పుడు దాని ఫలితాన్ని ప్రజలకు అందిస్తూ ప్రాజెక్టును ప్రారంభించడం.. మరింత ప్రతీకాత్మకత తీసుకొచ్చింది. వెలిగొండ కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టు కాదు. ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ కడప తదితర కరవు ప్రభావిత ప్రాంతాలకు నీటి భద్రత అందించే కీలక మౌలిక సదుపాయం. వర్షాధార సేద్యంపై ఆధారపడే ప్రాంతాల్లో సాగునీరు అందుబాటులోకి వస్తే పంటల స్వరూపమే మారుతుంది. భూగర్భజలాలు పెరుగుతాయి. తాగునీటి సమస్య కొంతమేర తగ్గుతుంది. వ్యవసాయంతోపాటు పశుపోషణ, ఆహార శుద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుంది. అందుకే ఒక ప్రాజెక్టు పూర్తయిందనే దానికంటే.. దాని నీరు ఎన్ని కుటుంబాల జీవితాలను మార్చబోతోందన్నదే అసలు కొలమానం.

### పోలవరం.. మరో కీలక మైలురాయి

వెలిగొండ ప్రారంభానికి కొద్దిరోజుల వ్యవధిలోనే పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల జరగడం మరో ముఖ్యమైన పరిణామం. పోలవరం ఆంధ్రప్రదేశ్‌కు కేవలం ఒక ప్రాజెక్టు కాదు. రాష్ట్ర జలవనరుల భవిష్యత్తును ప్రభావితం చేసే అతి పెద్ద మౌలిక సదుపాయాల్లో ఒకటి. గోదావరి జలాలను వినియోగించుకోవడం, డెల్టా ప్రాంతాల నీటి అవసరాలను బలోపేతం చేయడం, ఇతర ప్రాంతాలకు నీటి తరలింపు, సాగు–తాగునీటి భద్రత.. ఇలా అనేక అంశాలతో పోలవరం ముడిపడి ఉంది. అందుకే పోలవరం కాలువలో నీరు ప్రవహించడం –కేవలం ఇంజినీరింగ్ కార్యక్రమం కంటే.. ఉత్తరాంధ్ర జీవన భవితవ్యమన్న సంకేతాన్నిచ్చింది. రాష్ట్ర జలవనరుల ప్రణాళికలో 'నది–కాలువ–చెరువు–పంట' అనే గొలుసును బలోపేతం చేయాలన్న విజనరీ ప్రయత్నానికి ఇది ఒక భాగం. వెలిగొండ, పోలవరం.. రెండు వేర్వేరు ప్రాంతాలు. రెండు వేర్వేరు అవసరాలు. కానీ లక్ష్యం ఒక్కటే.. సముద్రంలోకి వృధాగా పోతున్న జల వనరులకు కొత్త దారులు చూపించి.. అవసరమైన భూమికి చేర్చడం!

### సీఈఓ ఇమేజ్‌కు భిన్నంగా.. అపర భగీరధుడిగా..?


చంద్రబాబు రాజకీయ జీవితంలో 'సీఈఓ సీఎం' అనే ముద్ర బలంగా పడటానికి కారణం –టెక్నాలజీ ఆధారిత పరిపాలన, పెట్టుబడుల ఆకర్షణ, ఐటీ రంగానికి ప్రాధాన్యం, మౌలిక సదుపాయాలపై దృష్టి. అయితే ఆంధ్రప్రదేశ్ వంటి వ్యవసాయాధారిత రాష్ట్రానికి మరో మౌలిక వాస్తవముంది. ఎంత టెక్నాలజీ వచ్చినా.. ఎంత పెట్టుబడి తెచ్చినా.. నీరు లేకపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడదు. అందుకే ప్రస్తుత దశలో చంద్రబాబు దృష్టిలో నీటి ప్రాజెక్టులకు పెరుగుతున్న ప్రాధాన్యం.. ఆయన రాజకీయ ప్రయాణంలో సహజమైన పరిణామంగా చూడాలి. టెక్నాలజీ ద్వారా ఆర్థిక వ్యవస్థను మార్చాలన్న ప్రయత్నం ఒక దశ అయితే.. నీటి మౌలిక వసతుల ద్వారా సాగు వ్యవస్థను స్థిరపర్చి ఆర్థిక ఫలాలు అందించేయాలన్న మరో దశ. ఇదే కారణంగా 'సీఈఓ సీఎం' నుంచి 'వాటర్‌మ్యాన్' దిశగా చంద్రబాబు ప్రయాణం సాగుతోందన్న విశ్లేషణకు బలంగా వినిపిస్తున్నాయి. తాజాగా 'ది ఎకనామిక్ టైమ్స్' కూడా వెలిగొండ, పోలవరం మైలురాళ్లను చంద్రబాబు రాజకీయ ప్రయాణంలో వచ్చిన మార్పునకు ప్రతీకలుగా విశ్లేషించడం ప్రస్తావనార్హం.

### నీరుంటేనే అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌కు నీటి సమస్య కొత్తది కాదు. ఒకవైపు గోదావరి, కృష్ణావంటి పెద్ద నదులు. మరోవైపు వర్షాభావ ప్రాంతాలు. ఒక ప్రాంతంలో వరదలు.. మరో ప్రాంతంలో కరవు. ఒకచోట నీరు సముద్రంలోకి వెళ్లిపోతుంటే.. ఇంకోచోట చుక్క నీటి కోసం రైతు ఆకాశంవైపు చూడాల్సిన దుస్థితి. ఈ వైరుధ్యాన్ని తగ్గించడమే రాష్ట్ర జలవనరుల విధానానికి అసలు పరీక్ష. అందుకే నీటిని కేవలం సాగునీటి శాఖ పరిధిలోని అంశంగా చూడలేం. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థతో నేరుగా ముడిపడి ఉంటుంది. నీరు వస్తే పంటల విస్తీర్ణం పెరుగుతుంది.

- (మిగతా వివరాలు 11లో)

చైతన్యరథం




## నా వారసత్వం నీటిద్వారా ప్రవహించాలని కోరుకుంటున్నా!

*ఆంధ్రప్రదేశ్‌లో రెండు చారిత్రాత్మక నీటిపారుదల ప్రాజెక్టులు ఫలించడంతో ఈ వారం నిజంగా చాలా ప్రత్యేకమైనది. 1.పోలవరంలెఫ్ట్‌మెయిన్‌కెనాల్, 2.వెలిగొండప్రాజెక్ట్. దశాబ్దాలుగా రూపుదిద్దుకుంటున్న ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర, రాయలసీమ అంతటా ప్రజల జీవితాలను, జీవనోపాధులను మార్చివేస్తాయి. నా సుదీర్ఘ ప్రజా జీవిత ప్రయాణంలో ఇది ఒక కొత్త దశలా అనిపిస్తోంది. ఇన్నేళ్లుగా నన్ను "సీఈఓ ముఖ్యమంత్రి" అని పిలుస్తూ వచ్చారు. అయినప్పటికీ, ఎండిపోయిన భూములకు నీరందించడం, మన రైతులకు ఆశ కల్పించడం, వ్యవసాయాన్ని మార్చడం, రాబోయే తరాలకు తాగునీటిని అందించడం వంటివి ఎప్పటికీ నా అత్యంత ప్రియమైన వారసత్వంగా నిలిచిపోతాయి. చివరికి, నా వారసత్వం నీటి ద్వారా ప్రవహించాలని నేను కోరుకుంటున్నాను. ఆ ప్రయాణంపై ఇంత ఆలోచనాత్మకమైన కథనాన్ని అందించినందుకు ఏఎకనామిక్‌టైమ్స్‌కు ధన్యవాదాలు.*

*- నారా చంద్రబాబునాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు*

# సీఈఓ సీఎం నుంచి వాటర్‌మ్యాన్ దిశగా..

**(10వ పేజీ తరువాయి)**

పంట వైవిధ్యం వస్తుంది. రైతు ఆదాయం పెరుగుతుంది. ఆహార శుద్ధి పరిశ్రమలకు ముడిసరుకు లభిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెరుగుతుంది. భూముల విలువ పెరుగుతుంది. వలసలు తగ్గే అవకాశముంటుంది. అంటే ఒక కాలువలో ప్రవహించే నీరు.. వాస్తవానికి గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అనేక మార్గాల్లో ప్రవహిస్తుంది.

### ప్రాజెక్టు పూర్తయితే సరిపోదు..

అయితే ఇక్కడే అసలు సవాలు కూడా ఉంది. ప్రాజెక్టులు నిర్మించడం ఒక దశ. వాటి నీటిని సమర్థంగా వినియోగించడం మరో దశ. కాల్వల నిర్వహణ, డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థ, చెరువుల అనుసంధానం, భూగర్భజలాల సంరక్షణ, పంటల ప్రణాళిక.. ఇవన్నీ సమన్వయంగా సాగాలి. ఒక ప్రాజెక్టునుంచి నీరు విడుదలైన రోజు రాజకీయంగా గొప్ప మైలురాయే కావచ్చు. కానీ రైతు పొలానికి సమయానికి నీరు చేరినప్పుడే దాని అసలు ప్రయోజనం. చివరి ఎకరాకు నీరు చేరే వ్యవస్థ లేకపోతే ప్రధాన కాల్వ విజయమే పూర్తి విజయం కాదు. ఇదే విజనరీ లీడర్ చంద్రబాబు మనసు మాటగా బలంగా వినిపిస్తోంది. ప్రస్తుత దశలో ఏపీ జలవనరుల విధానం 'ప్రాజెక్టు నిర్మాణం' నుంచి 'నీటి నిర్వహణ' వైపూ విస్తరించాల్సిన అవసరాన్ని చంద్రబాబు ప్రస్తావించడంలో అంతరార్థమిదే!

### 36 ప్రాజెక్టులు.. మరో పెద్ద లక్ష్యం

ప్రస్తుత ప్రభుత్వం నీటిపారుదల రంగంలో అనేక ప్రాజెక్టులను ప్రాధాన్యంగా తీసుకుంటోంది. 2026-28 మధ్య 36 ప్రాధాన్య ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సుమారు రూ.35,555 కోట్లతో కూటమి ప్రభుత్వం లక్ష్యాలు నిర్దేశించుకుంది. ఈ లక్ష్యం నెరవేరితే రాష్ట్ర జలవనరుల రంగంలో గణనీయమైన మార్పు ఖాయం. కానీ దీనికి ఆర్థిక క్రమశిక్షణ, భూసేకరణ, పునరావాసం, పర్యావరణ అనుమతులు, కేంద్ర సహకారం, అంతర్రాష్ట్ర సమన్వయం.. అన్నీ కీలకం. ఈ సవాళ్లను అధిగమించేందుకు కనిపిస్తోన్న ఏకైక ఆశాదీపం -ముఖ్యమంత్రి చంద్రబాబు. ఆయన రాజకీయ అనుభవమే -నిర్దేశిత లక్ష్యాలకు ఆదరవు. దీర్ఘకాలిక ప్రాజెక్టులు ఒక ప్రభుత్వ కాలంలో పూర్తికావు. రాజకీయ ప్రభుత్వాలు మారినా ప్రాజెక్టుల ప్రాధాన్యం మారకుండా ఉండేలా ఒక నిరంతర విధానం అవసరం. వెలిగొండ ప్రయాణం దానికొక ఉదాహరణ. శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు దాదాపు మూడు దశాబ్దాలు పట్టింది. చంద్రబాబు సారథ్యం కనీసం దశాబ్దంన్నర కాలంపాటు సాగితే- రాష్ట్ర స్థితిగతులే మారిపోతాయని చెప్పడం వెనుక.. నీటి ప్రాజెక్టులనూ పరిగణనలోకి తీసుకునే.

### ఈసారి వారసత్వం.. నీటితోనా?

చంద్రబాబు రాజకీయ జీవితంలో అనేక అధ్యాయాలు. ఐటీ కేంద్రంగా హైదరాబాద్.. ఈ-గవర్నెన్స్, పెట్టుబడులు, అమరావతి, పారిశ్రామిక అభివృద్ధి.. ఒక్కో దశ ఆయనకు ఒక్కో గుర్తింపు తెచ్చింది. ఇప్పుడు ఆయన నాలుగో దశాబ్దపు రాజకీయ ప్రయాణం సాగిస్తోన్న సమయంలో -నీటి ప్రాజెక్టులు మరింత ప్రాధాన్యం పొందుతున్నాయి. రాజకీయ నాయకుడి వారసత్వాన్ని కేవలం ఎన్నికల విజయాలతో కొలవలేం. తరాల తర్వాత కూడా ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతులు నిర్మించగలగడమే నిజమైన వారసత్వం. ఒక రహదారి, ఒక పరిశ్రమ, ఒక విద్యాసంస్థ, ఒక నగరం.. ఇవన్నీ తరాలపై ప్రభావం చూపుతాయి. కానీ నీరు మాత్రం ప్రతి సంవత్సరం, ప్రతి పంటలో, ప్రతి రైతు జీవితంలో ప్రభావాన్ని చూపుతుంది. అందుకే ఈ దశలో చంద్రబాబు ముందున్న అతిపెద్ద అవకాశం కూడా నీటి రంగంలోనే ఉంది. గతంలో ఆయనను టెక్నాలజీతో గుర్తుపట్టినట్లే.. రేపు ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి విస్తరణ, జలవనరుల సమర్థ వినియోగం, కరవు ప్రాంతాల రూపాంతరం వంటి అంశాలతో ఆయన పేరును అనుసంధానించే అవకాశముంది. 'అపర భగీరథుడు' అంటూ రాష్ట్రం ప్రశంసిస్తున్నది ఈ కోణంనుంచే.

### ఇక లక్ష్యం.. చివరి పొలానికీ జలం!

వెలిగొండలో నీరు ప్రవహించింది. పోలవరం ఎడమ కాలువలో నీరు కదిలింది. ఇవి ప్రారంభాలు. కానీ అసలు ప్రయాణం ఇప్పుడే మొదలైంది. నీరు కాలువ నుంచి పొలానికి, పొలంనుంచి రైతు ఆదాయానికి, అక్కడి నుంచి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు చేరాలి. అదే ఈ ప్రాజెక్టుల విజయానికి తుది ప్రమాణం. చంద్రబాబు రాజకీయ ప్రస్థానం ఎన్నో మలుపులు చూసింది. ఒక దశలో టెక్నాలజీ ఆయన గుర్తింపు. మరో దశలో రాజధాని ఆయన కల. ఇప్పుడు జలవనరులు ఆయన దృష్టిలో ప్రధానం. కలలను కట్టడాలుగా మార్చిన నాయకుడిగా మాత్రమే కాదు.. నీటిని అభివృద్ధిగా మార్చిన నేతగానూ నిలిచే అవకాశం ఆయనకే ఉంది. వెలిగొండకు మూడు దశాబ్దాల క్రితం వేసిన విత్తనం ఇప్పుడు నీరుగా మారింది. పోలవరం కాలువలో ప్రవహిస్తున్న జలం మరో భవిష్యత్తుకు సంకేతమిస్తోంది. ఇక మిగిలింది ఒక్కటే-ఈ నీరు చివరి పొలానికి చేరాలి. రైతు జీవితంలో మార్పు కనిపించాలి. కరవు ప్రాంతాల్లో పచ్చదనం పెరగాలి. ఆ దృశ్యమే -అస్పష్టత నుంచి స్పష్టతకు వస్తోంది. 'సీఈఓ సీఎం'గా మొదలైన చంద్రబాబు ప్రయాణం.. ఇప్పుడు 'వాటర్‌మ్యాన్'గా కొత్త చరిత్రను సృష్టించబోతోంది.

**- మహాదేవ**

# మహిళలను అవమానించే నీచ సంస్కృతి వైసీపీది

- గొడ్డలిపార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలి
- ఐదేళ్ల పాలనలో అభివృద్ధిపై అంతులేని నిర్లక్ష్యం
- మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం
- పాలకొల్లులో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు మంత్రి



పాలకొల్లు (చైతన్యరథం): ప్రతి ఇంటికి వెలుగునిచ్చేది మహిళలేనని, వారి గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలోని పలు ప్రాంతాల్లో రూ. 3.76 కోట్లతో అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి శనివారం మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా బ్రాడీపేట బైపాస్ రోడ్డు కొత్త కుళాయి చెరువు ప్రాంతంలో జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ మహిళల సాధికారత, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తోందన్నారు. గొడ్డలి పార్టీ మహిళలను కించపరిచే విష సంస్కృతిని పెంచిపోషిస్తోందన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు జగన్, నాయకులను అనుసరిస్తూ పాలకొల్లులో కొందరు వైసీపీ నాయకులు సోషల్ మీడియాను వేదికగా చేసుకుని మహిళల పట్ల అవహేళనాత్మక, అసభ్యకర పోస్టులు పెడుతూ మానసిక క్షోభకు గురిచేస్తున్నారని, మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమన్నారు. రాజకీయాల్లో చురుకుగా పనిచేసే మహిళలతో పాటు భర్తల రాజకీయాల్లో ఉండి భార్యలు కుటుంబానికి పరిమితమైన అటువంటివారిపై సైతం పోస్టులు పెడుతూ ఆత్మహత్యలు చేసుకునే విధంగా బాధిస్తున్నారన్నారు.

సమాజంలో మహిళల పట్ల ఇలాంటి నీచమైన వైఖరిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని, మహిళలను అవమానించే వైసీపీ నాయకులు పార్టీ కండువాలు వేసుకుని మీ వద్దకు ఎప్పుడు వచ్చినా నిలదీసి బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళల గౌరవం, ఆత్మగౌరవం కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, తాను నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి అహర్నిశలు పనిచేస్తూ సేవలు అందిస్తున్నానంటే నా భార్య సహకారమేనని మంత్రి నిమ్మల తెలిపారు.

మహిళల అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, వారి భద్రత, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమలో ఆదర్శంగా తీసుకు వెళ్లేందుకు ఈ రెండేళ్లలో అభివృద్ధి పనులకు రూ.1300 కోట్లు నిధులు తీసుకువచ్చానని తెలిపారు. గత వైసీపీ పాలన ధ్వంసం విధ్వంసంతో సాగితే నేడు కూటమి ప్రభుత్వం వికాసం వైపు పరుగులు పెడుతుంది అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 70 నుంచి 90 శాతం పూర్తయిన టిడ్కో గృహాలకు వైసీపీ ఐదేళ్లలో ఒక రూపాయి ఖర్చు చేయలేదని, తట్ట మట్టి పని కూడా చేయలేకపోయిందన్నారు.

టీడీపీ ప్రభుత్వ హయాంలో 100 శాతం పూర్తిచేసిన గృహాలకు పార్టీ రంగులు వేసుకుని బ్యాంకులో లబ్ధిదారుల పేరున తాకట్టు పెట్టి ఆ సొమ్మును వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని మంత్రి విమర్శించారు.

గత టీడీపీ ప్రభుత్వంలో పాలకొల్లు వంద పడకల ప్రభుత్వాసుపత్రి నూతన భవనానికి రూ. 12.60 కోట్లు నిధులు తీసుకువస్తే వైసీపీ ఐదేళ్లలోనూ పూర్తి చేయలేకపోయిందన్నారు. అధికారం ఉన్నప్పుడు పదవులు అనుభవించిన గొడ్డలి పార్టీ నాయకులు అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడే అర్హత గొడ్డలి పార్టీ నాయకులకు లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో పెన్షన్లు, తల్లికి వందనం కింద కుటుంబంలో చదువుకునే ప్రతి పిల్లవాడికి రూ.15,000, మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ 5కే అన్న క్యాంటీన్లో భోజనం వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

పాలకొల్లు పట్టణంలో రూ. 3.76 కోట్లతో పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపనలు చేశారు. మంచినీటి సరఫరా పైప్‌లైన్ నిర్మాణ పనులకు సంబంధించి కోటి 20 లక్షలతో 30 వ వార్డు, 10 వార్డు, 9 వార్డు, 1 వార్డు ల్లో శంకుస్థాపనలు చేశారు. కోటి రూపాయలతో శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిత్య అన్నదాన భవనానికి శంకుస్థాపన చేశారు. రూ. 50 లక్షలతో మున్సిపల్ కార్యాలయంలో పాత శిథిల భవనం స్థానంలో కొత్త భవనం నిర్మాణానికి, పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో రూ. 6.20 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.40 లక్షలతో మంచినీటి సరఫరా వాటర్ వర్క్స లో, మరో రూ.60 లక్షలతో బ్రాడీపేట బైపాస్ రోడ్డు కొత్త కుళాయి చెరువు వద్ద బ్యూటిఫికేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా వార్డుల్లో మంత్రి నిమ్మలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతిలిచ్చి పూల వర్షం కురిపించారు. కొందరు కృతజ్ఞతగా శాలువాలు కప్పి సత్కరించి కూరగాయలను అందజేశారు. మంత్రి నిమ్మల కూటమి శ్రేణులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాలకు మోటర్ సైకిల్ పై పర్యటించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నిడదవోలు రూపురేఖలు మారుస్తాం



- మంత్రి కందుల దుర్గేష్ స్పష్టీకరణ
- మున్సిపల్ పరిధిలో పలు మౌలిక వసతుల పనులకు శ్రీకారం

నిడదవోలు (చైతన్యరథం): నిడదవోలు పట్టణ రూపురేఖలు మార్చడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో రూ. 1.77 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పనులకు మంత్రి దుర్గేష్ శంకుస్థాపనలు చేశారు.

తొలుత 5వ వార్డు పరిధిలోని గాంధీ విగ్రహం జంక్షన్ నుండి రైల్వే ఫీడర్ రోడ్డు వరకు 300 మీటర్ల పొడవైన సీసీ రోడ్డు నిర్మాణానికి గోదావరి పుష్కరాల గ్రాంట్స్ – 2027' కింద రూ.కోటి నిధులతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్‌ను చిన్న కాశీరేవుకు అనుసంధానించే ఏకైక ప్రధాన రహదారి ఇది అని పేర్కొన్నారు. రాబోయే పుష్కరాల సమయంలో చిన్న కాశీరేవు ఘాట్‌కు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉండటంతో పాటు, కొత్తగా నిర్మించిన ఆర్ఓబీ ని చేరుకునేందుకు ప్రధాన మార్గంగా ఉపయోగపడుతుందని వివరించారు.

అనంతరం 8, 9, 10 వార్డుల పరిధిలో లూథరన్ చర్చి నుండి చర్చిపేట సచివాలయం వరకు, అలాగే ఆర్విఆర్ఎస్ అపార్ట్‌మెంట్ నుండి టౌన్‌హాల్ రోడ్డు వరకు 439 మీటర్ల పొడవైన సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంత్రి దుర్గేష్ శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఉన్న డ్రెయిన్ శిథిలావస్థకు చేరి సన్నగా ఉండడం వల్ల గృహ వ్యర్థాల నీరు నిలిచిపోతోందని, ఈ కొత్త డ్రెయిన్‌తో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

ఆ తర్వాత ఇందిరానగర్‌లోని సాయి బాబా గుడి వద్ద నుండి 386 మీటర్ల పొడవైన సీసీ, ఆర్‌సిసి డ్రెయిన్‌ను నిర్మించి మాలకోడు అవుట్‌లెట్ డ్రెయిన్‌కు అనుసంధానించే పనులకు శ్రీకారం చుట్టారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా చేపట్టిన ఈ పనులతో మురుగునీటి సమస్య పూర్తిగా తొలగిపోతుందని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

అదే విధంగా మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి రూ.7.70 లక్షల అంచనా వ్యయంతో 5వ వార్డులోని శ్రీ రాజరాజేశ్వరి సమేత గోలింగేశ్వర స్వామి ఆలయం నుంచి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వరకు చేపడుతున్న నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

### కొబ్బరి మొక్కలు నాటిన మంత్రి

హరితాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా కోస్టల్ బ్యాంక్ సీఎస్ఆర్ నిధులతో 16వ వార్డు గాంధీనగర్ లైన్స్ ఐ హాస్పిటల్ మార్గంలోని మున్సిపల్ ఖాళీ స్థలంలో కొబ్బరి మొక్కలు నాటే పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్ శ్రీకారం చుట్టారు.

### ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రికి ఉద్యోగుల కృతజ్ఞతలు

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు తీపి కబురు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. 12వ పీఆర్సీ నియామకానికి ఆమోదం తెలపడం, ఈ అక్టోబరు నెల నుంచి రెండు డీఏ లను విడుదల చేయడానికి నిర్ణయించడం, 2022 నాటి సరెండర్ లీవ్‌ల మొత్తాన్ని రాబోయే సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను 10–15 శాతానికి పెంచడం, ఎంప్లాయిస్ హెల్త్ ఇన్సూరెన్స్‌కు ప్రతినెలా క్రమం తప్పకుండా నిధులు జమ చేసేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతగా మంత్రి కందుల దుర్గేష్‌ను ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

గాజువాక (చైతన్యరథం): విద్యార్థులను మంచి మార్గంలో నడిపించి, ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తు నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి శనివారం పూలమాల వేసి పల్లా ఘన నివాళులర్పించారు. విద్యార్థులకు జ్ఞానం, విలువలు, మార్గనిర్దేశం అందిస్తూ భావితరాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

చైతన్యరథం

# నివాస స్థలం ఆక్రమించి, దౌర్జన్యం

- రీ-సర్వే తప్పిదంతో వేరొకరి పేరిట భూమి, నాలుగేళ్లుగా తిరుగుతున్నా ఫలితం శూన్యం
- డొంక రోడ్డుపై అక్రమ నిర్మాణాలు
- కలెక్టర్ ఎన్ఓసీ ఇచ్చిన భూమిని 22ఏ లో చేర్చారు
- వారసత్వ భూమి 'ఇనాం'గా నమోదు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల వినతులు
- అర్జీలు స్వీకరించిన ఏపీ హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్య బాబు



అమరావతి (చైతన్యరథం): చట్టబద్ధంగా కొనుగోలు చేసిన తన స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని, తనకు న్యాయం చేయాలని ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన మహమ్మద్ రుఖియా.. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో విన్నవించుకున్నారు. పలు సమస్యలపై తరలి వచ్చిన బాధితుల నుంచి ఏపీ హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్య బాబు అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

ఈ కార్యక్రమంలో మహమ్మద్ రుఖియా తన సమస్యను వివరిస్తూ 2004 జనవరి 19న గుంటూరు జిల్లా కంతేరు గ్రామ పరిధిలోని డోర్ నెం.152 లో గల 200 గజాల నివాస స్థలాన్ని కొనుగోలు చేశానని తెలిపారు. ఈ స్థలం తాడికొండ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు నెం. 67/2004 ద్వారా చట్టబద్ధంగా రిజిస్టర్ అయింది. ఇటీవల తమ స్థలాన్ని పరిశీలించేందుకు వెళ్లగా, పక్క స్థలం వారు ఆ 200 గజాలను ఆక్రమించుకున్నట్లు వెల్లడయింది. స్థలంలోకి అడుగుపెట్టకుండా అడ్డుకుంటూ తీవ్రఇబ్బందులకు గురిచేస్తున్నారు. కావునవారిపై చర్యలుతీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

అనకాపల్లి జిల్లా కశింకోట మండలం గోకివానిపాలెం గ్రామానికి చెందిన సోమునాయుడు విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నంబర్ 25-2లో తమకు 0.80ఎకరాల వారసత్వ భూమి ఉందన్నారు. దానికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం కూడా ఉంది. ప్రస్తుతం ఆ భూమి తమ ఆధీనంలోనే ఉండి సాగు చేసుకుంటున్నాం. అయితే రీ-సర్వే తర్వాత ఈ 0.80 సెంట్ల స్థలం సర్వే నెం.25-1లో కలిసిపోయి, రికార్డుల్లో పొరపాటున వేరొకరి పేరిట నమోదైందని అధికారులు చెబుతున్నారు. ఈ తప్పిదాన్ని సరిదిద్దాలని కోరుతూ గత నాలుగేళ్లుగా తిరుగుతున్నాం, దాదాపు 10 సార్లు 'స్పందన'లో అర్జీలు ఇచ్చినా ఫలితం లేకపోయింది. అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి చూసి "భూమి మీ ఆధీనంలోనే ఉంది" అని నిర్ధారిస్తున్నప్పటికీ, "ఎవరి పేరు మీదైతే రికార్డుల్లో నమోదయిందో వారు సంతకం పెడితేనే మీ పేరు మీదకు మారుస్తామంటూ కొర్రీలు పెడుతున్నారు. తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా పెనమలూరు మండలం కానూరు గ్రామానికి చెందిన కాజా రామాదేవి విజ్ఞప్తి చేస్తూ.. మెరకపూడి రెవెన్యూ పరిధిలోని డొంక రహదారి ద్వారా సుమారు 3,000 మంది గ్రామస్తులు, 600 ఎకరాల ఆయకట్టు రైతులు తమ వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తున్నామని తెలిపారు. తనకు చెందిన 3.49 ఎకరాల నిమ్మతోటకు వెళ్లే దారితో పాటు, ప్రధాన రహదారిని ఒక వ్యక్తి ఆక్రమించి అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్నారు. మరికొందరు దారికి అడ్డంగా పేడదిబ్బలు, వరి గడ్డి వాములు వేయడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. రహదారిపై నిర్మాణాలు చేపట్టవద్దని పంచాయతీ కార్యదర్శి వారించినప్పటికీ ఆక్రమణదారులు పట్టించుకోకుండా పనులు కొనసాగిస్తున్నారు. తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

అనకాపల్లి జిల్లా మారేడుపూడి గ్రామానికి చెందిన పి. కృష్ణమూర్తి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నంబర్ 354/7 లోని సుమారు 3.00 ఎకరాల భూమిని ప్రభుత్వం గతంలో ఒక మాజీ సైనికోద్యోగికి కేటాయించిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 ఏళ్ల కాలపరిమితి పూర్తయిన తర్వాత, దాదాపు 20 ఏళ్ల క్రితమే అప్పటి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఈ భూమికి అధికారికంగా ఎన్ఓసీ జారీ చేశారు. కలెక్టర్ ఎన్వోసీ ఆధారంగా చట్టబద్ధమైన లావాదేవీలతో 2016లో సాయినగర్ కాలనీ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఈ స్థలాన్ని కొనుగోలు చేశాం. అన్ని ప్రభుత్వ అనుమతులు, ధ్రువపత్రాలు ఉన్నప్పటికీ, ఇటీవల రెవెన్యూ రికార్డుల్లో ఈ భూమిని సెక్షన్ 22 ఏ (నిషేధిత ఆస్తుల జాబితా)లో చేర్చారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

అనంతపురం జిల్లా శింగనమల మండలం గురుగుంట్ల గ్రామానికి చెందిన కె. సుగుణ విజ్ఞప్తి చేస్తూ..గతంలో (2004లో) అప్పటి ఎమ్మార్వో నిరుపేదలకు భూమి పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాళ్లు, గుట్టలతో కూడిన నిరుపయోగ స్థలాన్ని తనకు కేటాయించారని తెలిపారు. అనంతరం ఆ భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం, టైటిల్ డీడ్ కూడా జారీ చేశారు. ఆ పాస్ పుస్తకం ఆధారంగానే బ్యాంకు నుంచి రూ. 2.5 లక్షల రుణం తీసుకుని, క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తున్నాను. ఇటీవల చేపట్టిన భూసర్వేలో "మీకు ఇక్కడ భూమి లేదు" అని రెవెన్యూ అధికారులు తేల్చారు. 2018లో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కోసం, ప్రజా ప్రయోజనార్థం తమకున్న కొద్దిపాటి స్థలాన్ని కూడా విరాళంగా ఇచ్చాం. ప్రభుత్వం ఇచ్చిన 4 ఎకరాల భూమిని పూర్తి హక్కులతో తనకు దక్కేలా రెవెన్యూ రికార్డులను సరిచేసి న్యాయం చేయాలని కోరారు.

అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామానికి చెందిన అడపా నారాయణరావు విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని సర్వే నంబర్ 27-9 లో 0.60 ఎకరాల భూమి తమ కుటుంబానికి వారసత్వంగా వచ్చిందన్నారు.అయితే రెవెన్యూ వెబ్‌ల్యాండ్ రికార్డులలో ఈ స్థలం తప్పుగా 'ఇనాం' భూమిగా నమోదైంది. ఈ సమస్యపై స్థానిక తహశీల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డు మార్పు కోసం సంబంధిత ఆర్డీవోకి ఇప్పటికే సిఫార్సు లేఖ పంపారు. వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో 'ఇనాం' అనే వర్గీకరణను తొలగించి, దానిని శాశ్వతంగా 'జిరాయితీ'గా మార్చి తనకు న్యాయం చేయాలని కోరారు.

తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలానికి చెందిన బోడిగడ్ల వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. దూబచర్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 342/2 లో 2.10 ఎకరాల వ్యవసాయ భూమి తమ కుటుంబానికి వారసత్వంగా వచ్చిందన్నారు. ఈ భూమి 1981లో అనంతపల్లి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు నెం. 10/1981 ద్వారా తండ్రి సూరయ్య పేరిట రిజిస్టర్ అయింది. తండ్రి ఎటువంటి వీలునామా రాయకుండా మరణించారు. ఆయనకు తాను ఏకైక కుమారుడిని. పాసు పుస్తకాలు తమ పేరుపై ఇవ్వాలని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా ఎలాంటి న్యాయం జరగలేదు. తమ సమస్యను పరిష్కరించాలని కోరారు

ప్రకాశం జిల్లా మద్దిపూడి మండలం వేమవరం గ్రామానికి చెందిన కొమ్మినేని నరసింహారావు విజ్ఞప్తి చేస్తూ..2026 మార్చి నెలలో పొదిలి కోర్టు ద్వారా చట్టబద్ధంగా స్థిరాస్తి రిజిస్ట్రేషన్ ప్రక్రియపూర్తయిందని తెలిపారు. అయితే, ఆస్తిని అమ్మిన వ్యక్తి వివరాలు గతంలో ఆన్‌లైన్ రికార్డుల్లో సరిగ్గా నమోదు కాకపోవడం వల్ల, ఆటోమేటిక్ మ్యుటేషన్ నిలిచిపోయింది. రెవెన్యూ అధికారులను సంప్రదించగా ఆన్‌లైన్ పోర్టింగ్ జరగలేదు, చేయించుకోవాలని సూచించారు. దీనిపై తహశీల్దార్‌కి వినతిపత్రంసమర్పించినా సమస్య పరిష్కారం కాలేదు. తగు చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మద్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పెద్ద ఓబులేష్ విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 214లో 3.36ఎకరాలు, సర్వే నెం.171లో 1.73 ఎకరాలు, సర్వే నెం.370లో 3.80 ఎకరాలు, సర్వే నెం.287లో 1.37ఎకరాలు తమ కుటుంబానికి వారసత్వంగా భూములు ఉన్నాయన్నారు. ఈ భూములకు సంబంధించి సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని కోరుతూ స్థానిక రెవెన్యూ అధికారులకు పలుమార్లు అర్జీలు సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

వీటితో పాటు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని పలువురు కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు

- రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- రాజమహేంద్రవరంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): విద్యా వ్యవస్థ పురోగతిలో ప్రభుత్వం, ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు, సమాజం భాగస్వాములు కావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరంలోని ఆనం కళాకేంద్రంలో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవవేడుకల్లో మంత్రికందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరికీ ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా తన ప్రస్థానాన్ని రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల నుంచే ప్రారంభించారని,అటువంటి చారిత్రక నగరిలో ఈ వేడుకలు జరుపుకోవడం ఎంతో సముచితమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు ఉచిత యూనిఫారాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తోందన్నారు. గతంలో మౌలిక సదుపాయాలలేమి వల్లే పాఠశాలల్లో డ్రాపౌట్లు పెరిగాయని, ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పూర్తిస్థాయిలో టాయిలెట్లు, మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతోందన్నారు. ఇటీవల నిడదవోలు నియోజకవర్గంలో నెస్లే కంపెనీ సహకారంతో సీఎస్ఆర్ నిధులతో బయో టాయిలెట్లు నిర్మించామని, దీనివల్ల హాజరు శాతం గణనీయంగా పెరిగిందని వెల్లడించారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' పథకం కింద ఏటా రూ.15,000 ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. అంతేగాక స్టూడెంట్ కిట్స్, మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాల అమల్లో తూర్పుగోదావరి జిల్లా అగ్రస్థానంలో ఉందన్నారు. విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుంది అన్న ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మాటలను గుర్తుచేస్తూ, విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం తరగతి గదిలోనే ప్రారంభమవుతుందన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం పూర్తిస్థాయిలో అందిస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

కార్యక్రమం చివరలో సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను మంత్రి కందుల దుర్గేష్ ఘనంగా సత్కరించారు.

# బాలల సంరక్షణ మనందరి ఉమ్మడి బాధ్యత

- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్ ఉద్బోధ
- జువైనల్ జస్టిస్ చట్టం-2015 అమలుకు దశాబ్దం పూర్తి
- భవిష్యత్ కార్యాచరణపై రాష్ట్ర స్థాయి సంప్రదింపుల సమావేశం



విజయవాడ (చైతన్యరథం): జువైనల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం–2015 అమలుకు దశాబ్దం పూర్తైన సందర్భంగా 'చట్టం అమలు -- దశాబ్దం ప్రస్థానం, భవిష్యత్ కార్యాచరణ' అంశంపై రాష్ట్ర స్థాయి సంప్రదింపుల సమావేశాన్ని శనివారం విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్ హాజరై మాట్లాడుతూ.. ఈ సదస్సు కేవలం లాంఛనప్రాయ కార్యక్రమంగా ముగిసిపోకుండా, బాలల భవిష్యత్తుకు అత్యంత కీలకమైనదిగా ప్రతి ఒక్కరూ భావించాలని పిలుపునిచ్చారు. చట్టంతో విభేదించిన బాలలైనా, సంరక్షణ, రక్షణ అవసరమైన బాలలైనా వారిని ముందుగా పిల్లలుగానే చూడాల్సిన అవసరం ఉందన్నారు. వారు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలు, పేదరికం, సహజ దుర్బలత్వాన్ని అర్థం చేసుకుని వారికి అండగా నిలవాలని సూచించారు.

దేశవ్యాప్తంగా జువైనల్ జస్టిస్ బోర్డులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ప్రత్యేక బాలల రక్షణ యూనిట్లు వంటి వ్యవస్థలు విస్తరించినప్పటికీ, శిక్షణ పొందిన మానవ వనరుల కొరత, బాలల అనుకూల విధానాల అమలులో లోపాలు వంటి సవాళ్లు ఇంకా ఉన్నాయని తెలిపారు. వీటిని అధిగమించేందుకు మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ బెదిరింపులు, ఆన్‌లైన్ వేధింపులు వంటి కొత్త సవాళ్లు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని జస్టిస్ లిసా గిల్ పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలను ఎదుర్కొనేందుకు న్యాయ, పోలీసు, మహిళా–శిశు సంక్షేమ శాఖలు వేగంగా, సమన్వయంతో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

బాలల రక్షణలో ఏ ఒక్క వ్యవస్థ ఒంటరిగా పనిచేసి ఆశించిన ఫలితాలను సాధించలేదని, పోలీసు, న్యాయ వ్యవస్థ, మహిళా–శిశు సంక్షేమ శాఖలు, న్యాయ సేవాధికార సంస్థలు, పౌర సమాజం సమన్వయంతో పనిచేసినప్పుడే సమర్థవంతమైన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద భిక్షాటన చేస్తున్న పిల్లలను చూసి నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా స్పందించాలని పిలుపునిచ్చారు. పిల్లలే దేశానికి అత్యంత విలువైన సంపద అని గుర్తుచేశారు.

ఈ సందర్భంగా వివిధ ప్రతికూల పరిస్థితులను అధిగమించి సమాజానికి ఆదర్శంగా నిలిచిన 21 మంది బాలలను జస్టిస్ లిసా గిల్ ఘనంగా సత్కరించారు. సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, పరిమితులు కేవలం మన ఆలోచనల్లోనే ఉంటాయని ఆమె పేర్కొన్నారు. సదస్సులో జరిగే చర్చలు కేవలం చర్చలకే పరిమితం కాకుండా, ఫలితాల ఆధారిత కార్యాచరణగా రూపుదిద్దుకుని సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడాలని ఆకాంక్షించారు.

### శిక్ష ఒక్కటే పరిష్కారం కాదు: జస్టిస్ బట్టు దేవానంద్

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, జువైనల్ జస్టిస్ కమిటీ చైర్‌పర్సన్ జస్టిస్ బట్టు దేవానంద్ మాట్లాడుతూ.. గత దశాబ్ద కాలంలో జువైనల్ జస్టిస్ బోర్డులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ప్రత్యేక పోలీసు యూనిట్ల ఏర్పాటు ద్వారా బాలల రక్షణ వ్యవస్థ విస్తరించిందన్నారు. అయితే పేదరికం, పట్టణీకరణ, నిరక్షరాస్యత, తదితర కారణాలతో నేరాల బాట పడుతున్న బాలల విషయంలో నిర్బంధం లేదా శిక్ష ఒక్కటే అంతిమ పరిష్కారం కాదని స్పష్టం చేశారు. పిల్లలను నిరంతరం నిందితులుగా చూడకుండా, వారి మానసిక స్థితిని అర్థం చేసుకుని, సంరక్షణ, రక్షణ, విద్య, పునరావాసానికి ప్రాధాన్యతనిచ్చే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

శిక్షణ పొందిన మానవ వనరుల కొరత, కేసుల విచారణలో జాప్యం, పోలీసు–న్యాయ–సంక్షేమ శాఖల మధ్య సమన్వయ లోపం వంటి సవాళ్లను అధిగమించేందుకు కచ్చితమైన సమాచారం, గణాంకాల ఆధారంగా విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చట్టంతో సంబంధం ఏర్పడిన ప్రతి చిన్నారికి ఆత్మగౌరవం, భద్రత, నాణ్యమైన విద్య, అవసరమైన సంరక్షణ అందేలా చర్యలు తీసుకోవాలని, వారు భవిష్యత్తులో సమాజంలో గౌరవప్రదమైన పౌరులుగా ఎదిగేలా సమగ్ర కార్యాచరణను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సులో సంస్థాగత సంరక్షణ, దత్తత ప్రక్రియలో సంస్కరణలు, పిల్లల పట్ల స్నేహపూర్వక పోలీసింగ్, మానసిక ఆరోగ్యం, సమగ్ర పునరావాసం, తదితర అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు జస్టిస్ బట్టు దేవానంద్ తెలిపారు.

రాష్ట్ర స్థాయి సదస్సు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, వివిధ శాఖల అధికారులు, న్యాయమూర్తులు, న్యాయ సేవాధికార సంస్థల ప్రతినిధులు, బాలల సంక్షేమ రంగానికి చెందిన నిపుణులు, ఇతర ప్రతినిధులకు జస్టిస్ బట్టు దేవానంద్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో జువైనల్ జస్టిస్ చట్టం అమలులో గత పదేళ్లలో సాధించిన పురోగతి, ఎదురవుతున్న సవాళ్లు, బాలల సంరక్షణ మరియు రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

హైకోర్టు జడ్జి, జువైనల్ జస్టిస్ కమిటీ సభ్యులు జస్టిస్ చల్లా గుణరంజన్ మాట్లాడుతూ.... జువైనల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, రక్షణ) చట్టం, 2015' అమలులోకి వచ్చి ఒక దశాబ్దం పూర్తయిందని, కేవలం సాధించిన విజయాలను గుర్తుచేసుకోవడానికే కాకుండా, చట్టం అందించిన భరోసా ప్రతి చిన్నారికి న్యాయ రూపంలో నిజంగా చేరిందా లేదా అని సమీక్షించుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. జువైనల్ జస్టిస్ చట్టం మానవతా దృక్పథంపై ఆధారపడి ఉందన్నారు. వ్యవస్థ విజయం కేవలం పరిష్కరించిన కేసుల సంఖ్య లేదా ఉత్తర్వులపై కాకుండా, వ్యవస్థలోకి వచ్చిన చిన్నారి మెరుగైన ఆశ, ఆత్మగౌరవం, భద్రతతో తిరిగి బయటకు వస్తున్నారా లేదా అనేదానిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ఏ ఒక్క విభాగం బాధ్యతో కాదని పోలీసు అధికారి, జువైనల్ జస్టిస్ బోర్డ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, సోషల్ వర్కర్లు, సంరక్షణ సంస్థలు, వైద్యులు, న్యాయవ్యవస్థ అంతా కలిసి ఒకే ప్రయాణంలో భాగస్వాములుగా, సమన్వయంతో పనిచేయాలన్నారు. గత పదేళ్లలో ఏంచేశాం, లోపాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించి రాబోయే దశాబ్దానికి కార్యాచరణను సిద్ధం చేయాలన్నారు. కేసుల సత్వర పరిష్కారం, పునరావాసం, సామాజిక పునరేకీకరణ, పిల్లల మానసిక ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు మరియు సంస్థల పర్యవేక్షణపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. సాంకేతికత కేసుల పర్యవేక్షణకు, రికార్డుల నిర్వహణకు తోడ్పడవచ్చు కానీ, అది ఎప్పటికీ మానవీయ స్పర్శను భర్తీ చేయలేదన్నారు. భాగస్వామ్య వర్గాలన్నీ కలిసికట్టుగా స్పష్టమైన కార్యాచరణ వ్యూహాలతో పనిచేసి, రాబోయే దశాబ్దంలో మరింత బాధ్యతాయుతమైన, పటిష్టమైన జువైనల్ జస్టిస్ వ్యవస్థను నిర్మించాలని ఆకాంక్షించారు.

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి జి. సూర్యకుమారి, తదితరులు ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఎస్. భానుమతి సమావేశానికి చైర్‌గా వ్యవహరించి అధ్యక్ష ప్రసంగం చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, జువైనల్ జస్టిస్ కమిటీ సభ్యురాలు జస్టిస్ కిరణ్మయి మండవ సమావేశానికి కో–చైర్‌గా వ్యవహరించారు.

# విద్యావ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు

- ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి
- టీడీపీ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

అమరావతి (చైతన్యరథం): విప్లవాత్మక సంస్కరణలతో రాష్ట్ర విద్యావ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని టీడీపీ నేతలు కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ తెలుగువారైన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో విద్యారంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పలు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఏపీ హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై గొడ్డలిపార్టీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని తప్పుబట్టారు. త్వరలోనే మరో డీఎస్సీ ప్రకటన రానున్న నేపథ్యంలో అభ్యర్థుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు ఏవీ రమణ, తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం పవన్ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): విజ్ఞాన వృక్షంలాంటి గురువు గొప్పదనాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మనకు అక్షర జ్ఞానాన్ని అందించి, వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేసి, ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలిచే ఉపాధ్యాయులను మనం నిత్యం గౌరవించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని అత్యున్నత స్థాయికి చేర్చిన భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా, ఆయన స్ఫూర్తిని ప్రతి ఉపాధ్యాయుడు ముందుకు తీసుకెళ్లాలని, బంగారు భారతావనిని నిర్మించే బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. బోధన రంగంలో సేవలందిస్తున్న వారందరికీ హృదయపూర్వకంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

# 7 నుంచి 9 వరకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్ రద్దు

అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించే ప్రజా వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు (సోమవారం నుండి బుధవారం వరకు) మూడు రోజుల పాటు రద్దు చేశారు.

7, 8 తేదీల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేల శిక్షణ తరగతులు నిర్వహించనున్న నేపథ్యంలో, అలాగే 9వ తేదీన గ్లోబల్ ఎన్ఆర్ఐ టీడీపీ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనున్నందున ఈ మూడు రోజుల్లో ప్రజా వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమం నిలిపివేశారు. ఈ మూడు రోజుల్లో పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎటువంటి గ్రీవెన్స్ నిర్వహించరనే విషయాన్ని పార్టీ శ్రేణులు, ప్రజలు గమనించాలని పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

చైతన్యరథం

# మెగా డీఎస్సీపై ఆగని గొడ్డలి పార్టీ కుట్రలు

- పదేపదే అవే అబద్ధాల వల్లెవేత, నిజమని జనాన్ని నమ్మించే పన్నాగం
- విజ్ఞులైన రాష్ట్ర ప్రజలు జగన్ మాయలో పడబోరు
- భోగాపురం ఎయిర్‌పోర్ట్, వెలుగొండ, పోలవరం ఎడమ కాల్వ, అమరావతి అభివృద్ధిని చూసి ఓర్వలేకే విషం చిమ్ముతున్న వైసీపీ
- గ్రూప్-1 అక్రమాలనుంచి దృష్టి మళ్లించేందుకే డీఎస్సీపై తప్పుడు ప్రచారం
- గతంలో స్కూల్, కాలేజీ స్థాయిలో ఆడిన వారికీ సచివాలయాల్లో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర వైసీపీది
- ఉపాధ్యాయులను మద్యం షాపుల దగ్గర కాపలా పెట్టి అవమానించిన జగన్ రెడ్డి
- ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ధ్వజం

అమరావతి (చైతన్యరథం): చెప్పిన అబద్ధాలనే మళ్లీ మళ్లీ ప్రచారం చేసి వాటిని నిజమని భ్రమింప చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, అయితే ఆంధ్రప్రదేశ్ ప్రజలు చాలా విజ్ఞులని..వారిని ఇలాంటి మోసపూరిత మాటలతో నమ్మించలేరని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా సాగుతుంటే ఓర్వలేకనే వైసీపీ నిరాధార ఆరోపణలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శని వారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కొద్ది కాలంలోనే ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమా నాశ్రయం సిద్ధమవడం, వెలుగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని అందించడం, పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా అనకాపల్లి, పాయకరావుపేట ప్రాంతాలకు సాగునీరు–తాగునీరు చేరడం కూటమి ప్రభుత్వ చిత్త శుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.రాజధాని అమరావతి నిర్మాణం శరవేగంగా సాగుతోందని,పరిశ్రమలు, ఐటీ కంపెనీలు రాష్ట్రానికి వరుస కడుతున్నాయని తెలిపా రు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ పారదర్శక పాలనను చూస్తే, ప్రస్తుతం క్రికెట్ టీంలా ఉన్న 11 మంది వైసీపీ ఎమ్మెల్యేల సంఖ్య భవిష్యత్తులో వాలీ బాల్ టీం స్థాయికి పడిపోతుందన్న భయంతోనే జగన్ నిరాధార విమర్శలకు దిగుతున్నారని ఎద్దేవా చేశారు. డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు ఏమాత్రం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 ఎన్ని కల ముందు 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 23 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఊదరగొట్టిన జగన్, అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ ఇస్తానని నిరుద్యోగులను నమ్మించారు. కానీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ ఒక్క డీఎస్సీ కూడా వేయకుండా కాలయాపన చేశారు. తీరా 2024 ఎన్నికలకు రెండు నెలల ముందు, కేవలం ఓట్ల కోసమే 6,100 పోస్టులతో కంటితుడుపు నోటిఫికేషన్ ఇచ్చారు. ఆ నోటిఫికేషన్ కూడా తప్పుల తడకగా మార్చారు. తమ ప్రభుత్వమే తెచ్చిన జీవో నెంబర్ 77ను ఉల్లంఘించి, హారి జాంటల్ రిజర్వేషన్లు పాటించకుండా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంతో కోర్టు స్టే ఇచ్చిందని వివరించారు.ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి, కూటమి ప్రభు త్వం అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైలుపైనే పెట్టారని గుర్తు చేశారు. 16,347 పోస్టుల భర్తీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో నోటిఫికేషన్ ఆలస్యం కాకుండా అభ్యర్థుల సౌకర్యార్థం ముందుగానే సిలబస్ విడుదల చేశామన్నారు. వర్గీ కరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో కేవలం 148 రోజుల్లోనే మెగా డీఎస్సీ నియామకాలను పూర్తి చేసి నిరుద్యోగుల కల సాకారం చేశామని వెల్లడించారు. యువత భవిష్యత్తుకు భరోసానిచ్చేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే, దాన్ని జీర్ణించుకోలేక అబద్ధాలతో పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వేపాడ చిరంజీవి హెచ్చరించారు.



## డీఎస్సీపై జగన్ విషప్రచారం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత పారదర్శకంగా, రికార్డు సమయంలో పూర్తి చేసిన మెగా డీఎస్సీపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు రోజుకో అబద్ధం ప్రచారం చేస్తూ నిరుద్యోగులను అయోమయానికి గురిచేస్తున్నారని వేపాడ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు మేలు జరగకూడదన్న కుట్రతో డీఎస్సీ నోటిఫికేషన్‌పై వైసీపీ నేతలు ఏకంగా 242 కేసులు వేయించారు. కానీ కూటమి ప్రభుత్వం అత్యంత లీగల్‌గా, పక్కా ప్రణాళికతో వ్యవహరించడం వల్ల కోర్టుల్లో ఏ ఒక్క కేసూ నిలబడలేదు. 150 రోజుల లోపే వేలాది నిరుపేద కుటుంబాల విద్యార్థులకు ఉద్యోగాలు ఇచ్చాం. తొమ్మిది నెలలుగా వారు గౌరవంగా ఉద్యోగాలు చేసుకుంటుంటే, ఇప్పుడు అక్రమాలు జరిగాయంటూ కొత్త నాటకానికి తెరలేపారు. వైసీపీ చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం స్థిరత్వం లేదని ఆయన ఎద్దేవా చేశారు. మొదట మెరిట్ లిస్టే పెట్టలేదని ఆరోపించారని గుర్తు చేశారు. మరి ప్రభుత్వమే అధికారికంగా మెరిట్ లిస్ట్ విడుదల చేయకపోతే జగన్ మోహన్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి ఫస్ట్, సెకండ్, థర్డ్ ర్యాంకులు అంటూ పీపీటీ ఎలా ప్రదర్శించారని ప్రశ్నించారు. ఆ జాబితా బెంగళూరు ప్యాలెస్ నుంచి ఏమైనా వచ్చిందా అని నిలదీశారు. ప్రభుత్వం విడుదల చేసిన జాబితాను పట్టుకునే ప్రెస్‌మీట్ పెట్టి, మళ్లీ మెరిట్ లిస్ట్ పెట్టలేదనడం వారి అవగాహనా రాహిత్యానికి నిదర్శనమన్నారు.

## పేపర్ లీక్ విమర్శలు హాస్యాస్పదం

కేంద్రంలో నీట్ పేపర్ తరహాలో డీఎస్సీ పేపర్ లీక్ అయిందనడం హాస్యాస్పదమన్నారు. ఇది హార్డ్ కాపీ పేపర్ కాదు లీక్ కావడానికి. దేశవ్యాప్తంగా ప్రఖ్యాత పరీక్షలు నిర్వహించే టీసీఎస్ అయాన్ ఆధ్వర్యంలో 42 వేల ప్రశ్నలతో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) జరిగింది. రాండమైజ్డ్ విధానంలో ఏ రోజు, ఏ బ్యాచ్‌కు ఏ ప్రశ్న వస్తుందో ఎవరికీ తెలిసే అవకాశం లేదు. అలాంటి వ్యవస్థపై బురదజల్లుతుంటే విద్యావంతులు నవ్వుకుంటున్నారు. అసలు డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియని స్థితిలో జగన్ ఉన్నారని మండిపడ్డారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలన్నీ ఒకే కులానికి ఇచ్చారంటూ కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ కోటాలోని 382 ఉద్యోగాల్లో కమ్మ సామాజికవర్గానికి వచ్చింది కేవలం 9 పోస్టులేనని గణాంకాలతో సహా వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 65 క్రీడల్లో అంతర్జాతీయ గుర్తింపు ఉన్న 'బ్రిడ్జ్' గేమ్ ఒకటని, పేకాటకు, బ్రిడ్జ ఆటకు తేడా తెలియకుండా వైసీపీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అసలు ఏపీలో బ్రిడ్జ్ గేమ్‌కు సంబంధించి ఎలాంటి అసోసియేషన్ లేదని, ఆ కేటగిరీలో ఒక్క ఉద్యోగం కూడా భర్తీ కాలేదని స్పష్టం చేశారు. నేషనల్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించిన దుర్గయ్య అనే అభ్యర్థికి అన్యాయం జరిగిందంటూ వైసీపీ మొసలి కన్నీరు కారుస్తోందని వివరించారు. దుర్గయ్య స్వయంగా హైకోర్టులోనే ఒప్పుకున్నారు.. తాను దరఖాస్తు చేసుకునేటప్పుడు నేషనల్ గేమ్స్ సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయలేదని, కేవలం నేషనల్ ఛాంపియన్‌షిప్ సర్టిఫికెట్ మాత్రమే పెట్టానని న్యాయస్థానానికి తెలిపారు. నిబంధనల ప్రకారం అప్‌లోడ్ చేసిన ధ్రువపత్రాలనే అధికారులు పరిశీలిస్తారు తప్ప, అప్‌లోడ్ చేయని సర్టిఫికెట్‌కు పోస్టు ఎలా ఇస్తారు? కూటమి ప్రభుత్వం చేస్తున్న పారదర్శక నియామకాలను చూసి ఓర్వలేకనే జగన్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలు, నిరుద్యోగ యువత వాస్తవాలను గమనిస్తున్నారని వేపాడ హెచ్చరించారు.

## దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా..

డీఎస్సీ భర్తీ ప్రక్రియపై, స్పోర్ట్స్ కోటాపై వైసీపీ నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ ఇచ్చిన 6,100 ఉద్యోగాల నోటిఫికేషన్‌ను కూటమి ప్రభుత్వం రద్దు చేసిందంటూ చేస్తున్న ప్రచారాన్ని చిరంజీవి కొట్టిపారేశారు. అసలు మీకు నోటిఫికేషన్ ఇవ్వడమే చేతకాలేదు. మీ ప్రభుత్వమే తెచ్చిన జీవో నెంబర్ 77ను అందులో సరిగ్గా పొందుపరచలేకపోయారు. అర్హత ప్రమాణాలను నిబంధనలకు విరుద్ధంగా పేర్కొన్నారు. ఆ లోపాల వల్లే కోర్టులు మీ నోటిఫికేషన్‌ను తప్పుబట్టి స్టే విధించాయి. మీ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి కూటమి ప్రభుత్వంపై నెపం నెట్టడం హాస్యాస్పదమని మండిపడ్డారు. మొదటి ర్యాంక్ సాధించిన నవీన్ అనే అభ్యర్థికి ఉద్యోగం ఇవ్వలేదంటూ వైసీపీ చేస్తున్న రాద్ధాంతంపై ఆయన స్పష్టతనిచ్చారు. ఏ ర్యాంకు వచ్చిన అభ్యర్థులైనా తప్పనిసరిగా సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలి. ఆ అభ్యర్థి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కే రాలేదు. అధికారిక నిబంధనల ప్రకారం వెరిఫికేషన్‌కు రాని అభ్యర్థికి ఏ ప్రభుత్వమైనా పోస్టింగ్ ఎలా ఇస్తుంది? ప్రాథమిక నియమాలు కూడా తెలుసుకోకుండా నోటికొచ్చినట్లు మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. వైసీపీ పాలనలో 2019 సచివాలయ నియామకాల్లో స్పోర్ట్స్ కోటాను ఎంత దారుణంగా భ్రష్టు పట్టించారో గుర్తు తెచ్చుకోండి. ఇంటర్ కాలేజీలు, స్కూల్ ఫెడరేషన్లు, చివరకు స్థానికంగా జరిగే గ్రామీణ మహిళా క్రీడా ఉత్సవాల్లో పాల్గొన్న వారికి కూడా స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు కట్టబెట్టారు. ఆనాడు కనీసం ఒక్క స్పోర్ట్స్ సర్టిఫికెట్ అయినా ఆన్‌లైన్‌లో పెట్టారా.. చూపించగలరా అని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక క్రీడాకారులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ కోటాను 2% నుంచి 3%కి పెంచామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ఇంటర్ డిస్ట్రిక్ట్ అంతకంటే పై స్థాయి, నేషనల్ గేమ్స్, ఒలింపిక్స్ వంటి ప్రామాణిక క్రీడల్లో ప్రతిభ చూపిన వారినే ఉద్యోగాల్లోకి తీసుకున్నామని స్పష్టం చేశారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో ప్రతి దశనూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తి పారదర్శకంగా నిర్వహించారని వివరించారు. ఒకవేళ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో ఎక్కడైనా క్లరికల్ మిస్టేక్ జరిగినా, అధికారుల వైపు నుంచి పొరపాటు దొర్లినా ప్రభుత్వం సుమోటోగా స్వీకరించి సమగ్ర విచారణ జరుపుతుందని స్పష్టం చేశారు. తప్పు చేసిన అధికారి ఎంతటి వాడైనా ఉపేక్షించకుండా శిక్షించే నైతిక దమ్ము కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, మంత్రి నారా లోకేష్‌కు ఉంది. మీలాగా నేరస్తులను, తప్పు చేసిన అధికారులను వెనకేసుకొచ్చే దొంగ చరిత్ర మాకు లేదు. కోర్టులు మొట్టికాయలు వేసినా సిగ్గులేకుండా తప్పులను సమర్థించుకునే సంస్కృతి వైసీపీది మాత్రమేనని ఎమ్మెల్సీ వేపాడ ధ్వజమెత్తారు.

## దేశంలోనే అతిపెద్ద గ్రూప్-1 స్కామ్ వైసీపీదే..

వైసీపీ పాలనలో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ నిర్వహించిన గ్రూప్–1 పరీక్షల తీరును చూసి దేశవ్యాప్తంగా యూపీఎస్సీ సైతం ముక్కున వేలేసుకునే పరిస్థితి వచ్చిందని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి మండిపడ్డారు. గ్రూప్–1 మెయిన్స్ పేపర్ల దిద్దుబాటు ఎంత దారుణంగా జరిగిందో సిట్ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డిజిటల్ మూల్యాంకనం చేస్తే కోర్టు చీవాట్లు పెట్టింది. ఆ తర్వాత మ్యాన్యువల్ మూల్యాంకనాన్ని ఏదైనా విశ్వవిద్యాలయంలోనో, ప్రభుత్వ సంస్థలోనో కాకుండా 'హాయ్‌లాండ్' అనే ప్రైవేట్ రిసార్ట్‌లో 84 రోజుల పాటు ఆన్సర్ షీట్లు ఉంచి నిర్వహించారు. సీసీ కెమెరాలు లేవు, ఇన్–అవుట్ రిజిస్టర్‌లో ఎంట్రీలు లేవు. అర్హత ఉన్న ప్రొఫెసర్లను పక్కనపెట్టి, నాటి ఏపీపీఎస్సీ కార్యదర్శి పీఎస్సార్ ఆంజనేయులు తన బంధువులకు, స్నేహితులకు పేపర్ల దిద్దుబాటు బాధ్యతలు కట్టబెట్టారు. ఆన్సర్ షీట్లలో మూల్యాంకనం చేసిన వారి సంతకాలు లేకుండానే మార్కులు మార్చేశారని తప్పుబట్టారు. గ్రూప్–1 మెయిన్స్ ఓఎంఆర్ షీట్లలో ఏకంగా 99 పేపర్లలో నిబంధనలకు విరుద్ధంగా వైట్నర్ వాడారు. 209 పేపర్లకు సంబంధించి మార్కులను అడ్డగోలుగా సవరించారు. ఒకే జవాబు పత్రంలో రెండు వేర్వేరు రంగుల సిరాలు (ఇంకులు), రెండు వేర్వేరు చేతిరాతలు ఉన్నట్లు నిర్ధారణ అయింది. పరీక్ష పేపర్లపై మార్కులు ఉన్నప్పటికీ ఎగ్జామినర్ సంతకాలు లేవు. సిట్ ప్రశ్నించిన ఐదుగురు ఎగ్జామినర్లు ఆ సంతకాలు తమవి కావని తేల్చిచెప్పారు. ఒక అభ్యర్థికి తొలుత 103 మార్కులు వస్తే దాన్ని 69కి తగ్గించి, మళ్లీ సెకండరీ వాల్యుయేషన్‌లో ఏకంగా 115 మార్కులు వేశారు. ఇలాంటి దారుణమైన అక్రమాలు చేసి, కోట్లు దండుకున్న వైసీపీ నేతలకు నియామకాల గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడుందని నిలదీశారు. ఈరోజు కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో అర్హత సాధించిన 16 వేల మంది ఉపాధ్యాయులు అత్యంత నిరుపేద కుటుంబాల నుంచి వచ్చారని తెలిపారు. ఎక్కువ మార్కులు వచ్చిన వారికి పోస్టులు రాలేదని జగన్ చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదమన్నారు. ఉద్యోగాల భర్తీ అనేది రోస్టర్ పాయింట్లు, హారిజాంటల్ రిజర్వేషన్ల ప్రకారం జరుగుతుందని వివరించారు. 2023లో ఆ రిజర్వేషన్ జీవోను తెచ్చిన వైసీపీకే ఆ ప్రాథమిక నియమాలు తెలియకపోవడం విడ్డూరమన్నారు. మహిళలు, దివ్యాంగులు, క్రీడాకారులు, మాజీ సైనికుల కేటగిరీల్లో రోస్టర్ పాయింట్ల ఆధారంగా నియామకాలు జరుగుతాయన్న కనీస అవగాహన లేకుండా ప్రెస్‌మీట్లు పెట్టి విద్యావంతుల ముందు నవ్వులపాలు కావద్దని వేపాడ హితవు పలికారు.

## ప్రెస్ మీట్లతో మభ్యపెట్టలేరు

డీఎస్సీపై ప్రభుత్వం ఎన్నిసార్లు సవాల్ విసిరినా తోకముడిచి పారిపోతున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ప్రెస్ మీట్లలో మైకులు పట్టుకుని బురదజల్లడం మానుకోవాలని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ఘాటుగా హెచ్చరించారు. డీఎస్సీపై చర్చించడానికి స్పీకర్ స్వయంగా ఆహ్వానించినా, అధికార కూటమి రమ్మన్నా అసెంబ్లీ ముఖం చూడని జగన్.. బయట కూర్చుని అబద్ధాలు ప్రచారం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇప్పటికే ఒకటి కాదు, రెండు కాదు.. ఐదుసార్లు డీఎస్సీపై చర్చకు సిద్ధమని బహిరంగ సవాల్ విసిరారని గుర్తుచేశారు. డీఎస్సీలో ఏమైనా తప్పులు జరిగాయని భావిస్తే ఆధారాలు, సాక్ష్యాలతో రావాలి. సమాధానం చెప్పడానికి మా విద్యాశాఖ మంత్రి సిద్ధంగా ఉన్నారు. అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేదు, బహిరంగ చర్చను ఎదుర్కొనే దమ్ము లేదు.. కేవలం సొంత మీడియాను పెట్టుకుని

- (మిగతా వివరాలు 16లో)

# పోలవరం క్రెడిట్ చంద్రబాబుది...

# క్రెడిట్ చోరీ జగన్‌ది

దశాబ్దాల కలలను సాకారం చేస్తూ... శతాబ్దాలు నిలిచిపోయేలా పాలన సాగిస్తూ... రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులను సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారు. రెండేళ్ల పాలనలో విశాఖ రైల్వే జోన్ సాధించినా, స్టీల్ ప్లాంట్‌ను కాపాడినా, భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి చేసినా, అమరావతిని గాడిన పెట్టినా, హంద్రీనీవా లైనింగ్ పూర్తిచేసి రాయలసీమకు నీళ్లిచ్చినా, 30 ఏళ్ల వెలిగొండ ప్రాజెక్టు కలను సాకారం చేసినా, పోలవరం పూర్తి చేస్తూ ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు సాగునీరు విడుదల చేసినా.. అది ఒక్క చంద్రబాబుకే సాధ్యమైంది. రాష్ట్రంలోని 36 సాగునీటి ప్రాజెక్టులకు రూ.35,513 కోట్లు మూడేళ్లలో ఖర్చు చేయాలని సంకల్పించి, ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నం.. ఆంధ్రుల జీవనాడి పోలవరం. రాష్ట్ర భవిష్యత్తును మార్చగల ఈ మహత్తర ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసి, 2027 మార్చినాటికి ప్రజలకు ఫలితాలు అందించాలన్న లక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గత రెండేళ్లలోనే పోలవరం పనుల్లో 16 శాతం పురోగతిని సాధించింది. ఇప్పటికే పోలవరం పనులు 90 శాతానికి పూర్తయ్యాయి. తెలుగుదేశం ప్రభుత్వంలోనే సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయి. తెలుగు దేశం ప్రభుత్వంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది.



కరెంట్ అనాలిసిస్

- ప్రవీణ్ బోయ, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

### అబ్బా కొడుకులు పోలవరానికి చేసింది సున్నా

జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం మొదలు పెట్టిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కీలకమైన పనులు చేయకుండా... కేవలం మట్టి పనులు చేసుకొని రూ.1000 కోట్లు సొమ్ము చేసుకున్నారు. మొత్తం వైఎస్ఆర్ హయాంలో రూ.2,239 కోట్లు ఖర్చు చేస్తే... 79 శాతం పనులు వైఎస్ఆర్ పూర్తి చేశాడని గొడ్డలి పార్టీ ప్రచారం చేసుకుంటే క్రెడిట్ చోరీకి ప్రయత్నిస్తోంది. పోలవరం ప్రాజెక్టులో హెడ్‌వర్క్స్ చేయకుండా.. కెనాల్ లైనింగ్ పూర్తి చేయకుండా.. నిర్వాసితులకు పునరావాసం కల్పించకుండా.. కొండలు బండలు అడ్డొస్తే తొలగించకుండా.. నదులవద్ద అక్విడెక్టులు నిర్మించకుండా ఎలా 79 శాతం పోలవరం పనులు వైఎస్సార్ పూర్తి చేశారో సమాధానం జగన్‌రెడ్డే చెప్పాలి. జగన్‌రెడ్డి 2019-24 మధ్యకాలంలో పోలవరానికి ఖర్చు చేసింది రూ.782 కోట్లు మాత్రమే. 11 ఏళ్లపాటు పాలించిన వైఎస్సార్, జగన్‌లు కేవలం రూ.3,021 కోట్లు ఖర్చు చేశారు. మరి పోలవరం క్రెడిట్ ఎలా తీసుకోవాలని అనుకుంటున్నారో మళ్లీ జగన్‌రెడ్డే సమాధానం చెప్పాలి. మధుకాన్ సంస్థను వైఎస్సార్ రద్దు చేస్తే, నవయుగ సంస్థను జగన్ రద్దు చేసి.. పోలవరం పనులు దాదాపు ఐదేళ్లు ముందుకు సాగకుండా అడ్డుకున్నారు. పోలవరాన్ని అడ్డుకున్న క్రెడిట్ అబ్బా కొడుకులే తీసుకోవాలి. జగన్ హయాంలో డయాఫ్రం వాల్ దెబ్బతింది. కాఫర్ డ్యామ్‌లలో లీకేజీలు వచ్చాయి. గైడ్‌బండ్ కుంగిపోయింది. నిర్మాణ ప్రాంతంలో లోతైన గుంతలు ఏర్పడ్డాయి. ప్రాజెక్టు పనులు ఆలస్యం కావడంతో వ్యయం కూడా భారీగా పెరిగింది. జగన్‌వల్ల అదనపు పనులకు రూ.2,745 కోట్ల భారం ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై పడింది. పోలవరం సరైన సమయానికి పూర్తి కాకపోవడంతో విద్యుదుత్పత్తి ఆలస్యం కావడంవల్ల సుమారు రూ.4,000 కోట్ల నష్టం. సాగు, పరిశ్రమలు, ఆక్వా రంగాల్లో ఆదాయం కోల్పోవడంవల్ల మరో రూ.17,575 కోట్ల నష్టం జరిగింది. ఇదంతా వైఎస్సార్, జగన్‌రెడ్డిలు ప్రాజెక్టు పనులను ఆలస్యం చేయడంవల్ల ప్రజలపై ఆర్థిక భారం పడిందన్నది కాదనలేని సత్యం.

### టార్గెట్ మార్చి 2027

2014లో రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పోలవరం నిర్మాణాన్ని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకున్నారు. ఐదేళ్లలో ప్రాజెక్టు సివిల్ పనుల్లో 71.93 శాతం పూర్తి చేశారు. పోలవరం నిర్మాణంలో అత్యంత కీలకమైన డయాఫ్రం వాల్, కాఫర్ డ్యామ్‌ల జెట్ గ్రౌటింగ్ పనులు 100 శాతం పూర్తయ్యాయి. స్పిల్‌వే ఎర్త్‌వర్క్ పూర్తైంది. స్పిల్‌వే కాంక్రీట్ పనులు 82 శాతం పూర్తయ్యాయి. 48 రేడియల్ గేట్ల తయారీ పూర్తయింది. పవర్‌హౌస్ ఫౌండేషన్ తవ్వకం 80 శాతం పూర్తయింది. స్పిల్ ఛానల్ పనులు 75 శాతం వరకూ జరిగాయి. ఈసీఆర్ఎఫ్ పనులు మొదలయ్యాయి. కుడి ప్రధాన కాల్వ దాదాపు పూర్తయింది. ఎడమ ప్రధాన కాలువలోనూ భారీ పురోగతి సాధించారు. 2014-19 మధ్య రూ.11,762.47 కోట్లు ఖర్చు చేశారు. ఈ రెండేళ్ల పాలనలో ఏఎఫ్ఆర్వై వంటి అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థల సేవలను వినియోగించారు. దెబ్బతిన్న డయాఫ్రం వాల్ స్థానంలో కొత్త డయాఫ్రం వాల్‌ను సుమారు రూ.990 కోట్లతో పునర్నిర్మించారు. ఈసీఆర్ఎఫ్, హెడ్‌వర్క్స్ పనులను మళ్లీ వేగంగా చేస్తున్నారు. కాఫర్ డ్యామ్‌లు, డయాఫ్రం వాల్, గైడ్‌బండ్ వంటి పనులు పూర్తవుతున్నాయి. రూ.8,323 కోట్లు ఈ రెండేళ్లో చంద్రబాబు ప్రభుత్వం పోలవరానికి ఖర్చు చేసింది. దాదాపు రూ.20,085 కోట్లు ఒక్క చంద్రబాబే పోలవరం కోసం ఖర్చు చేశారు. పోలవరం కుడి కాలువ పూర్తి చేసి కృష్ణా డెల్టాకు ఎల్ నినో ప్రభావమున్నా.. రోజుకు 7,050 క్యూసెక్కులు పట్టిసీమ ద్వారా ప్రకాశం బ్యారేజీకి తరలించి 13.8 లక్షల ఆయకట్టుకు అండగా నిలిచారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా రోజుకు 5 క్యూసెక్కుల చొప్పున 24 టీఎంసీ తూర్పు గోదావరి, కాకినాడ, అనకాపల్లి, విశాఖ జిల్లాలకు తరలిస్తున్నారు. దాదాపు 2.87 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించారు.

### పోలవరం ఖర్చుల వివరాలు

| కాలం | ఖర్చులు (కోట్లల్లో) |
|---|---|
| 2004-09 - వైఎస్ఆర్ | రూ.2,239 |
| 2009-14 - రోశయ్య కిరణ్ కుమార్ రెడ్డి | రూ.2,891 |
| 2014-19 - చంద్రబాబు | రూ.11,762 |
| 2019-24 - జగన్ | రూ.782 |
| 2024-26 - చంద్రబాబు | రూ.8,323 |
| మొత్తం ఖర్చు | రూ.25,215 |

# మెగా డీఎస్సీపై ఆగని గొడ్డలి పార్టీ కుట్రలు

(15వ పేజీ తరువాయి)

ప్రెస్ మీట్లలో అసత్యాలు వల్లెవేయడమే జగన్‌కు తెలిసిన విద్య. చివరకు మీ వైసీపీ ఎమ్మెల్సీ కోర్టులో పిల్ వేస్తే, ఎలాంటి ఆధారాలు లేవని న్యాయస్థానమే రెండుసార్లు మొట్టికాయలు వేసిందని ఎద్దేవా చేశారు. కష్టపడి చదివి మెరిట్ ద్వారా ఎంపికైన 16వేల మందికిపై గా ఉపాధ్యాయులు కర్నూలు, విశాఖపట్నం, విజయవాడలలో ఆత్మగౌరవ ర్యాలీలు నిర్వహించి వైసీపీ తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండించారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు వచ్చే ఏడాది నాటికి పోలవరం పూర్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నారని, జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని వివరించారు. ఈ పారదర్శక పాలన కొనసాగితే వచ్చే ఎన్నికల్లో వైసీపీకి సింగిల్ డిజిట్ సీట్లు కూడా రావన్న భయంతోనే ఈ అసత్య ప్రచారానికి తెరలేపారని అన్నారు. యూపీఎస్సీ తరహాలో పక్కాగా జాబ్ క్యాలెండర్ ప్రకటించి అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఉగాది నాడే 10 వేలకు పైగా పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. అందులో భాగంగా ఇప్పటికే 1,500కి పైగా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ ప్రక్రియ సాగుతోంది. త్వరలోనే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో తదుపరి దశల నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి. అంతేకాకుండా 2,000 నుంచి 3,000 పోస్టులతో రెండో డీఎస్సీ నోటిఫికేషన్ కూడా సిద్ధమవుతోంది. గ్రూప్-1, గ్రూప్-2, ఏఈ, ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులకు వరుస నోటిఫికేషన్లు ఇస్తుంటే నిరుద్యోగులు సంతోషంగా సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు.

జగన్ ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులు ఎదురుచూసిన ఒక్క డీఎస్సీ, గ్రూప్-1, ఎస్ఐ, కానిస్టేబుల్, ఏఈ లేదా ప్రొఫెసర్ పోస్టులను జగన్ భర్తీ చేయలేదని ధ్వజమెత్తారు. కేవలం తమ రాజకీయ స్వార్థం కోసమే గ్రామ,వార్డు సచివాలయాలను సృష్టించారే తప్ప ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి శ్రమించిన యువతను నట్టేట ముంచారని, అందుకే 2024 ఎన్నికల్లో యువత వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసిందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప వ్యవధిలోనే 16 వేలకు పైగా డీఎస్సీ పోస్టులు, గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన 6,100కి పైగా కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు వారి స్టైఫండ్‌ను కూడా పెంచిందని తెలిపారు. ఉద్యోగాలు సాధిస్తూ యువత ఆనందంగా ఉంటే వారి మనసుల్లో విషాన్ని నింపే కుట్రలు మానుకోవాలని, నిజంగా చేతనైతే ఆధారాలతో కోర్టులకు లేదా బహిరంగ చర్చకు రావాలని వేపాడ సవాల్ విసిరారు.

### ఉపాధ్యాయుల కష్టాన్ని అవమానించొద్దు

డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయుల కష్టాన్ని, వారి మేధస్సును, వారి తల్లిదండ్రుల త్యాగాలను అవమానించేలా వైసీపీ ప్రవర్తించడం హేయమైన చర్య అని ఎమ్మెల్సీ వేపాడ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో తమ ఓటమికి ఉపాధ్యాయులే కారణమనే కక్షతోనే వైసీపీ నేతలు కొత్తగా నియమితులైన టీచర్లపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉపాధ్యాయులను అత్యంత దారుణంగా కించపరిచారని గుర్తుచేశారు. టీచర్లను ఎన్నికల విధులకు దూరం పెట్టేలా కుట్రలు చేశారు. మంత్రులతో 'గురువు కంటే గూగుల్ మిన్న' అని మాట్లాడించి విద్యా వ్యవస్థను అవమానించారు. మద్యం షాపుల ముందు టీచర్లను నిలబెట్టి కాపలా కాయించారు. జీతాల కోసం అడిగితే అప్పటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఏదో ఒక తేదీన 11, 12, 13నో జీతాలు ఇస్తున్నాం కదా' అంటూ ఎగతాళిగా మాట్లాడారు. అంతటి దుర్మార్గమైన చరిత్ర వైసీపీదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నెలా ఒకటో తేదీనే ఉపాధ్యాయులకు జీతాలు అందిస్తూ, గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన బకాయిలన్నింటినీ విడుదల చేస్తోందని స్పష్టం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఏ పాఠశాలకు వెళ్లినా ప్రధానోపాధ్యాయుల ఎదురు కుర్చీలోనే కూర్చుని వారికి అత్యున్నత గౌరవాన్ని ఇస్తున్నారు.

అంతేకాకుండా నాణ్యమైన విద్యను అందించేందుకు మన ఉపాధ్యాయులను సింగపూర్, నెదర్లాండ్స్ వంటి అభివృద్ధి చెందిన దేశాలకు పంపి అక్కడి ఆధునిక విద్యా విధానాలపై ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారని పేర్కొన్నారు. డీఎస్సీ నియామకాల్లో ఏదైనా తప్పు జరిగిందని భావిస్తే ఆధారాలతో బహిరంగ చర్చకు రండి, లేదా అధికారులను కలిసి వివరాలు తెలుసుకోండి. అంతేష్యు మైకులు పట్టుకుని బురదజల్లే రాజకీయాలు చేస్తే ఉన్న 11 సీట్లు కూడా మిగలవు, సింగిల్ డిజిట్‌కు పడిపోతారు. ఇకనైనా తప్పుడు ఆరోపణలు మానుకుని, నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించే సద్బుద్ధిని జగన్‌కు ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నానని వేపాడ చిరంజీవి స్పష్టం చేశారు.

# గిరిజనం ఆరోగ్యానికి మరింత భరోసా

- జన్యుపర రక్త వ్యాధులు ముందస్తుగానే గుర్తింపు
- తలసేమియా, సికిల్‌సెల్ కోసం విశాఖ కేజీహెచ్‌లో ప్రత్యేక ల్యాబ్
- 3 నెలల్లో 121 పరీక్షలు, 94 మందిలో సమస్యల గుర్తింపు
- పరీక్షలు, చికిత్స ఉచితం.. దీర్ఘకాలిక వైద్య పర్యవేక్షణ
- మంత్రి సత్యకుమార్ ప్రత్యేక దృష్టితో సత్ఫలితాలు

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో గిరిజనుల ఆరోగ్యానికి మరింత భరోసా పెరిగింది. గిరిజన ప్రాంతాల్లో తలసేమియా, సికిల్‌సెల్ వంటి జన్యుపరమైన రక్త రుగ్మతలను ముందస్తుగా గుర్తించి, సకాలంలో వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రంలో తొలిసారిగా విశాఖలోని కేజీహెచ్‌లో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ కంపిటెన్స్ (సీఓసీ) ల్యాబ్ ద్వారా మంచి ఫలితాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది మేలో ప్రారంభమైన ఈ కేంద్రం ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ప్రాంతీయ నిర్ధారణ కేంద్రంగా సేవలందిస్తోంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టితో గిరిజన ప్రాంతాల ప్రజలకు అధునాతన వైద్య సేవలను చేరువ చేస్తున్నారు. ఈ క్రమంలో కేజీహెచ్ లో ఉన్న కేంద్రంలో ఇటీవల వరకు 121 రక్త నమూనాలను పరీక్షించగా, 94 నమూనాల్లో జన్యుపరమైన హీమోగ్లోబిన్ వైవిధ్యాలు లేదా క్యారియర్ స్థితులు గుర్తించారు. పరీక్షలు, జన్యు సలహాలు, క్లినికల్ మేనేజ్‌మెంట్ సేవలను ఉచితంగా అందిస్తున్నారు.

### 94 మందిలో జన్యు వైవిధ్యాలు

పరీక్షల్లో 33 మందిలో సికిల్‌సెల్ ట్రైట్ (హెచ్‌బీఏఎస్) క్యారియర్ స్థితి, 23 మందిలో హోమోజైగస్ సికిల్‌సెల్ వ్యాధి (హెచ్‌బీఎస్ఎస్) గుర్తించారు. మరో 10 మందిలో తలసేమియా ట్రైట్, ఆరుగురిలో తలసేమియా మేజర్, మరో ఆరుగురిలో సికిల్‌సెల్-తలసేమియా కలయిక ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇద్దరిలో హెచ్‌బీడీ, హెచ్‌బీసీ, హెచ్‌బీఈ వంటి అరుదైన హీమోగ్లోబిన్ వైవిధ్యాలు బయటపడ్డాయి. మొత్తంగా పరీక్షించిన 121 నమూనాల్లో 94 అంటే 77.7 శాతం నమూనాల్లో జన్యుపరమైన హీమోగ్లోబిన్ వైవిధ్యాలు లేదా క్యారియర్ స్థితులు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.

### అధునాతన పరీక్షలతో నిర్ధారణ

వ్యాధి నిర్ధారణ కోసం కేంద్రంలో హెచ్‌పీఎల్‌సీ, క్యాపిల్లరీ ఎలక్ట్రోఫోరెసిస్, వేరియంట్ న్యూబార్న్ స్క్రీనింగ్ వంటి ప్రత్యేక పరీక్షా విధానాలను వినియోగిస్తున్నారు. ఇప్పటివరకు హెచ్‌పీఎల్‌సీ ద్వారా 70 నమూనాలు, క్యాపిల్లరీ ఎలక్ట్రోఫోరెసిస్ ద్వారా 49 నమూనాలు, వేరియంట్ న్యూబార్న్ స్క్రీనింగ్ ద్వారా రెండు నమూనాలను పరీక్షించారు.

### నాలుగు జిల్లాలకు ప్రాంతీయ కేంద్రం

కేజీహెచ్ సీఓసీ ల్యాబ్ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ప్రాంతీయ నిర్ధారణ కేంద్రంగా సేవలందిస్తోంది. కేజీహెచ్‌తో పాటు ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రత్యేక గిరిజన ఆరోగ్య కేంద్రాల నుంచి రక్త నమూనాలు ఇక్కడికి వస్తున్నాయి. జాతీయ సికిల్‌సెల్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫీల్డ్ కేంద్రాలు, పరిధి వైద్య కేంద్రాల నుంచి సేకరించే స్క్రీనింగ్ నమూనాలను కూడా ఇక్కడ పరీక్షిస్తున్నారు.

### కోల్డ్‌చైన్‌తో నమూనాల తరలింపు

మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే నమూనాల నాణ్యత దెబ్బతినకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రక్త నమూనాలను ఈడీటీఏ ట్యూబుల్లో సేకరించి, అవసరమైన వివరాలతో పాటు భద్రపరుస్తున్నారు. ఫీల్డ్ కేంద్రాలు, జిల్లా ఆసుపత్రుల



నుంచి నమూనాలను 2 నుంచి 8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో కోల్డ్ బాక్సుల్లో తరలిస్తున్నారు. ల్యాబ్‌కు చేరిన తర్వాత రోగి వివరాలు, నమూనా పరిమాణం, ఉష్ణోగ్రత రికార్డులు, నమూనా నాణ్యతను పరిశీలించిన అనంతరమే పరీక్షలు నిర్వహిస్తున్నారు.

### పరీక్షతో పాటు చికిత్స

వ్యాధి నిర్ధారణతోనే సేవలు ముగియడం లేదు. కేజీహెచ్‌లోని వివిధ విభాగాల సమన్వయంతో రోగులకు చికిత్స, దీర్ఘకాలిక వైద్య పర్యవేక్షణ అందిస్తున్నారు. బాలల విభాగం సికిల్‌సెల్ వ్యాధి, తలసేమియా మేజర్‌తో బాధపడుతున్న చిన్నారులకు అవసరమైన వైద్య సేవలు అందిస్తోంది. అవసరాన్ని బట్టి ప్రత్యేక రక్త మార్పిడులు, హైడ్రాక్సీయూరియా, ఫోలిక్ యాసిడ్ వంటి చికిత్సలు, సంబంధిత టీకాలపై పర్యవేక్షణ చేస్తున్నారు. నివేదిక ప్రకారం జూన్‌లో ఆరు యాక్టివ్ కేసులను, జూలై-ఆగస్టులో ఇప్పటివరకు మూడు యాక్టివ్ కేసులను బాలల విభాగం నిర్వహించింది.

### పెద్దలకు, గర్భిణులకు ప్రత్యేక పర్యవేక్షణ

పెద్దల కోసం జనరల్ మెడిసిన్ విభాగం సికిల్‌సెల్, తలసేమియా రోగులను పర్యవేక్షిస్తోంది. నొప్పి సంక్షోభాలు, ఇతర సమస్యలు, కాలేయం-మూత్రపిండాల పనితీరు, దీర్ఘకాలిక మందుల ప్రభావం, రక్త మార్పిడులు వంటి అంశాలను పరిశీలిస్తూ వైద్య సలహాలు అందిస్తోంది. ప్రసూతి, స్త్రీ వైద్య విభాగం అధిక ప్రమాద గర్భిణులకు ముందస్తు స్క్రీనింగ్, క్యారియర్ దంపతులకు జన్యు సలహాలు, వంశపారంపర్య రక్తహీనతతో కూడిన గర్భధారణల నిర్వహణలో సేవలు అందిస్తోంది.

### రూ.2.85 కోట్లతో మౌలిక వసతులు

కేంద్రం ఏర్పాటుకు రూ.2.85 కోట్ల విలువైన పరికరాల మౌలిక వసతులు సమకూరాయి. పరికరాల నిర్వహణ కోసం రూ.16.93 లక్షలు వార్షిక నిర్వహణ ఒప్పందాల (ఏఎంసీ) కింద కేటాయించారు. రియాజెంట్లు, పరీక్షా కిట్ల కోసం రూ.45.54 లక్షలు కేజీహెచ్ సీఎఫ్ఎంఎస్ ఖాతాకు జమ చేసి వినియోగానికి కేటాయించారు. ఈ సహకారంతో కేంద్రంలో నిర్వహించే నిర్ధారణ పరీక్షలు, జన్యు సలహాలు, క్లినికల్ మేనేజ్‌మెంట్ సేవలను రోగులకు 100 శాతం ఉచితంగా అందిస్తున్నామని కేజీహెచ్ సూపరింటెండెంట్ ఇ. వాణి తెలిపారు.

### ముందస్తు గుర్తింపుతో ప్రయోజనం

తలసేమియా, సికిల్‌సెల్ వంటి వ్యాధులు వంశపారంపర్యంగా సంక్రమించే జన్యుపరమైన రక్త రుగ్మతలు కావడంతో ముందస్తు గుర్తింపు, సరైన వైద్య పర్యవేక్షణ, కుటుంబాలకు జన్యు సలహాలు కీలకంగా ఉంటాయి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోనే స్క్రీనింగ్ పెంచి, నమూనాలను కేజీహెచ్ వంటి ప్రత్యేక కేంద్రాల్లో పరీక్షించడం ద్వారా వ్యాధిని తొలిదశలో గుర్తించే అవకాశం పెరుగుతుంది. బాధితులకు సకాలంలో వైద్యం అందించడంతో పాటు, భవిష్యత్ తరాలకు వ్యాధి ప్రభావాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రజలకు అధునాతన పరీక్షలు, వైద్య సేవలు ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.

## 41వ రోజూ విజయవంతంగా

# 'ఇంటింటికీ తెలుగుదేశం'

- 1,51,227ఇళ్లను సందర్శించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు
- మొత్తంగా 1.02 కోట్ల ఇళ్లకు చేరుకున్న కార్యక్రమం



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత దగ్గరగా చేర్చడం, ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందనను నేరుగా తెలుసుకోవడం లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం - 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 41వ రోజు శనివారం కూడా రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది. 41 వరోజు రాష్ట్రవ్యాప్తంగా 1,51,227 ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 1.02 కోట్ల ఇళ్లు సందర్శించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రతి కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలుస్తూ, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరిస్తున్నారు. రైతులు, మహిళలు, యువత, పేదలు, మధ్యతరగతి వర్గాలకు అందుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను తెలియజేస్తున్నారు. అదే సమయంలో ప్రజల సమస్యలు, అభిప్రాయాలను నేరుగా సేకరించి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటంతో ఈ కార్యక్రమం మరింత ఉత్సాహంగా, ప్రజా భాగస్వామ్యంతో విస్తృతంగా కొనసాగుతోంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు సాధారణ ప్రజలు కూడా పెద్ద ఎత్తున భాగస్వామ్యం వహిస్తున్నారు.

# గ్రామీణ ప్రజలకు పూర్తిస్థాయి తాగునీటి భద్రత

- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు
- తాగు నీటి వ్యవస్థల బలోపేతంపై దృష్టి
- రాష్ట్రవ్యాప్తంగా యుద్ధప్రాతిపదికన ఫిల్టర్ బెడ్ల పునరుద్ధరణ పనులు
- ఇప్పటికే రూ. 26,000 కోట్లతో జేజేఎం-అమరజీవి జలధారల పనులు
- గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ తాగు నీటి పథకాలు
- సమస్య తీవ్రత, స్థానిక అవసరాల ఆధారంగా నేడు పనులకు ప్రాధాన్యత
- ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో వేగవంతంగా అమలవుతున్న పునరుద్ధరణ చర్యలు



అమరావతి (చైతన్యరథం): గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ విస్తృత స్థాయి కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ తాగునీటి పథకాల పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. ఇందు కోసం ప్రత్యేకంగా రూ.35 కోట్ల నిధులు కేటాయించి, దాదాపు 370 గ్రామాల పరిధిలోని సమగ్ర రక్షిత మంచినీటి పథకాల్లో పాడైన 340 ఫిల్టర్ బెడ్లు పునరుద్ధరించారు. తద్వారా సుమారు 25 లక్షల మందికి నాణ్యమైన తాగునీటి సరఫరా చేస్తున్నారు. జల్ జీవన్ మిషన్ 2.0 మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ నిధులతో గ్రామీణ తాగునీటి వ్యవస్థల నిర్వహణ, సంరక్షణ చర్యలు చేపడుతున్నారు.

### గ్రామీణ తాగునీటి వ్యవస్థ బలోపేతం దిశగా..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి వ్యవస్థలను బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ పవన్ కళ్యాణ్ ప్రణాళికలు ముందుకు తీసుకువెళుతున్నారు. జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధారల ద్వారా దాదాపు రూ.26,000 కోట్ల విలువైన పనులు చేపడుతున్నారు. చిత్తూరు,ప్రకాశం, పల్నాడు, ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో రూ.7,910కోట్లతో చేపట్టిన మెగావాటర్ గ్రిడ్ పథకాలద్వారా వచ్చే 30 ఏళ్లలో 1.21 కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలు తీర్చనున్నారు. మరో పది మల్టీవిలేజ్ స్కీం పథకాలకు రూ.9,355 కోట్లు మంజూరు చేశారు. అత్యంత తీవ్ర నీటి ఎద్దడి కలిగిన 3 వేల గ్రామాలను గుర్తించి, రూ.1,814 కోట్లతో సింగిల్ విలేజ్ వాటర్ స్కీంల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.వీటితోపాటు గత ప్రభుత్వం అరకొర పనులుచేసి వదిలివెళ్లిన పులివెందుల, డోన్, ఉద్దానం, తదితర తాగునీటి పథకాల పనులు పూర్తి చేస్తున్నారు. వీటితోపాటు పవన్‌కళ్యాణ్ చొరవతో 7,439 గ్రామీణ తాగునీటి పనుల క్రమబద్ధీకరణ, విస్తరణ నిమిత్తం రూ.4,054 కోట్ల కేటాయింపులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

పవన్ కళ్యాణ్ గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం బాధ్యతలు చేపట్టిన క్షణం నుంచి ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు చేరాలన్న లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారు. గ్రామాల్లో ఫిల్టర్ బెడ్ల సమస్యలు ఉన్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో గ్రామీణ తాగునీటి పథకాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో ఫిల్టర్ బెడ్లు దెబ్బతిని, నీటి నాణ్యత తగ్గిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో రంగు మారిన నీరు సరఫరా కావడం, శుద్ధి వ్యవస్థలు సక్రమంగా పని చేయకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ప్రభావం చూపాయి. గ్రామాల్లో సైతం ప్రజలు తాగునీటి అవసరాలు తీర్చుకునేందుకు డబ్బు వెచ్చించాల్సి వచ్చేది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకు ని పవన్ కళ్యాణ్ గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థల సమగ్ర పరిశీలనకు ఆదేశాలు జారీ చేశారు. సమస్య తీవ్రత, స్థానిక అవసరాలు, ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల ఆధారంగా ప్రాధాన్యత క్రమంలో పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఉప ముఖ్యమంత్రి ఆదేశాలనుసారం ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులు రాష్ట్రవ్యాప్తంగా యుద్ధప్రాతిపదికన ఫిల్టర్ బెడ్ల పునరుద్ధరణ, మరమ్మతులు చేపట్టారు. ఫిల్టర్ బెడ్లు పూర్తిగా దెబ్బతిని, రంగు మారిన నీరు సరఫరా అవుతున్న గ్రామాలను గుర్తించి ఈ పునరుద్ధరణ ప్రక్రియను చేపట్టారు. నీటి శుద్ధి వ్యవస్థలో ఫిల్టర్ బెడ్లు అత్యంత కీలకమైన భాగం. నీటిలో సూక్ష్మ మలినాల తొలగింపునకు ఉపయోగపడతాయి. నాణ్యమైన తాగునీటి సరఫరాకు ఫిల్టర్ బెడ్ల సమర్థ నిర్వహణ అవసరమన్న అంశాన్ని గుర్తించి పవన్ కళ్యాణ్ ఈ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్తున్నారు.

### గుడివాడ సమస్యకు తక్షణ పరిష్కారం

కృష్ణా జిల్లా, కంకిపాడు వేదికగా పల్లెపండుగ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు పవన్ కళ్యాణ్ వెళ్లిన సందర్భంలో ఆ వేదికపైన గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము మాట్లాడుతూ తమ నియోజకవర్గ గ్రామీణ ప్రాంతంలో ప్రజలు తాగునీటి సరఫరాలో నాణ్యతా లోపాల కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులు వివరించారు. ఈ అంశంపై తక్షణం స్పందించిన ఉప ముఖ్యమంత్రి ఆ నియోజకవర్గంలో తాగునీటి నాణ్యతపై క్షేత్రస్థాయి సర్వేకు ఆదేశాలు ఇచ్చారు. 44 గ్రామాల తాగునీటి అవసరాలు తీర్చే 40ఫిల్టర్ బెడ్లు దెబ్బతిన్నట్లు గుర్తించి, రూ.3.80 కోట్లతో వాటి పునరుద్ధరణ ప్రక్రియ తక్షణం పూర్తి చేశారు. అంతేకాదు వలివర్తిపాడు, మల్లాయపాలెం గ్రామాల్లో జరుగుతున్న నీటి శుద్ధి పనులను స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. విజయనగరం జిల్లా గొర్ల గ్రామంలో అతిసారం ప్రబలినప్పుడు ఆ ప్రాంత పర్యటనలో భాగంగా తాగునీటి సరఫరాలో లోపాలను గుర్తించి, తక్షణ మరమ్మతులకు ఆదేశాలు ఇచ్చారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికీ రోజుకు 55 లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జల్ జీవన్ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా, ప్రతి గ్రామానికీ సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు అధికారులకు పవన్ కళ్యాణ్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# జర్నలిస్టుల ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం

- 2025 ఉత్తమ జర్నలిస్టు అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం
- 12 విభాగాల్లో పురస్కారాలు
- రూ.2 లక్షల నుంచి రూ.1 లక్ష వరకు నగదు పురస్కారాలు
- దరఖాస్తులకు తుది గడువు సెప్టెంబరు 28

విజయవాడ (చైతన్యరథం): జర్నలిజం రంగంలో విశేష సేవలందిస్తూ, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పాత్రికేయులను ప్రోత్సహించి, వారి సేవలను గుర్తించి గౌరవించేందుకు 2025 సంవత్సరానికి 12 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అవార్డులకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఆయా విభాగాలకు చెందిన జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హులైన జర్నలిస్టులు తమ దరఖాస్తులను 2026 సెప్టెంబరు 28వ తేదీ సాయంత్రం 5.00 గంటల్లోగా కింది చిరునామాకు పంపించాలని ఆయన సూచించారు.

డైరెక్టర్, సమాచార పౌరసంబంధాల శాఖ,
2వ అంతస్తు, ఎన్టీఆర్ పరిపాలన భవనం,
పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్,
విజయవాడ – 520013.

కమిటీ విచక్షణాధికారంతో ఎంపిక చేసే పురస్కారాలు

మూడు పురస్కారాలకు జర్నలిస్టుల నుంచి ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించకుండా, ఎంపిక కమిటీ తన విచక్షణాధికారంతో పురస్కార గ్రహీతలను ఎంపిక చేస్తుంది.

1. వి.ఆర్. నార్ల జీవిత సాఫల్య పురస్కారం
2. కొక్కు అహోబలరావు ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు
3. మద్దూరి అన్నపూర్ణయ్య పేరిట రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా వార్తాపత్రికల సంపాదకులకు అందించే అవార్డు

దరఖాస్తుల ఆధారంగా కమిటీ ఎంపిక చేసే అవార్డులు

### 1. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డు

*నగదు పురస్కారం:* రూ.2 లక్షలు

*అర్హతలు:*

జర్నలిజం వృత్తిలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పూర్తికాలపు జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న పేరొందిన తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్ కోసం ఆంధ్రప్రదేశ్‌లో లేదా రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న జర్నలిస్టులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

### 2. ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డులు

గ్రామీణ జర్నలిజంలో విశేష ప్రతిభ కనబరిచిన ముగ్గురు జర్నలిస్టులకు ప్రముఖ పాత్రికేయుల పేర్లతో మూడు అవార్డులు అందజేస్తారు.

– ఖాసా సుబ్బారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు

– ముట్నూరి కృష్ణారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు

– మద్దుకూరి చంద్రశేఖరరావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు

ఒక్కో అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష

*అర్హతలు:* ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగిన పాత్రికేయులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గ్రామీణ రిపోర్టింగ్‌లో విశేష అనుభవం గడించిన మాజీ జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

### 3. సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డు

*నగదు పురస్కారం:* రూ.1 లక్ష

*అర్హతలు:* రాష్ట్రంలో వెలువడే తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్‌లో పనిచేస్తున్న మహిళా రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

### 4. ఉత్తమ కార్టూనిస్టు అవార్డు

*నగదు పురస్కారం:* రూ.1 లక్ష

*అర్హతలు:* ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో పనిచేస్తున్న కార్టూనిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.

### 5. అబుల్ కలాం ఆజాద్ ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డు

*నగదు పురస్కారం:* రూ.1 లక్ష

*అర్హతలు:* ఉర్దూ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేస్తూ కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉర్దూ జర్నలిజానికి అందించిన సేవలు, గ్రామీణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై చేసిన రిపోర్టింగ్, మొత్తం వృత్తిపరమైన పనితీరును ప్రామాణికంగా తీసుకుని అవార్డు గ్రహీతను ఎంపిక చేస్తారు.

### 6. ఉత్తమ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అవార్డు

*నగదు పురస్కారం:* రూ.1 లక్ష

*అర్హతలు:* కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రసారమయ్యే ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. దూరదర్శన్, రేడియోలో పనిచేస్తున్న జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

### 7. ఉత్తమ వీడియో జర్నలిస్టు అవార్డు

*నగదు పురస్కారం:* రూ.1 లక్ష

*అర్హతలు:* కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లలో పనిచేస్తున్న వీడియో జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు.

### దరఖాస్తు విధానం - ముఖ్య నిబంధనలు

జర్నలిస్టులు తాము పనిచేస్తున్న సంస్థ, ఉద్యోగ వివరాలు, తమ అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలతో వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తుతో పాటు కనీసం 5 వ్యాసాలు, వార్తా కథనాలు, ఫోటోలు, కార్టూన్లు లేదా వీడియో క్లిప్పింగ్స్ జతచేయాలి. అవి 2025 క్యాలెండర్ సంవత్సరంలో (01-01-2025 నుంచి 31-12-2025 వరకు) ప్రచురితమైనవి/ప్రసారమైనవి అయి ఉండాలి.

వ్యాసాలు, వార్తా కథనాలు, తదితర ఆర్టికల్స్‌ను ఫొటోకాపీల రూపంలో కూడా దాఖలు చేయవచ్చు.

అవార్డు గ్రహీతల ఎంపికకు సంబంధించి ఎంపిక కమిటీదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు అనుమతించబడవు.

ఏదైనా విభాగంలో తగిన సంఖ్యలో లేదా తగిన ప్రమాణాలతో దరఖాస్తులు అందలేదని కమిటీ భావించినట్లయితే, సంబంధిత అవార్డును ప్రకటించకుండా నిలిపివేసే అధికారం ఎంపిక కమిటీకి ఉంటుంది.

ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలోని మీడియా రిలేషన్స్ వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చు: (https://mediarelations.ap.gov.in/media)

2 ఏళ్ల నమ్మకం
అభివృద్ధి, సంక్షేమం

## ప్రజల మధ్య నుంచి

# ప్రపంచ పెట్టుబడి వేదికల వరకు

### ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం నారా లోకేష్ రెండేళ్ల నిరంతర కృషి





2024 జూన్ 12న మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నారా లోకేష్‌కు అప్పగించినవి సాధారణ శాఖలు కావు. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే విద్య, సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ వంటి కీలక బాధ్యతలను ఆయన స్వీకరించారు. ఒకవైపు ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి. మరోవైపు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. రాష్ట్రానికి దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించాలి. ప్రభుత్వ సేవలను సాంకేతికత సహాయంతో ప్రజలకు మరింత చేరువ చేయాలి. ప్రజల నుంచి వచ్చే సమస్యలను నేరుగా విని పరిష్కారం చూపాలి. ఈ లక్ష్యాలతో ప్రారంభమైన నారా లోకేష్ ప్రయాణం రెండేళ్లుగా నిరంతరంగా కొనసాగుతోంది. ఆయన పనితీరు ఒక శాఖకో, ఒక ప్రాంతానికో పరిమితం కాలేదు. పాఠశాల విద్య నుంచి ప్రపంచ స్థాయి సాంకేతిక సంస్థల వరకు, ప్రజా దర్బార్ నుంచి అంతర్జాతీయ పెట్టుబడి సమావేశాల వరకు విస్తరించింది.

### ప్రజల సమస్యలు వినేందుకు ప్రజా దర్బార్

అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే నారా లోకేష్ ప్రజా దర్బార్ ప్రారంభించారు. ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరగకుండా, బాధ్యతలో ఉన్న నాయకుడినే నేరుగా కలుసుకునే అవకాశంకల్పించడందీని ప్రధానఉద్దేశం. మంగళగిరితోపాటు రాష్ట్రంలోని వివిధప్రాంతాల నుంచివచ్చిన ప్రజలు భూములు, ఉద్యోగాలు, వైద్యం, విద్య, పెన్షన్లు, కుటుంబ సమస్యలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వినతులు స్వీకరించడమే కాకుండా, వాటిని సంబంధితశాఖలకు పంపించి పరిష్కార పురోగతిని పర్యవేక్షించే విధానాన్ని కొనసాగించారు. ప్రజా దర్బార్ ఒక్కరోజు కార్యక్రమంగా ముగియలేదు. రాష్ట్ర పర్యటనలకు వెళ్లినసందర్భాల్లో కూడా స్థానికప్రజలను కలుసుకునివారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి నేరుగా సమాచారం పొందడం పరిపాలనకు ఎంతో అవసరమని ఆయన పని విధానం తెలియజేసింది.

### మెగా డీఎస్సీతో వేలాది కుటుంబాల్లో వెలుగు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే ముందుగా ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలి. ఈ అవసరాన్ని గుర్తించిన ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహించింది. నోటిఫికేషన్ విడుదల, పరీక్షల నిర్వహణ, ఫలితాలు, ఎంపిక, నియామకాల వరకు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంలో విద్యా శాఖ ప్రత్యేక శ్రద్ధ చూపింది. దీంతో ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన ఉపాధ్యాయులు అందుబాటులోకి రాగా మరోవైపు వేలాది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయి.

### పునాది విద్యపై ప్రత్యేక దృష్టి

విద్య అంటే పరీక్షల్లో మార్కులు సాధించడం మాత్రమే కాదని నారా లోకేష్ పలుమార్లు స్పష్టం చేశారు. చిన్న వయసులోనే విద్యార్థులకు చదవడం, రాయడం,గణితంపై అవగాహన కలిగించడం అత్యంత అవసరమని విద్యాశాఖ ప్రాధాన్యం ఇచ్చింది. పునాది అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం, ఉపాధ్యాయుల శిక్షణ, విద్యార్థుల అభ్యసన స్థాయి అంచనా, సాంకేతికత ఆధారిత మూల్యాంకనం వంటి అంశాలపై దృష్టి పెట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు కూడా నాణ్యమైన విద్యను పొందాలన్న లక్ష్యంతో సంస్కరణలు చేపట్టారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, అతడి బలహీనతలను అధిగమించేందుకు అవసరమైన సహాయం అందించాలన్న ఆలోచన విద్యా సంస్కరణల్లో కనిపించింది.

### పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం

పిల్లల చదువు ఉపాధ్యాయుల బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు కూడా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రభుత్వం భావించింది. ఈ లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు నిర్వహించారు. వీటిద్వారా విద్యార్థుల హాజరు, చదువు, ప్రవర్తన, ఆరోగ్యం, ప్రతిభ, పాఠశాల అవసరాలపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడే అవకాశం లభించింది. పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజలు, దాతలను కూడా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములను చేసే ప్రయత్నం జరిగింది.

### యువత నైపుణ్యాలను ఉపాధితో అనుసంధానించే ప్రయత్నం

రాష్ట్రంలో చదువుకున్న యువత ఎంతోమంది ఉన్నప్పటికీ, వారి నైపుణ్యాలు పరిశ్రమల అవసరాలకు సరిపోకపోవడం పెద్ద సమస్యగా ఉంది. ఏ ప్రాంతంలో ఏ నైపుణ్యం కలిగిన యువత ఉన్నారు? వారికి ఎలాంటి శిక్షణ అవసరం? పరిశ్రమలు ఎలాంటి ఉద్యోగాలను కల్పించగలవు? అనే వివరాలను తెలుసుకోవడానికి స్కిల్ సెన్సస్‌పై దృష్టి పెట్టారు. యువత విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవం, ఉపాధి ఆసక్తులను నమోదు చేసి పరిశ్రమల అవసరాలతో అనుసంధానించాలన్నది దీని ప్రధాన ఉద్దేశం. అవసరమైన చోట ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేయాలనే ప్రణాళిక రూపొందించారు.

### సాంకేతికతతో ప్రజలకు చేరువైన ప్రభుత్వ సేవలు

సాంకేతికత ప్రజల జీవితాలను సులభతరం చేయాలి. ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లకుండా, మధ్యవర్తుల అవసరం లేకుండా, మొబైల్ ద్వారా సేవలు పొందగలిగితేనే డిజిటల్ పరిపాలనకు అర్థం ఉంటుంది. ఈ దిశగా వాట్సాప్ ఆధారిత 'మనమిత్ర' సేవలను విస్తరించారు. వివిధశాఖలకు సంబంధించిన ధ్రువపత్రాలు, చెల్లింపులు, దరఖాస్తులు, సమాచారం వంటి అనేక ప్రభుత్వ సేవలను ప్రజలు తమ మొబైల్ ద్వారానే పొందే విధానాన్ని అభివృద్ధి చేశారు. కార్యాలయాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితిని తగ్గించడం, ప్రయాణ ఖర్చును ఆదా చేయడం, సేవల్లో పారదర్శకత పెంచడం ఈ విధానం ప్రధాన ప్రయోజనాలు. సాంకేతికతను ప్రదర్శన కోసం కాకుండా సామాన్యుడి సమయం, డబ్బు, శ్రమను ఆదా చేయడానికి వినియోగించడం నారా లోకేష్ పని విధానంలో కనిపించిన ముఖ్యమైన మార్పు.

### పెట్టుబడుల కోసం నిరంతర ప్రయత్నం

యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు రావాలంటే రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు, ఐటీ సంస్థలు, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్లు, పరిశోధనా కేంద్రాలు ఏర్పడాలి. ఇందుకోసం నారా లోకేష్ దేశీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి, విజయవాడలతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా ఐటీ, ఎలక్ట్రానిక్స్, తయారీ రంగాల పెట్టుబడులను తీసుకురావాలన్న లక్ష్యంతో ప్రయత్నాలు జరిగాయి.

### విశాఖను డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మార్చే దిశగా

విశాఖపట్నాన్ని దేశంలోని ప్రముఖ ఐటీ, డేటా సెంటర్ నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రముఖ సాంకేతిక సంస్థలు, డేటా సెంటర్ కంపెనీలు, క్లౌడ్ సేవల సంస్థలను విశాఖకు తీసుకురావడానికి ప్రయత్నాలు జరిగాయి. విశాఖకు ఉన్న భౌగోళిక స్థానం, సముద్ర కేబుల్ కనెక్టివిటీ అవకాశాలు, నైపుణ్యవంతమైన యువతను ఉపయోగించుకుని నగరాన్ని డిజిటల్ ఎకానమీ కేంద్రంగా మార్చాలన్న దిశలో నారా లోకేష్ కార్యాచరణ కొనసాగింది.

### అమరావతికి క్వాంటం భవిష్యత్తు

ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న క్వాంటం కంప్యూటింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక స్థానం కల్పించాలన్న లక్ష్యంతో అమరావతి క్వాంటం వ్యాలీ ఆలోచనను ముందుకు తీసుకొచ్చారు. క్వాంటం కంప్యూటింగ్ అనేది కేవలం ఒక అధునాతన కంప్యూటర్ ఏర్పాటు చేయడం కాదు. పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, విద్యార్థులు, శాస్త్రవేత్తలు, స్టార్టప్‌లు, ప్రపంచస్థాయి సాంకేతిక సంస్థలు కలిసి పనిచేసే వాతావరణాన్ని సృష్టించడం దీని ప్రధాన ఉద్దేశం. అమరావతిని పరిపాలనా రాజధానిగా మాత్రమే కాకుండా జ్ఞానం, పరిశోధన, ఆవిష్కరణలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి క్వాంటం వ్యాలీ ప్రతీకగా నిలుస్తోంది.

### ప్రతి జిల్లాలో స్టార్టప్ అవకాశాలు

స్టార్టప్‌లు కొన్ని పెద్ద నగరాలకు మాత్రమే పరిమితం కాకూడదని, జిల్లాల్లోని యువతకు కూడా తమ ఆలోచనలను వ్యాపారాలుగా మార్చుకునే అవకాశాలు లభించాలని లోకేష్ భావించారు. ఈ లక్ష్యంతో ఇన్నోవేషన్ హబ్‌లు, కో-వర్కింగ్ కేంద్రాలు, మెంటరింగ్, పరిశ్రమల అనుసంధానం, పెట్టుబడి దారులతో పరిచయం వంటి కార్యక్రమాలను విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించారు. గ్రామీణ, చిన్న పట్టణాల యువత కూడా తమ ప్రాంతంలోనే కొత్త సంస్థలను ప్రారంభించే వాతావరణాన్ని కల్పించడం ఈ ప్రయత్నాల ప్రధాన ఉద్దేశం.

### ప్రాంతాల బలాలకు అనుగుణంగా అభివృద్ధి

రాష్ట్రంలోని అన్ని పెట్టుబడులు ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కాకుండా, ప్రతి ప్రాంతానికి అక్కడి ప్రత్యేకతలకు అనుగుణంగా పరిశ్రమలు రావాలన్న విధానాన్ని లోకేష్ ప్రోత్సహించారు. ఉత్తరాంధ్రలో ఐటీ, డేటా సెంటర్లు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, అమరావతిలో క్వాంటం టెక్నాలజీ, పరిశోధన సంస్థలు, రాయలసీమలో ఎలక్ట్రానిక్స్, తయారీ, పునరుత్పాదక ఇంధన రంగాలు, తీర ప్రాంతాల్లో రక్షణ, సముద్ర సాంకేతిక పరిశ్రమలకు అవకాశాలు కల్పించే దిశగా ప్రయత్నాలు జరిగాయి.

### నిరంతర సమీక్షతో ముందుకు సాగిన కార్యాచరణ

నారా లోకేష్ పని విధానంలో కనిపించే మరో ముఖ్యమైన అంశం నిరంతర సమీక్ష. ఒక కార్యక్రమాన్ని ప్రకటించిన తర్వాత అది ఎంతవరకు అమలైంది? ఎక్కడ ఆలస్యం జరుగుతోంది? అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి? ప్రజలకు ఫలితం ఎప్పుడు అందుతుంది? అనే అంశాలపై సమీక్షలు నిర్వహించారు. విద్యా శాఖలో ఉపాధ్యాయ నియామకాలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల అభ్యసన స్థాయి, మధ్యాహ్న భోజనం, తల్లిదండ్రుల భాగస్వామ్యంపై దృష్టి పెట్టారు. ఐటీ శాఖలో పెట్టుబడి ప్రతిపాదనలు, సంస్థలకు భూమి, అనుమతులు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను పర్యవేక్షించారు.

### యువగళంలో విన్న సమస్యలకు పాలనలో పరిష్కారం

యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రైతులు, యువత, మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,వ్యాపారులు, కార్మికులను కలుసుకున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరగా తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాతవాటికి పరిష్కార మార్గం చూపించారు.

**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు



జోన్ - 1 (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)
చైతన్యరథం

# అన్ని నియోజకవర్గాల్లోనూ కేవీకేలు : కేంద్ర మంత్రి రామ్మోహన్



ఇచ్ఛాపురం (చైతన్యరథం): ఇచ్ఛాపురం పట్టణంలో ఇండోర్ మైదానంతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో క్రీడా వికాస కేంద్రాల(కేవీకే)ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు పేర్కొన్నారు. ఇచ్ఛాపురంలో బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, రైల్వేస్టేషన్కు ఇరువైపులా ఆరయూబిల నిర్మాణానికి శుక్రవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ప్రభుత్వ విప్ డా. బెందాళం అశోక్, కూటమి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న సముద్రతీర భూములు 2 వేల ఎకరాల్లో పోర్టు నిర్మించి.. ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. ఇచ్ఛాపురం రైలు నిలయాన్ని అమృత్భారత్ పథకంలో ఆధునికీకరిస్తామన్నారు. కార్యక్రమంలో రైల్వే ఏడీఆర్ఎం రామారావు, డీసీఎం పవన్కుమార్, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం : మంత్రి కొండపల్లి




విజయనగరం (చైతన్యరథం): విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఎమ్మెల్యేలు అదితి విజయలక్ష్మి గజపతిరాజు, లోకం నాగమాధవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత తెలుగు తల్లి, భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... నేటి ప్రతి విద్యార్థి ప్రత్యేక వ్యక్తిత్వం, భిన్నమైన ఆసక్తులు, ప్రత్యేక సామర్థ్యాలు కలిగి ఉంటారని, వారి ప్రతిభను గుర్తించి సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 90 మంది ఉపాధ్యాయులను మంత్రి, కలెక్టర్, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించి, ప్రశంసాపత్రాలు అందించారు. విద్యా రంగానికి వారు అందిస్తున్న సేవలను కొనియాడారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం అభినందనీయం

**●గురువుల సేవలకు అవార్డులతో సంబంధం లేదు.. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడమే గొప్ప గుర్తింపు: ఎంపీ శ్రీభరత్**



విశాఖపట్నం (చైతన్యరథం): ఉపాధ్యాయుల సేవలను కేవలం అవార్డులతో కొలిచేది కాదని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ అన్నారు. ఒక విద్యార్థి జీవితాన్ని మార్చి, అతడిని సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా తీర్చిదిద్దగలగడమే ఉపాధ్యాయుడికి లభించే గొప్ప బహుమతి అని పేర్కొన్నారు.విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలోని వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్తో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 80 మందికి పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి శ్రీభరత్ మాట్లాడుతూ... తన జీవితంలో ఎంతోమంది గొప్ప ఉపాధ్యాయులు తనకు మార్గదర్శకులుగా నిలిచారని, టీచర్స్ డే సందర్భంగా అలాంటి గురువులందరినీ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు అవార్డులకు అతీతులని వారి సేవలు కొలమానం లేదన్నారు. తమ బాధ్యతకు మించి పనిచేస్తూ విద్యార్థుల కోసం అదనపు సమయం కేటాయించే ఉపాధ్యాయులను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం అభినందనీయమని ఎంపీ శ్రీభరత్ అన్నారు.

**విద్యార్థులకు మెంటర్లుగా ఉపాధ్యాయులు**

విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర మరింత పెరగాల్సిన అవసరం ఉందని శ్రీభరత్ తెలిపారు. ప్రతి ఫ్యాకల్టీ సభ్యుడికి 20 నుంచి 30 మంది విద్యార్థులను మెంటీలుగా కేటాయించి, తరగతి గదికి వెలుపల కూడా వారితో వ్యక్తిగతంగా మాట్లాడే విధానాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారు, ఏం చదువుతున్నారు, సంస్థలో ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు, వారికి ఎలాంటి సహాయం అవసరమో తెలుసుకుని మార్గనిర్దేశం చేయడం మెంటర్ బాధ్యతగా ఉండాలని అన్నారు. అయితే కొంతమంది ఉపాధ్యాయులు మాత్రమే ఈ బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తిస్తున్నారని, విద్యార్థులతో క్రమం తప్పకుండా సమావేశమవుతున్నారని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన సమయం కేటాయించడం కూడా ఉపాధ్యాయ బాధ్యతలో భాగమేనని తెలిపారు.

**గుర్తింపు రాకపోయినా మంచి ఉపాధ్యాయులుగా కొనసాగాలి**

మంచి పని చేస్తున్నప్పటికీ తగిన గుర్తింపు రాకపోవడం వల్ల చాలామంది ఉపాధ్యాయులు నిరుత్సాహానికి గురవుతున్నారని శ్రీభరత్ అన్నారు. అయితే బాహ్య గుర్తింపు, అవార్డులు, ప్రోత్సాహకాల కోసం ఎదురుచూడకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే తమ ధర్మమని భావించే ఉపాధ్యాయులే నిజమైన గురువులని పేర్కొన్నారు. "నాకు గుర్తింపు వచ్చినా, రాకపోయినా పిల్లలను బాగా చూసుకోవాలి, బాగా నేర్పించాలి, వారిని మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దాలి అనే ఆలోచనతో పనిచేసే ఉపాధ్యాయులకు మనశ్శాంతి ఎక్కువగా ఉంటుంది. అలాంటి గురువులే విద్యార్థుల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోతారు" అని అన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో 1,500 మంది విద్యార్థులు పెరిగారు**

గత ఏడాది విశాఖ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు 68,427 మంది విద్యార్థులు ఉండగా, ఈ ఏడాది ఆ సంఖ్య 69,947కు పెరిగిందన్నారు. అంటే సుమారు 1,500 మంది విద్యార్థులు పెరిగారని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎలా మారుతోంది, పదో తరగతిలో ఎంతమంది విద్యార్థులు ఉత్తీర్ణులవుతున్నారు, వివిధ తరగతుల్లో ఎంతమంది విద్యార్థులు పాఠశాలను విడిచిపెడుతున్నారు, ఎంతమంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోకి చేరుతున్నారనే వివరాలను పాఠశాల వారీగా విశ్లేషించాలని కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు.

**ఎంపీలాడ్స్ నిధులకు ప్రాధాన్యత**

'నాకు సంవత్సరానికి రూ.5 కోట్ల ఎంపీలాడ్స్ నిధులు వస్తాయి. అవసరాలతో పోలిస్తే అది ఎడారిలో ఒక బకెట్ నీటిలాంటిది. అందుకే ప్రతి చోట కొద్దికొద్దిగా ఖర్చు చేయడం కాకుండా, మానవ అభివృద్ధికి అత్యంత కీలకమైన విద్య, ఆరోగ్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకున్నాను" అని చెప్పారు. గత రెండేళ్లలో సుమారు రూ.10 కోట్ల ఎంపీలాడ్స్ నిధుల్లో దాదాపు రూ.9 కోట్లకు పైగా 41 ప్రాజెక్టులకు కేటాయించినట్లు తెలిపారు. వీటిలో సుమారు 35-36 ప్రాజెక్టులు విద్యారంగానికి, మరో 5-6 ప్రాజెక్టులు ఆరోగ్య రంగానికి సంబంధించినవని వివరించారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి వంటి కార్యక్రమాలకు ఈ నిధులను వినియోగిస్తున్నట్లు తెలిపారు.

# రైతుల పిల్లల ఉన్నత విద్యకు తక్కువ వడ్డీ రుణాలు ఇవ్వాలి

**● పేదల ఇళ్ల నిర్మాణానికి హౌసింగ్ రుణాలపై వడ్డీ తగ్గించాలి**

**● డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున**




విజయనగరం (చైతన్యరథం): జిల్లాలోని విద్యా, హౌసింగ్ రుణాలు తక్కువ వడ్డీకే మంజూరు చేయాలని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున కోరారు. శనివారం విజయవాడలోని ఆప్కాబ్ కేంద్ర కార్యాలయంలో ఎండీ రామకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. రైతు కుటుంబాల్లోని విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకుండా ఉన్నత విద్యను అభ్యసించడానికి వీలుగా తక్కువ వడ్డీకే విద్యా రుణాలు అందుబాటులోకి తీసుకురావాలని నాగార్జున కోరారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు సొంత ఇళ్లు నిర్మించుకునేందుకు తక్కువ వడ్డీతో హౌసింగ్ రుణాలు అందిస్తే వారికి ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని విజ్ఞప్తి చేశారు.

**బోర్డు సమావేశంలో చర్చిస్తాం**

కిమిడి నాగార్జున చేసిన తక్కువ వడ్డీకే విద్యా, హౌసింగ్ రుణాలు మంజూరు చెయ్యాలన్న విజ్ఞప్తిపై ఆప్కాబ్ ఎండీ రామకృష్ణ సానుకూలంగా స్పందించారు. ఈ అంశాలను ఆప్కాబ్ బోర్డు సమావేశంలో ప్రవేశపెట్టి, తగిన చర్యలు తీసుకునేలా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది

**●కొత్తవలస ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం**

**●ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం : ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి**



శృంగవరపుకోట/కొత్తవలస (చైతన్యరథం): సమాజ నిర్మాణంలో, భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర వెలలేనిదని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని కొత్తవలస ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే లలితకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తల్లిదండ్రులు జన్మనిస్తే, విద్యార్థులలోని ప్రతిభను వెలికితీసి ఉన్నత శిఖరాలకు చేర్చే శక్తి గురువులకే ఉంటుందని కొనియాడారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ఉత్తమ సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. విద్యాబోధనలో విశేష సేవలందిస్తున్న మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఈ వేదికపై శాలువాలు, జ్ఞాపికలతో ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్జున్నపాలెం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎంఈవోతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీలో కొత్తగా చేరిన వారు... క్రమశిక్షణతో పాటు మార్గదర్శకాలను పాటించాలి : మంత్రి కొండపల్లి



విజయనగరం (చైతన్యరథం): టీడీపీలో కొత్తగా చేరినవారు.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు పార్టీ క్రమశిక్షణతోపాటు మార్గదర్శకాలను పాటించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. శనివారం విజయనగరం మంత్రి క్యాంప్ కార్యాలయంలో కొండపల్లి సమక్షంలో బొండపల్లి మండలం మరువాడ, కొత్తవలస వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పని చేయాలని మంత్రి వారికి సూచించారు. పంచాయతీల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు. వైసీపీ నాయకులు కర్రోతు లక్ష్మీనారాయణమ్మ, కర్రోతు జనార్దనరావు, కర్రోతు మాధవరావు, 60 కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, బొండపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాపాక అచ్చం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# మహిళలను అవమానించే నాయకులను నిలదీయండి

**●గత వైసీపీ పాలనలో పదవులు అనుభవించారే గాని, అభివృద్ధిని**

**●పట్టించుకోలేదు పాలకొల్లులో 3.76 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): ప్రతి ఇంటికి వెలుగునిచ్చేది మహిళలేనని, వారి గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణంలో రూ.3.76 కోట్లతో పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా బ్రాడీపేట బైపాస్ రోడ్డు కొత్త కుళాయి చెరువు ప్రాంతంలో జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడారు. మహిళల సాధికారత, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తోందన్నారు. గొడ్డలి పార్టీ మహిళల పట్ల విష సంస్కృతికి పాల్పడుతుందని ఆ పార్టీ అధ్యక్షుడు జగన్, ఇతర నాయకులను అనుసరించేలా పాలకొల్లులో కొందరు వైసీపీ నాయకులు సోషల్ మీడియాను వేదికగా చేసుకుని మహిళల పట్ల అవహేళనాత్మక, అసభ్యకర పోస్టులు పెడుతూ మానసిక క్షోభకు గురిచేస్తున్నారని, మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమన్నారు. రాజకీయాల్లో చురుకుగా పనిచేసే మహిళలతో పాటు భర్తల రాజకీయాల్లో ఉండి భార్యలు కుటుంబానికి పరిమితమైన అటువంటివారిపై సైతం పోస్టులు పెడుతూ ఆత్మహత్యలు చేసుకునే విధంగా బాధిస్తున్నారన్నారు.

సమాజంలో మహిళల పట్ల ఇలాంటి నీచమైన వైఖరిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని, మహిళలను అవమానించే వైసీపీ నాయకులు పార్టీ కండువాలు వేసుకుని మీ వద్దకు ఎప్పుడు వచ్చినా నిలదీసి బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళల గౌరవం, ఆత్మగౌరవం కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, తాను నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి అహర్నిశలు పనిచేస్తూ సేవలు అందిస్తున్నానంటే నా భార్య సహకారమేనని మంత్రి నిమ్మల తెలిపారు.

మహిళల అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, వారి భద్రత, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమలో ఆదర్శంగా తీసుకు వెళ్లేందుకు ఈ రెండేళ్లలో అభివృద్ధి పనులకు 1300 కోట్లు నిధులు తీసుకువచ్చానని తెలిపారు. గత వైసీపీ పాలన ధ్వంసం విధ్వంసంతో సాగితే నేడు కూటమి ప్రభుత్వం వికాసం వైపు పరుగులు పెడుతుంది అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 70 నుంచి 90 శాతం పూర్తయిన టిడ్కో గృహాలకు వైసీపీ ఐదేళ్లలో ఒక రూపాయి ఖర్చు, తట్ట మట్టి పని చేయలేకపోయిందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 100 శాతం పూర్తిచేసిన గృహాలకు పార్టీ రంగులు వేసుకుని బ్యాంకులో లబ్ధిదారుల పేరున తాకట్టు పెట్టి అప్పు సొమ్మును దారి వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిదన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పాలకొల్లు వంద పడకల ప్రభుత్వాసుపత్రి నూతన భవనానికి రూ 12.60 కోట్లు నిధులు తీసుకువస్తే వైసీపీ ఐదేళ్లలోనూ పూర్తి చేయలేకపోయిందన్నారు.

**ఒకేరోజు రూ.3.76 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

పాలకొల్లు పట్టణంలో రూ.3.76 కోట్లతో పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపనలు చేశారు. మంచినీటి సరఫరా పైప్లైన్ నిర్మాణ పనులకు సంబంధించి 1. కోటి 20 లక్షలతో 30వ వార్డు, 10 వార్డు, 9 వార్డు, 1 వార్డుల్లో శంకుస్థాపనలు చేశారు. కోటి రూపాయలతో శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిత్య అన్నదాన భవనానికి శంకుస్థాపన చేశారు. రూ 50 లక్షలతో మున్సిపల్ కార్యాలయంలో పాత శిధిల భవన స్థానంలో కొత్త భవనం నిర్మాణానికి, పశువుల ఆసుపత్రి ప్రాంగణంలో రూ.6.20 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.40 లక్షలతో మంచినీటి సరఫరా వాటర్ వర్క్స్ లో, మరో 60 లక్షలతో బ్రాడీపేట బైపాస్ రోడ్డు కొత్త కుళాయి చెరువు వద్ద బ్యూటిఫిబ్యూటిఫికేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా వార్డుల్లో మంత్రి నిమ్మలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతిలిచ్చి పూల వర్షం కురిపించారు. కొందరు కృతజ్ఞతగా సాలు వాలు కప్పి సత్కరించి కూరగాయలకు అందజేశారు. మంత్రి నిమ్మల కూటమి శ్రేణులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాలకు మోటర్ సైకిల్పై పర్యటించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తిమ్మాపురంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

గోపాలపురం (చైతన్యరథం): ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో తిమ్మాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపన ద్వారా పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి టీడీపీ కార్యకర్తపై ఉందన్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన సేవలను, ప్రజలకు అందించిన స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు గుర్తు చేసే అవకాశం కలిగిందన్నారు.

# కొవ్వూరులో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం... పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు (చైతన్యరథం): ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొవ్వూరు పట్టణంలోని యువరాజ్ మాల్లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో, కొవ్వూరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో సేవలందిస్తున్న 84 మంది ఉపాధ్యాయులను కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువులకు సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మద్దిపట్ల శివరామకృష్ణ, కంఠమణి రామకృష్ణ, పిక్కి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలు ప్రతి ఇంటికి చేరవేయడమే కూటమి లక్ష్యం



వేమూరు (చైతన్యరథం): ప్రభుత్వ సేవలు ప్రతి ఇంటికి చేరవేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. శనివారం చుండూరు మండలంలో విజయవంతంగా నిర్వహించిన "మీకోసం" ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రజల నుంచి పెద్దఎత్తున ఆర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల సమస్యలు, ఫిర్యాదులు, వినతిపత్రాలను స్వయంగా స్వీకరించి ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, తాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాలు, వైద్యం, వ్యవసాయం తదితర అంశాలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే సమీక్ష నిర్వహించి, అర్హులైన ప్రతి సమస్యను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ... ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించి ప్రభుత్వ సేవలను ప్రతి ఇంటికి చేరవేయడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో, సకాలంలో సేవలు అందించేందుకు "మీకోసం" కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.


# నిస్వార్థంగా సంపూర్ణ స్థాయిలో సహకరించాలి : ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం): సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, నగర పౌరుల భాగస్వామ్యంతో నూతన శతాబ్దానికి నవ్య హేలాపురిని నిర్మించి, భావితరాలకు అందించేందుకు కంకణబద్ధులమై పనిచేస్తున్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు. నవ్య హేలాపురి రూపకల్పనకు నగర పౌరులు కూడా తమవంతు బాధ్యతగా, నిస్వార్థంగా సంపూర్ణ స్థాయిలో సహకారించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏలూరు మార్కెట్ యార్డు సమీపంలో ఉన్న రైల్వేగేటు స్థానే రైల్వేబ్రిడ్జి నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ సందర్భంగా ఆ ప్రాంతాన్ని శనివారం టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి రైల్వే అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. మ్యాప్‌ను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. ఇదేసమయంలో రైల్వే అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే బడేటి చంటి వారికి పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ... ఏలూరు నగరాన్ని ఆధునిక హంగులతో, భావితరాలకు ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దడంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో, ప్రణాళికాబద్ధమైన మౌలిక వసతులతో నగరాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని చెప్పారు. నగర నిర్మాణంలో పౌరులందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యులై సహకరించాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే చంటి,,, భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సుస్థిరమైన నగర ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించారు. 2029 నాటికి దేశంలో ఎక్కడా రైల్వే గేటులు ఉండకూడదనే కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఏలూరులో రైల్వే బ్రిడ్జిల నిర్మాణాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఈ నిర్మాణాల సమయంలో ఇళ్ళు కోల్పోయే వారికి ప్రభుత్వం తగిన నష్టపరిహారాన్ని అందించడం జరుగుతుందని భరోసానిచ్చిన ఎమ్మెల్యే బడేటి చంటి,,,, ఈ విషయంలో ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఏలూరు అర్బన్ తాహాశీల్దార్ రవీంద్రనాథ్, టీడీపీ నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, నాయకులు అమరావతి అశోక్, మంచెం మైబాబు, ఆర్అండ్‌బి, మున్సిపల్ కార్పొరేషన్, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి

**●రెండేళ్ల నమ్మకం... సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు వివరించిన ప్రజాప్రతినిధి**



ఎచ్చెర్ల (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం మండలం



హెడ్ క్వార్టర్‌లో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామ ప్రజలను నేరుగా కలిసి స్త్రీ శక్తి, తల్లికి వందనం, పెరిగిన పెన్షన్లు, రైతు సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి కార్యక్రమాల ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని వివరించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ... సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తూ... పారదర్శక పాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ... కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. "ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రతి ఇంటికీ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలి" అని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకమై... ప్రజల సంక్షేమమే లక్ష్యంగా... తెలుగుదేశం పార్టీ ముందుకు! సాగుతుందని తెలియజేశారు.

# విజయవాడ ఉత్సవ్‌ను అత్యంత వైభవంగా నిర్వహించాలి

**●ఆంధ్రప్రదేశ్, విజయవాడ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉత్సవాలు**

**●విజయవాడ ఉత్సవ్ బుక్ లెట్‌ను ముఖ్యమంత్రికి చూపించిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్**



ఉండవల్లి (చైతన్యరథం): దసరా సందర్భంగా విజయవాడలో నిర్వహించబోయే "విజయవాడ ఉత్సవ్" కార్యక్రమానికి సంబంధించిన బుక్‌లెట్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి చూపించారు. ఈ సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహణ, కార్యక్రమాల రూపకల్పన, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలను ఎంపీ చిన్ని సీఎంకి వివరించారు. విజయవాడ నగరానికి ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను ప్రతిబింబించేలా ఉత్సవాలను నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ మరియు విజయవాడ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా, ప్రజా భాగస్వామ్యంతో ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు సూచనలు చేశారు. రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేలా కార్యక్రమాలను రూపొందించాలని, విజయవాడ ప్రత్యేకతను చాటిచెప్పే విధంగా ఉత్సవాలను నిర్వహించాలని ఆయన సూచించారు. విజయవాడ నగరానికి ఉన్న ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక విశిష్టతను దృష్టిలో ఉంచుకుని, దసరా పండుగ సందర్భంగా నిర్వహించే విజయవాడ ఉత్సవ్‌ను ప్రజలందరూ భాగస్వాములయ్యేలా నిర్వహించేందుకు కృషి చేస్తామని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. విజయవాడ ఉత్సవ్ ద్వారా నగర సంస్కృతీ సంప్రదాయాలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం వంటి వివిధ రంగాలకు ప్రాధాన్యత కల్పించడంతో పాటు, ప్రజలకు ఆహ్లాదకరమైన సాంస్కృతిక అనుభూతిని అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో, విజయవాడ ప్రతిష్టను మరింత పెంచేలా విజయవాడ ఉత్సవ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళి, ప్రకాష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దళిత కాలనీల అభివృద్ధికి అధిక నిధులు : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): దళిత కాలనీల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళతామని, నియోజకవర్గానికి వచ్చే నిధుల్లో సుమారు 40 నుంచి 50 శాతం దళిత కాలనీ అభివృద్ధికే కేటాయిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శనివారం స్థానిక నియోజకవర్గంలో సంజీవయ్య నగర్, ఆదిత్య నగర్, అరుంధతి నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో రూ.6.60 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, పైపు లైన్ల నిర్మాణానిక ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత కాలనీల రూపురేఖలు మారుస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో దళిత కాలనీల్లో కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా ఉండేవని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కాలనీలో అంతర్గత రోడ్లు సైతం నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లపై గుంతలు పూడ్చేందుకు రూ.750 కోట్ల నిధులు విడుదల చేశారన్నారు. కేవలం రోడ్లు మాత్రమే కాకుండా మంచినీటి పైపులైన్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. కాలనీల్లో విద్య, వైద్య సదుపాయాలు మెరుగుపరిచేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేస్తున్నామని చెప్పారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన నుంచి ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ వరకు బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఒకే విధానం ఉండాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గుంటూరు నగర అభివృద్ధి కోసం కూటమి పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం జవాబుదారీగా ఉందని, నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి అవసరమొచ్చినా తమను సంప్రదించాలని సూచించారు.

# సాగర్ జలాలతో మూడువాగుల పరిధిలోని 12 గ్రామాలకు సురక్షిత మంచినీరు

**●అధికారులు, మండల నాయకులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచన**



చిలకలూరిపేట (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల తాగునీటి అవసరాల దృష్ట్యా భవిష్యత్ లో ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి చెరువుల్నినీటితో నింపాలని నిర్ణయించుకున్నామని, ఆ దిశగా నాగార్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేయాలని సంబంధిత అధికారుల్ని కోరినట్టు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఇప్పటికే విడుదల చేసిన నీటికి అదనంగా నియోజకవర్గంలోని మూడు ప్రధాన వాగులకు కూడా నీరందించడానికి సంబంధిత అధికారులు సుముఖత వ్యక్తం చేశారని ఆయన తెలియచేశారు. ఎల్ నినో దృష్ట్యా సమర్థ నీటి నిర్వహణ చర్యలు చేపట్టాలని, నీటిసరఫరా నష్టాలు, వృథా లేకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. శనివారం ఆయన తన నివాసంలో నియోజకవర్గ మంచినీటి సమస్య, ప్రజల ఇబ్బందులపై మున్సిపల్, ఆర్.డబ్ల్యూఎస్ అధికారులు, మండల నాయకులతో చర్చించారు.

**సాగర్ నీటిని మూడు వాగుల పరిధిలోని చెరువులకు మళ్లించి, తాగునీటి అవసరాలకు వినియోగించండి**

ప్రస్తుతం సాగర్ జలాశయం నుంచి మంచినీటి అవసరాల కోసం కాలువల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని, ఆ క్రమంలో ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం మూడు ప్రధాన వాగులకు, వాటి పరిధిలోని తాగునీటి చెరువుకు అదనపు నీటి విడుదల కోసం నాగార్జున సాగర్ అధికారులతో మాట్లాడినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. తాగునీటి అవసరాలు, ప్రజల ఇబ్బందులపై ఫోన్ ద్వారా నాగార్జున సాగర్ ఎస్ఈ, సీఈ రమేశ్‌తో చర్చించగా, వారు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే చెప్పారు. ఒకట్రెండు రోజుల్లో నియోజకవర్గ తాగునీటి అవసరాలకు సరిపడా నీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. సాగర్ నీరు ఎక్కడా వృథా కాకుండా కుప్పగంజి, ఓగేరు, నక్కవాగులకు సరఫరా అయ్యేలా చూడాలని, మంచినీటి చెరువుల్ని నింపి, ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా సకాలంలో నీరందేలా చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. సాగర్ జలాల విడుదలతో మూడువాగుల పరిధిలోని వేలూరు, కుక్కపల్లివారిపాలెం, లింగంగుంట్ల, గోపాలంవారిపాలెం, బొప్పూడి, పసుమర్రు, మురికిపూడి, దండమూడి, నాగభైరువారి పాలెం, మిట్టపాలెం, ఈవూరివారిపాలెం, తుర్లపాడు గ్రామ ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. తాగునీటి అవసరాల నిమిత్తం విడుదలైన నీటిని సాగు అవసరాలకు మళ్లించకుండా చూడాలని ఎమ్మెల్యే మండల నాయకులకు సూచించారు. ఎల్ నినో తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు.

# సర్వేపల్లి అడుగుజాడల్లో మన లోకేష్

**● టీడీపీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి : యం ఉమేష్‌రావు**



మంగళగిరి (చైతన్యరథం): అత్యున్నత సమాజ నిర్మాణానికి అవసరమైన విలువలను మరియు విషయ జ్ఞానాన్ని అందించిన ఆదర్శ ఉపాధ్యాయుడు, భారతరత్న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ అడుగుజాడల్లో నడుస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలువలతో కూడిన సమాజాన్ని నెలకొల్పడానికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవడం మరియు మానవతా విలువలను కలిగి ఉండటం వలన కలిగే ప్రయోజనాలను విశ్వ మానవాళికి తెలియపరచిన గొప్ప తత్త్వవేత్త, భారతరత్న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని పురస్కరించుకొని ఈరోజు పవిత్రమైన ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నారని, ఉపాధ్యాయ వృత్తిని అత్యంత ప్రాముఖ్యమైన వృత్తిగా గౌరవిస్తున్నందుకు కృతజ్ఞతగా నారా లోకేష్‌కి సర్వేపల్లి చిత్రపటాన్ని మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకులు సత్యనారాయణకి అందజేసి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలు మరియు శ్రీకాళహస్తి కోవాను అందించి శుభాభినందనలు తెలియజేయడం జరిగింది. ఉపాధ్యాయ వ్యవస్థ పటిష్ఠంగా, సమర్ధవంతంగా పనిచేస్తూ, నాణ్యమైన బోధన అందించినప్పుడు మాత్రమే ఉత్తమ సమాజ నిర్మాణం సాధించగలమని భావించిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్‌బాబు ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు ఉన్న అన్ని విద్యాలయాల పటిష్టతకు అనేక సంస్కరణలు చేపట్టారని అన్నారు.

**16వేల ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయడం అభినందనీయం**

గడిచిన ఎన్నికలలో లభించిన అపూర్వ ప్రజాదరణతో అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని, ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు నాయుడు తన తొలి సంతకం మెగా డియస్సీ ఫైల్ పైనే పెట్టడం ద్వారా వారు ఉపాధ్యాయ వృత్తిని ఏ స్థాయిలో గౌరవిస్తారో తెలియజేశారని కొనియాడారు. మెగా డియస్సీ ద్వారా సుమారు 16,000 ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి పటిష్ఠమైన చర్యలు తీసుకున్న నారా లోకేష్‌బాబు గాని రాష్ట్ర ప్రజానీకం అభినందిస్తోందని కొనియాడారు.

**డీఎస్సీ అభ్యర్థుల పట్ల వైసీపీవి పైశాచిక ఆనందం**

మెగా డియస్సీని ప్రకటించి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం, వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఉపాధి కలలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తుంటే, ఓర్వలేక చౌకబారు దీక్షలు చేస్తూ పాఠాలు చెప్పే గురువుల జీవితాలలో గందరగోళం సృష్టించి, జగన్ రెడ్డి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడని ఆరోపించారు.

# గురుపూజోత్సవ వేడుకల్లో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ




నరసరావుపేట (చైతన్యరథం): పట్టణంలోని భువనచంద్ర టౌన్ హాల్ నందు జిల్లా స్థాయి గురుపూజోత్సవ వేడుకలకు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమాజ నిర్మాణంలో, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించిన పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను జీవీ సన్మానించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి హరికృష్ణ సేవా స్ఫూర్తి చిరస్మరణీయం

**: జాతీయ ఉపాధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్**



నిమ్మకూరు (చైతన్యరథం): నందమూరి హరికృష్ణ జయంతి సందర్భంగా నిమ్మకూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ కుమారులు నందమూరి రామకృష్ణ ముఖ్య అతిథిగా, టీడీపీ నాయకులు కొనగళ్ళ నారాయణరావు, ఎమ్మెల్యేలు వర్ల కుమార్‌రాజా, యార్లగడ్డ వెంకట్రావు, కాగిత కృష్ణ ప్రసాద్, వీరంకి గురుమూర్తితో పాటు మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్ పాల్గొని హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మెగా వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ ప్రారంభించిన రాజకీయ ప్రస్థానంలో హరికృష్ణ కూడా కీలకంగా పనిచేశారని, తెలుగుదేశం పార్టీ కోసం ఆయన చేసిన సేవలు, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు.

# రూ. కోటితో కోదండరాముని ఆలయాభివృద్ధి

## పనుల ప్రారంభానికి వచ్చిన మంత్రి ఆనంకు ఘన స్వాగతం



మర్రిపాడు (చైతన్యరథం): మర్రిపాడు మండలం డీసీపల్లి గ్రామం శనివారం పండుగ వాతావరణాన్ని తలపించింది. గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి దేవస్థాన అభివృద్ధి పనులకు దేవాదాయ శాఖ నిధులు రూ.కోటి మంజూరు కావడంతో, ఆ నిధులతో చేపట్టనున్న నిర్మాణ పనులకు భూమిపూజ చేసేందుకు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. మంత్రి రాకను పురస్కరించుకుని గ్రామ పొలిమేరల నుంచే పెద్ద సంఖ్యలో ప్రజలు, భక్తులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. జాతీయ రహదారిపై కోన సముద్రం నుంచి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, డీసీపల్లిలో గంగాధర్, నారాయణరెడ్డి తదితర ప్రముఖుల సారథ్యంలో భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గ్రామానికి చేరుకోగానే ప్రజలు జయజయ నినాదాలతో హోరెత్తించారు. భారీ గజమాలతో మంత్రిని సత్కరించి, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భారీ ర్యాలీగా ఆలయం వరకు తీసుకువెళ్లారు. మంత్రి రాకతో డీసీపల్లిలో సందడి నెలకొనగా, గ్రామమంతా పండుగ వాతావరణం కనిపించింది. శ్రీ కోదండరామస్వామి దేవస్థాన అభివృద్ధికి రూ.కోటి దేవాదాయ శాఖ నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థాన అభివృద్ధి పనులు పూర్తయితే ఆలయానికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, ఆలయ అభివృద్ధితో పాటు గ్రామానికి ఆధ్యాత్మికంగా మరింత ప్రాధాన్యత పెరుగుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఫీడర్ కెనాల్లో ఇద్దరు యువకుల గల్లంతు

## సహాయకచర్యలు పర్యవేక్షిస్తున్న టీడీపీ నేత గూడూరి ఎరిక్సన్ బాబు

యర్రగొండపాలెం (చైతన్యరథం): దోర్నాల మండలం, కట్టకానిపల్లి గ్రామ సమీపంలోని వెలుగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్ వద్ద ఇద్దరు యువకులు గల్లంతైన ఘటనపై యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి, సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని, గాలింపు చర్యల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూనే, సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తూ, గల్లంతైన యువకులను వీలైనంత త్వరగా వెలికితీసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను స్పష్టం చేశారు. ఈ సహాయక చర్యల్లో మార్కాపురం జిల్లా ఆర్డీవో శివరామి రెడ్డి, దోర్నాల తహసీల్దార్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# కోకావారిపల్లిలో ఉత్సాహంగా ఇంటింటికీ టీడీపీ

## పాల్గొన్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



వింజమూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వింజమూరు మండలంలోని కోకావారిపల్లి గ్రామంలో స్థానిక గ్రామ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇంటింటకీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అమలు చేస్తున్న పలు కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పారదర్శకమైన, ప్రజానుకూల పాలనను అందిస్తూ అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడం, ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

# పేద విద్యార్థుల భవిష్యత్తు కోసమే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

## నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి నారాయణ వెల్లడి

నెల్లూరు (చైతన్యరథం): పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతోనే నెల్లూరులోని డీఎస్సార్, ఆరెస్సార్ పభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని నెల్లూరు పార్లమెంట్ సభ్యుడువేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శనివారం నెల్లూరులోని డీఎస్సార్ పభుత్వ పాఠశాలలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్‌లతో కలిసి ఎంపీ వేమిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను నాయకులు ఘనంగా సన్మానించారు. నారాయణ మార్గదర్శకత్వంలోనే పాఠశాలల దత్తత

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి నారాయణ ఆలోచనలు, సూచనల మేరకే నెల్లూరులోని ప్రభుత్వ పాఠశాలల స్వరూపం మారుతోందన్నారు. పేద పిల్లలకు అత్యుత్తమ వసతులతో కూడిన విద్యను అందించాలన్న ఆయన ఆకాంక్ష మేరకు ఆరెస్సార్ పాఠశాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పాఠశాలల్లో గణనీయమైన అభివృద్ధి పనులు పూర్తి చేశామని, మిగిలిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేసి పూర్తిస్థాయి మౌలిక వసతులను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు.

చిన్ననాటి నుంచే విద్యకు, సేవా రంగానికి ప్రాధాన్యమిచ్చిన వ్యక్తి మంత్రి నారాయణ అని ఎంపీ కొనియాడారు. విద్యార్థి దశ నుంచే ఎంతోమంది పేద పిల్లలకు ఉచితంగా విద్యనందించి, వారి భవిష్యత్తుకు బాటలు వేసిన గొప్ప వ్యక్తిత్వం ఆయనదని పేర్కొన్నారు. పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషించారని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న ఆధునిక వసతులను, సదుపాయాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ గారు పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తూనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



# కావలిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి




కావలి (చైతన్యరథం): మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని కావలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు..జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల కృషి అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక స్థానం ఉంటుందని, వారి మార్గదర్శకత్వంలోనే సమాజం పురోగమిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కావలి అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోరారు..?ఈ వేడుకల్లో భాగంగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం

**పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే ప్రసాద్, కలెక్టర్ ఆనంద్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు**




అనంతపురం (చైతన్యరథం): నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం (గురుపుజోత్సవం)లో అనంతపురము జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, అనంతపురంి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పాల్గొన్నారు. నగరంలోని ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్) కళాశాలలోని డ్రామా హాల్ లో శనివారం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో భారతరత్న, భారత ద్వితీయ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం (గురు పూజోత్సవం), జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలను పూల నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణబాటలో పెట్టి మంచి పౌరులుగా తయారుచేసి దేశాభివృద్ధికి పాటుపడేలా చేయాల్సిన బాధ్యత మీపైనే ఉందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాఠశాల వ్యవస్థలో సమూల మార్పులు చేస్తున్నారు, ఇప్పుడు ఉపాధ్యాయులు సాంకేతికంగా విద్యార్థులకు బోధన చేసేలా చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, అర్బన్ బ్యాంకు చైర్మన్ మురళీధర్, లేబర్ అండ్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, విభిన్న ప్రతిభావంతుల చైర్మన్ నారాయణస్వామి, పలు శాఖల రాష్ట్ర డైరక్టర్లు, డీఈఓ అయూబ్ హుస్సేన్, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో సామాన్యుడి కల సాకారం

కదిరి (చైతన్యరథం): నియోజకవర్గంలో పీఎంఏవై, ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ 2.0 పథకం కింద నూతనంగా నిర్మించిన గృహాల గృహప్రవేశ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేసి, నూతన గృహ ప్రవేశం చేస్తున్న కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల విషయంలో ఎన్నో హామీలు ఇచ్చినా, పూర్తి చేయాల్సిన ఇళ్లను నిర్లక్ష్యం చేసి పేదలను ఇబ్బందులకు గురిచేశారని ఎమ్మెల్యే విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి, సొంతింటి కల సాకారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గృహ నిర్మాణ పనులను వేగవంతం చేస్తోందని తెలిపారు. కదిరి పట్టణంలోని టిడ్కో గృహాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు త్వరలోనే అందజేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గారు హామీ ఇచ్చారు. పేదలకు ఇల్లు కేవలం ఒక నిర్మాణం కాదని, అది వారి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. మాటలు చెప్పడం కాదు.. ఇచ్చిన హామీలను ఆచరణలో చూపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నూతన గృహాలు పొందిన లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. తమ సొంతింటి కల సాకారం చేసిన ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వెలుగొండకు కృష్ణమ్మ రాక.. కరవు నేలకు ఏరువాక!

దోర్నాల (చైతన్యరథం): దాదాపు ముప్పై ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేసి, కృష్ణమ్మ జలాలను విడుదల చేసిన చారిత్రాత్మక ఘట్టం ఇంటింటా సందడిగా మారింది. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు ఆదేశాలతో త్రిపురాంతకం మండల టీడీపీ అధ్యక్షులు మేకల వల రాజు ఆధ్వర్యంలో త్రిపురాంతకం మండల టీడీపీ నాయకులు, మండల టీడీపీ నాయకులు కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చి, పసుపు, కుంకుమ సమర్పించి కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణమ్మ జలాలు మన ప్రాంత రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతి ఎకరం పచ్చగా మారాలని, ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటు పూజలు నిర్వహించారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే సీఎం చంద్రబాబు ధ్యేయం : చిత్తూరు టీడీపీ నేతలు

చిత్తూరు (చైతన్యరథం): అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగస్తుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో ఉద్యోగ సంఘాలు చేసిన చర్చలు సఫలవంతం కావడం ఆనందదాయకం అని చిత్తూరు జిల్లా టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉద్యోగస్తుల ను కిందిస్థాయి వ్యక్తులు కాదని... ప్రభుత్వంలో ఉద్యోగస్తులు కూడా ఒక భాగం అని ముఖ్యమంత్రి భావించారని, ఉద్యోగులు పెట్టిన డిమాండ్లన్నిటిని సానుకూలంగా పరిష్కరించడానికి నడుంబిగించారని అన్నారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగస్తుల్ని కట్టు బానిసలుగా చూసి, వారిని వేధింపులు చేసి, వాళ్లపైన తప్పుడు కేసులు పెట్టి, ఉద్యోగుల కుటుంబంలో ఒక అశాంతిని నెలకొల్పారని అన్నారు. అందుకే జగన్మోహన్ రెడ్డి సర్కార్ 151 నుండి 11 సీట్లకి కుప్పకూలిందని అన్నారు. వైసీపీ నీ కుప్ప కూల్చిన ఘనత, జగన్మోహన్ రెడ్డి నీ పాతాలానికి తొక్కిన ఘనత ఉద్యోగ సంఘాలది అనే అన్నారు. కానీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉద్యోగస్తుల కళ్ళల్లో ఆనందం చూడాలని, సాధ్యమైనంత వరకు వాళ్ళ సమస్యలను పరిష్కరించాలని వాళ్లతో చిరునవ్వులతో చర్చలు జరపడం ఆనందదాయకమైన అన్నారు. చర్చలు ముగిసిన అనంతరం ఉద్యోగ సంఘాలు ఎప్పుడు లేని విధంగా ముఖ్యమంత్రి నివాసం వద్ద ముఖ్యమంత్రి జిందాబాద్ థాంక్యూ సీఎం సార్ అని నినాదాలు చేసిన చరిత్ర ఎప్పుడు లేదని అన్నారు. సమావేశంలో టిడిపి మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేసాక్, చిత్తూరు రూరల్ ఎస్సీ సెల్ నాయకుడు గోవిందరాజ్, పార్లమెంటు రైతు కార్యదర్శి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



# అభిరుచులకు అనుగణంగా భవిష్యత్తును నిర్మించుకోవాలి

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

కోవూరు (చైతన్యరథం): గంగవరంలోని గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శనివారం 'జెన్ జీ మాట్లాడండి, ఆలోచించండి, మార్పు తీసుకురండి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులతో ముఖాముఖీ సమావేశమై వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఉద్యోగాలు, ఏఐ, భవిష్యత్ అవకాశాలు, యువత ఆలోచనా విధానం, రాజకీయాలు, సామాజిక మాధ్యమాలపై విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించారు. ప్రస్తుతం ఉద్యోగ రంగం వేగంగా మారుతోందని, ఏఐ కారణంగా కొన్ని ఉద్యోగాల స్వరూపం మారుతున్నప్పటికీ కొత్త అవకాశాలు కూడా ఏర్పడుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు కేవలం పట్టాతో ఆగిపోకుండా సమాచార మార్పిడి, సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ వినియోగం, సమాచార విశ్లేషణ, సమస్య పరిష్కారం వంటి నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. కంప్యూటర్లు వచ్చిన సమయంలో కూడా ఉద్యోగాలు తగ్గిపోతాయనే భయం ఉండేదని, అయితే కాలం మారే కొద్దీ కొత్త ఉద్యోగాలు, కొత్త అవకాశాలు వచ్చాయని గుర్తుచేశారు. అలాగే ఏఐని శత్రువుగా కాకుండా మిత్రుడిగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.నేటి యువత ముందు గతంలో ఎన్నడూ లేనన్ని అవకాశాలు ఉన్నాయని ప్రశాంతిరెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం మంచి అవకాశమే అయినప్పటికీ అదే ఒక్కటే జీవనోపాధి మార్గం కాదని చెప్పారు. ప్రైవేటు ఉద్యోగాలు, స్వయం ఉపాధి, వ్యాపార రంగం, స్వతంత్ర వృత్తులు, సాంకేతిక ఆధారిత ఉపాధి వంటి అనేక రంగాలను యువత పరిశీలించాలని సూచించారు. 18 నుంచి 25 ఏళ్ల వయసులో ఒక ఉద్యోగం కోసం మాత్రమే ఎదురు చూడకుండా, తమకు ఇష్టమైన పని ఏదో గుర్తించి, అదే భవిష్యత్తులో వృత్తిగా మారేలా కృషి చేయాలని సూచించారు.యువత ఉద్యోగాల కోసం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితిని మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పరిశ్రమలు, పెట్టుబడులు పెరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో 2,776 ఎకరాల్లో ఇఫ్కో కిసాన్ ప్రత్యేక ఆర్థిక మండలిని రూ.870 కోట్లతో అభివృద్ధి చేశామని, ఇప్పటికే దాదాపు రూ.5 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. మరో రూ.5 వేల కోట్ల పెట్టుబడులు చర్చల దశలో ఉన్నాయని తెలిపారు. దీంతో పెద్ద సంఖ్యలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.సామాజిక మాధ్యమాల్లో యువత ప్రభుత్వం, ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తే వాటిని కేవలం విమర్శలుగా చూడకూడదని ఎమ్మెల్యే అన్నారు. ఒక ప్రశ్న వెనుక ఒక సమస్య లేదా అసంతృప్తి ఉండవచ్చని తెలిపారు. నిర్మాణాత్మకంగా అడిగే ప్రశ్నలను పాలనను మెరుగుపరిచేందుకు ఉపయోగపడే సూచనలుగా స్వీకరిస్తానని చెప్పారు. తనకు సామాజిక మాధ్యమాల్లో వచ్చే సందేశాలను అప్పుడప్పుడు పరిశీలిస్తానని తెలిపారు. ఒక విద్యార్థి పంపిన సందేశం ద్వారానే కాజా నగర్ సమస్య తన దృష్టికి వచ్చిందని, అనంతరం సొంత నిధులతో ఉర్దూ పాఠశాలకు రూ.20 లక్షలతో స్థలం కొనిచ్చామని చెప్పారు. త్వరలో అదనపు తరగతి గదులు కూడా నిర్మించి ఇస్తామని తెలిపారు. నేటి యువత ప్రసంగాల కంటే ఫలితాలను, హామీల కంటే పనితీరును చూస్తోందని ప్రశాంతిరెడ్డి గారు అన్నారు. జెన్ జీకి రాజకీయాలపై ఆసక్తి లేదనే అభిప్రాయంతో తాను ఏకీభవించనని చెప్పారు. ప్రశ్నించడంతో పాటు బాధ్యత తీసుకునే ఆలోచన కూడా యువతలో పెరగాలని ఆకాంక్షించారు. తాను జెన్ జీ యువతకే కాకుండా నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ ప్రజాప్రతినిధినని తెలిపారు. అందరి సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని, యువత తమకు ఏం కావాలో స్వేచ్ఛగా చెప్పాలని సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే గారు తెలిపారు.

'మీరు విద్యార్థులు మాత్రమే కాదు.. ఈ కార్యక్రమం పూర్తయ్యే వరకు మీరు కూడా నా గురువులే' అని అన్నారు. జెన్ జీ యువత ఏం ఆలోచిస్తోంది, వారికి ఏం కావాలి, భవిష్యత్తుపై వారి ఆశలు ఏమిటి అనే విషయాలను వారి నుంచే తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెప్పారు. 'ఒకరినొకరం ఆకట్టుకోవడానికి కాదు.. ఒకరినొకరం అర్థం చేసుకోవడానికి వచ్చాం' అని పేర్కొన్నారు. కార్యక్రమం ముగిసే సమయానికి ఒక్క విద్యార్థి అయినా 'ఈ రోజు ఒక మంచి ఆలోచనతో వెళ్లాను.. నా ఆలోచనా విధానంలో ఒక చిన్న మార్పు వచ్చింది' అని భావిస్తే అదే ఈ కార్యక్రమం విజయమని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు.










ఇంగ్లండ్‌లోని గ్రేటర్ బోస్టన్‌లో బ్యాక్ ప్యాక్‌ల పంపిణీ

# పేద విద్యార్థులకు 'తానా' అండ

## మిన్నియాపోలిస్, గ్రేటర్ బోస్టన్‌లలో స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ

**గ్రేటర్ బోస్టన్ (ఇంగ్లాండ్):** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 50వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా సామాజిక సేవకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా 'తానా' న్యూ ఇంగ్లాండ్ విభాగం 'బ్యాక్-టు-స్కూల్ బ్యాక్‌ప్యాక్ విరాళాలు' కార్యక్రమం నిర్వహించింది. దీనిద్వారా గ్రేటర్ బోస్టన్ ప్రాంతంలోని ఆరు పాఠశాలలకు సుమారు 200 బ్యాక్‌ప్యాక్‌లను విరాళంగా అందించారు. దీంతో విద్యార్థులు అభ్యాసానికి, ఎదుగుదలకు, విజయానికి అవసరమైన వస్తువులతో కొత్త విద్యా సంవత్సరాన్ని ప్రారంభించే అవకాశం కలిగింది. 'తానా' అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి పర్యవేక్షణలో కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ సాయి బొల్లినేని సహకారంతో 'తానా' న్యూ ఇంగ్లాండ్ ప్రాంతీయ కో-ఆర్డినేటర్ మౌనిక మానికొండ నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రాంతీయ కో-ఆర్డినేటర్ మౌనిక మాట్లాడుతూ 'మేము సేవలందిస్తున్న సమాజానికి తిరిగి ఏదైనా చేయాలనే తానా నిబద్ధతలో ఇటువంటి కార్యక్రమాలు కీలకం. అవసరంలో ఉన్న పిల్లలకు అండగా నిలవడం, వారు ఆత్మవిశ్వాసంతో విద్యా సంవత్సరాన్ని ప్రారంభించేలా సహాయపడటం మాకు, మా బృందానికి అపారమైన ఆనందం, సంతృప్తి ఇచ్చింది' అని చెప్పారు. దాతల మద్దతు స్వచ్ఛంద సేవకులను, నిర్వాహకులను ఎంతో ప్రోత్సహించాయి. కార్యక్రమంలో త్రిభువన్ పారుపల్లి, శ్రీనివాస్ ఎండూరి, కృష్ణప్రసాద్ సోంపల్లి తదితరులు పాల్గొన్నారు.

**మినోటా:** అమెరికాలోని మినోటా రాష్ట్రం మిన్నియాపోలిస్ బెతూన్ ఎలిమెంటరీ స్కూల్లో 2026-27 విద్యా సంవత్సరానికి తానా నార్త్ సెంట్రల్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాక్ ప్యాక్స్ పంపిణీ చేశారు. Giving back to the community నినాదంతో 'తానా' ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. సుమారు 150 మంది విద్యార్థులకు తానా నార్త్ సెంట్రల్ రిప్రజెంటేటివ్ రామ్ వంకిన, ప్రతినిధులు జయరాం నల్లమోతు, అశోక్ సుంకవల్లి, నాగ్ బొల్లు, ఆర్‌కే అన్నే, వేదవ్యాస్ అర్వపల్లి, అజయ్ తాళ్లూరి, చంద్ర చెన్నుపాటి బ్యాక్ ప్యాక్స్ అందజేశారు. అమెరికాలోని కమ్యూనిటీకి తమ వంతుగా సేవలందించాలన్న ఉద్దేశంతో తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఈవీపీ శ్రీనివాస్ లావు నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తోందని 'తానా' ప్రతినిధులు తెలిపారు. తానా నార్త్ సెంట్రల్ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్ చేశారు. సమన్వయపరిచిన తానా కమ్యూనిటీ సర్వీస్ కో-ఆర్డినేటర్ సాయి బొల్లినేని, కోశాధికారి రాజా కసుకుర్తిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బెతూన్ ఎలిమెంటరీ స్కూలు నిర్వాహకులు, టీచర్లు మాట్లాడుతూ.. కమ్యూనిటీకి 'తానా' చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. తానా బ్యాక్ ప్యాక్ కింద ఈ సంవత్సరం కూడా తమ స్కూలును ఎంపిక చేసి పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేసినందుకు వారు స్థానిక 'తానా' నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.









అమెరికాలోని మిన్నియాపోలిస్ బెతూన్ ఎలిమెంటరీ స్కూల్లో బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న తానా నార్త్ సెంట్రల్ టీం





# ఖతార్‌లో భారత రాయబారిగా డాక్టర్ శ్రీకర్ రెడ్డి

**న్యూఢిల్లీ:** ఖతార్‌లో భారత తదుపరి రాయబారిగా నియమితులైన డాక్టర్ శ్రీకర్ రెడ్డి కొప్పుల రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి తన నియామక పత్రాలను సమర్పించారు. రాష్ట్రపతిని కలసి క్రెడెన్షియల్స్ అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. భారత్-ఖతార్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం కోసం రాష్ట్రపతి అందించిన విలువైన మార్గదర్శకత్వానికి డాక్టర్ శ్రీకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, రక్షణ, సాంస్కృతిక సహకారం తదితర రంగాల్లో భారత్-ఖతార్ సంబంధాలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో డాక్టర్ శ్రీకర్ రెడ్డి కొప్పుల నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది.

## దోహాలో ఘన స్వాగతం


**దోహా:** ఖతార్‌కు భారత నూతన రాయబారిగా నియమితులైన డాక్టర్ శ్రీకర్ రెడ్డి శనివారం దోహా చేరుకు న్నారు. ఆయనకు విమానాశ్రయంలో భారత రాయబార కార్యాలయం ఛార్జ్ డి అఫైర్స్ సందీప్‌కుమార్, ఖతార్ విదేశాంగ శాఖ ప్రొటోకాల్ డైరెక్టర్ అంబాసిడర్ ఇబ్రహీం యూసుఫ్ ఫఖ్రో ఘన స్వాగతం పలికారు. భారత్-ఖతార్ మధ్య ఇప్పటికే కొనసాగుతున్న ద్వైపాక్షిక, దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు డాక్టర్ శ్రీకర్ రెడ్డి కృషి చేస్తారని భారత రాయబార కార్యాలయ అధికారులు వెల్లడించారు. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని నూతన స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెప్పారు.

# అమెరికాలో తెలుగు వ్యక్తికి అరుదైన గౌరవం

## కృష్ణప్రసాద్‌కి మసాచుసెట్స్ స్టేట్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ ప్రత్యేక ప్రశంసాపత్రం

**బోస్టన్:** సమాజ సేవను తన బాధ్యతగా భావిస్తూ అనేక సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణ ప్రసాద్ సోంపల్లికి మరో అరుదైన గౌరవం లభించింది. కమ్యూనిటీ సేవ పట్ల ఆయన చూపుతున్న అసాధారణ నిబద్ధత, నిరంతర సేవా స్ఫూర్తి, అనేక మంది వ్యక్తులు, కుటుంబాల జీవితాల్లో ఆయన తీసుకువచ్చిన సానుకూల మార్పును గుర్తిస్తూ మసాచుసెట్స్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ ప్రత్యేక ప్రశంసాపత్రం అందజేసింది. మసాచుసెట్స్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ స్పీకర్ రొనాల్డ్ మరియానో తరపున జారీ చేసిన ప్రశంసా పత్రాన్ని స్టేట్ రిప్రజెంటేటివ్ జెఫ్ రాయ్ మసాచుసెట్స్ స్టేట్ హౌస్‌లో కృష్ణ ప్రసాద్ సోంపల్లికి అందజేశారు. విద్య, యువత, కుటుంబ సంక్షేమం, అవసరమైన వారికి సహాయం, పాఠశాలలకు మద్దతు, చారిటీ కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన, సాంస్కృతిక కార్యక్రమాలు మొదలైన అనేక రంగాల్లో కృష్ణప్రసాద్ స్వచ్ఛంద సేవలు అందిస్తూ వస్తున్నారు. ఎక్కడ అవసరం ఉంటే అక్కడ ముందుండి సేవ చేయాలనే ఆయన తపన అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ సోంపల్లి మాట్లాడుతూ... 'ఈ గౌరవం నాకు ఎంతో ఆనందం ఇచ్చింది. మరింత బాధ్యత పెంచింది. సమాజానికి మనం చేసే చిన్న సహాయం కూడా ఒక






కుటుంబానికి ఎంతో పెద్ద అండగా నిలవవచ్చు. నా సేవా ప్రయాణంలో నాతో కలిసి పనిచేస్తున్న ప్రతి వాలంటీర్, మిత్రుడు, సంస్థ, కమ్యూనిటీ సభ్యునికి ఈ గుర్తింపును అంకితం చేస్తున్నాను' అని తెలిపారు.

ఈ గౌరవాన్ని అందించిన మసాచుసెట్స్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ స్పీకర్ రొనాల్డ్ మరియానో, స్టేట్ రిప్రజెంటేటివ్ జెఫ్ రాయ్‌లకు కృష్ణప్రసాద్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రశంసాపత్రం కృష్ణప్రసాద్ వ్యక్తిగత సేవలకు మాత్రమే కాకుండా వాలంటీర్‌గా సమాజం కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ దక్కిన గౌరవంగా భావించవచ్చు. "సేవే సమాజానికి బలం... సేవా స్ఫూర్తే మార్పునకు మార్గం" అనే భావనతో కృష్ణప్రసాద్ సేవా ప్రయాణం మరింత ఉత్సాహంగా కొనసాగాలని కోరుకుంటూ పలువురు కమ్యూనిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

చైతన్యరథం

# మార్గదర్శకుడు భారత ప్రధాని మోదీ



## పొగడ్తలతో ముంచెత్తిన బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ ప్రశంసల వర్షం

భారత ప్రధాని నరేంద్ర మోదీపై బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ ప్రశంసల వర్షం కురిపించారు. ప్రపంచంలో అత్యంత స్ఫూర్తిదాయకమైన నేతల్లో ప్రధాని మోదీ ఒకరని పేర్కొన్నారు. మోదీవి హేతుబద్ధమైన ఆలోచనలు అని కీర్తించారు. ఆయన చెప్పిన వాటిని మనం అనుసరించాలని పేర్కొన్నారు. మోదీ వివేకవంతమైన నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. ప్రధాని మోదీ.. తెలివైన నాయకుడని అభివర్ణించారు. శనివారం దేశ ఆర్థిక రాజధాని ముంబై వేదికగా భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ మాట్లాడుతూ.. భారత్‌లో పర్యటించడం గౌరవంగా ఉందన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో తాను సమావేశమయ్యానని పేర్కొన్నారు. ఆయనతో భేటీ కావడం గౌరవంగా ఉందన్నారు. గతంలో కోవిడ్ కారణంగా తన భారత పర్యటన రద్దయిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలోని పలువురు నాయకులు బెదిరింపు ధోరణిలో మాట్లాడతారని అన్నారు. కానీ భారత ప్రధాని మోదీ మాటలు.. స్ఫూర్తితోపాటు మార్గదర్శకత్వాన్ని అందిస్తాయని చెప్పారు. నరేంద్ర మోదీ మాటలను అనుసరించాలనిపిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సుంకాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వైఖరిని బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ ఎండగట్టారు.



## గురుపూజోత్సవం వేళ... విద్యార్థులతో ప్రధాని మోదీ ముఖాముఖీ

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ అవార్డు పొందిన ఉపాధ్యాయులతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ముఖాముఖీ నిర్వహించారు. ముఖాముఖీ సందర్భంగా పిల్లలు సెల్‌ఫోన్లకు బానిసలుగా మారటంపై ఆయన ఆసక్తికర కామెంట్లు చేశారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'స్క్రీన్ టైమ్ ఓ వ్యసనంలా మారింది. నాకో ఆలోచన వచ్చింది. మైదానంలో ఆడే ఆటలపై పిల్లలకు ఆసక్తి పెరిగేలా చేస్తే స్క్రీన్ అడిక్షన్ నుంచి వారు బయటపడే అవకాశం ఉంది. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యం' అని అన్నారు.ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'కొన్ని ప్రధాన నగరాల్లోని విశ్వవిద్యాలయాలలో డ్రెస్ కోడ్ వివాదానికి సంబంధించి, చాలావరకు అవగాహన లోపం కనిపిస్తోంది. కొన్నిసార్లు ఎటువంటి వివరణ ఇవ్వకుండానే విద్యార్థులపై నిబంధనలను రుద్దుతున్నారు. ఉపాధ్యాయులు డ్రెస్ కోడ్ చుట్టూ చోటుచేసుకుంటున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలి. ఇటువంటి చర్యల కారణంగా పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు వస్తున్నాయా అని గమనించాలి. పిల్లల జీవితాలతో మమేకం కావడానికి మనం పాఠ్యపుస్తకాలు, సిలబస్‌లను దాటి ముందుకు రావాల్సిన అవసరం ఉంది' అని అన్నారు.

# సీజేపీ ఇన్ఫ్లుయెన్సర్ అరెస్టు



## కస్టడీలో రోజంతా విచారణ

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) గత జూలైలో చేపట్టిన ఉద్యమంలో ఎంతటి హింస చెలరేగిందో తెలిసిందే. అయితే.. ఈ ఆందోళనల్లో ఓ సీజేపీ నిరసనకారురాలు నిషు ఆజాద్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఢిల్లీ పోలీసులు ఇన్‌ఫ్లుయెన్సర్ స్వతంత్ర భరద్వాజ్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టు అనుమతితో ఒక రోజు కస్టడీలోకి తీసుకున్నారు. భరద్వాజ్ తన తండ్రి తలపై ఓ ఆయుధంతో దాడి చేశాడని, ఈ దాడిలో ఆయన తీవ్రంగా గాయపడ్డారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఇన్‌ఫ్లుయెన్సర్ భరద్వాజ్ తాను ఓ నిరసనకారురాలి తండ్రిపై దాడి చేశానని వెల్లడించాడు. ఈ దాడిలో ఆయన తలకు గాయం కాగా, కనీసం 60 కుట్లు పడిఉంటాయని అతడు అన్నాడు. 'ఇలాంటి దాడికి పాల్పడటం ఏ సెక్షన్ పరిధిలోకి వస్తుందో మీకు తెలుసా?.. హత్యాయత్నం. అయినా సరే.. రాజకీయ నాయకుల పలుకుబడి వల్ల పోలీసులు నన్ను అరెస్ట్ కూడా చేయలేదు' అని భరద్వాజ్ చెప్పుకొచ్చాడు. ఈ వీడియోపై బాధితుడి కుమార్తె నిషు ఆజాద్ ఓ వీడియో పోస్ట్ చేశారు. ఆ వీడియోలో పోలీసులు మొదటగా ఈ కేసుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి నిరాకరించినట్లు ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తమకు న్యాయం చేయాలని కోరారు. అంతేకాకుండా, తనను కొందరు సోషల్ మీడియా వేదికగా వేధింపులకు గురిచేస్తున్నట్లు ఆరోపించారామె. అత్యాచారం బెదిరింపులకూ పాల్పడుతున్నారని వాపోయారు. ఈ వ్యవహారంపై స్పందించిన సమాజ్ వాద్ పార్టీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ పార్లమెంట్ స్ట్రీట్ పోలీసులను కలిశారు. నిందితుడు భరద్వాజ్‌ను అరెస్ట్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దాంతో పాటు నిందితుడిపై హత్యాయత్నం సహా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార బెదిరింపులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు భరద్వాజ్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం తదుపరి దర్యాప్తు మేరకు ఒక రోజు పాటు కస్టడీలోకి తీసుకుని విచారణ చేపట్టారు. అయితే నిషు ఆజాద్ ఆరోపణలపై స్పందించిన పోలీసులు బాధితుడికి స్వల్ప గాయాలే అయ్యాయని అందుకే ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని వెల్లడించారు. ఈ వ్యవహారంపై స్పందించిన భరద్వాజ్.. ఆ సమయంలో తనను 10 నుంచి 15 మంది చుట్టుముట్టారని, ఆత్మరక్షణ కోసమే సదరు వ్యక్తిపై దాడికి పాల్పడినట్లు తెలిపాడు.

# జమ్మూ కశ్మీర్ ఎదురుకాల్పుల్లో లస్కర్ తోయిబా యాసిర్ ఖతం



జమ్మూ కశ్మీర్‌లోని బద్గాం జిల్లా యూస్‌మార్గ్ పర్వత ప్రాంతంలో ఇవాళ లష్కరే తౌయిబాకు చెందిన పాకిస్థానీ కమాండర్ 'యాసిర్' హతమయ్యాడు. ఉగ్రవాదులు సంచరిస్తున్నారనే పక్కా సమాచారంతో ఆర్మీకి చెందిన 53 రాష్ట్రీయ రైఫిల్స్, స్పెషల్ ఫోర్సెస్ సంయుక్తంగా చేపట్టిన నిఘా ఆధారిత తనిఖీల్లో భాగంగా ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు జరిపిన ఎదురుకాల్పుల్లో యాసిర్ ప్రాణాలు కోల్పోయాడు. భద్రతా వర్గాల సమాచారం ప్రకారం యాసిర్ గతంలో లష్కరే తౌయిబాకు చెందిన కీలక ఉగ్రవాది 'సులైమాన్ మూసా' గ్రూప్‌లో సభ్యుడిగా ఉండేవాడు. అయితే ఏడాది క్రితం ఆ గ్రూప్ నుంచి విడిపోయిన ఇతను, యూస్‌మార్గ్ ఎత్తైన పర్వత ప్రాంతాలలో రహస్యంగా ఉంటూ ప్రత్యేకంగా తన నెట్‌వర్క్‌ను నడుపుతున్నాడు. గత కొంతకాలంగా ఇతని కదలికలపై నిఘా ఉంచిన భద్రతా దళాలు, ఈ శనివారం ఉదయం సెర్చ్ ఆపరేషన్ చేపట్టి మట్టుబెట్టాయి. ఇటీవలి కాలంలో జమ్మూ కశ్మీర్‌లో జరిగిన వివిధ తీవ్రవాద ఘటనలు, ప్లానింగ్‌లలో యాసిర్‌కు ఏమైనా ప్రమేయం ఉందా, అతనికి సహకరించిన ఇతర ఉగ్రవాదుల నెట్‌వర్క్ ఏంటి అనే అంశాలపై భద్రతా సంస్థలు విచారణ వేగవంతం చేశాయి.

### సులైమాన్ మూసా నేపథ్యం

యాసిర్ గతంలో పనిచేసిన సులైమాన్ మూసా (హాషిమ్ మూసా) 2025లో పహల్గామ్‌లో జరిగిన దారుణ తీవ్రవాద దాడికి ప్రధాన సూత్రధారి. ఆ దాడి జరిగిన కొద్ది నెలలకే శ్రీనగర్‌లోని దాచీగామ్ అటవీ ప్రాంతంలో భారత భద్రతా దళాలు జరిపిన ఎన్‌కౌంటర్‌లో సులైమాన్ మూసా హతమయ్యాడు.



# బస్తర్‌లో కాంగ్రెస్ నేతల కాన్వాయ్‌పై మావోయిస్టుల దాడి

## సుధీర్ఘ విచారణ తరువాత పదిమంది దోషులకు శిక్ష ఖరారు

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో 2013లో కాంగ్రెస్ నాయకుల కాన్వాయ్‌పై జరిగిన ఘోర మావోయిస్టు దాడి కేసులో జగదల్‌పూర్ ప్రత్యేక ఎన్ఐఏ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ దాడిలో ముగ్గురు మహిళలతో సహా మొత్తం 10 మందిని దోషులుగా కోర్టు నిర్ధారించింది. ప్రత్యేక న్యాయమూర్తి అభయ్ సింగ్ రాజ్‌పుత్ ఈ తీర్పును వెల్లడించగా, దోషులకు విధించే శిక్షల వివరాలను సెప్టెంబర్ 16న ప్రకటించనున్నారు.

**చరిత్రలోనే దారుణమైన దాడి**

మే 25, 2013న బస్తర్ జిల్లా దర్భా పోలీస్ స్టేషన్ పరిధిలోని జీరమ్ లోయ వద్ద జాతీయ రహదారిపై ఈ ఘాతుకం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'పరివర్తన్ ర్యాలీ' ముగించుకుని తిరిగి వస్తుండగా మావోయిస్టులు కాన్వాయ్‌పై దాడి చేశారు. ఈ ఘటనలో మొత్తం 29 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో నాటి ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నంద్ కుమార్ పటేల్, ఆయన కుమారుడు దినేష్, అసెంబ్లీ ప్రతిపక్ష మాజీ నేత మహేంద్రకర్మ, మాజీ కేంద్ర మంత్రి విద్యాచరణ్ శుక్లా, మాజీ ఎమ్మెల్యే ఉదయ్ ముద్లియార్ వంటి అగ్రనేతలతో పాటు పలువురు భద్రతా సిబ్బంది, పౌరులు అమరులయ్యారు. ఈ ఘటనతో అప్పట్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం తీవ్రంగా దెబ్బతింది.

**నేతల మధ్య రాజకీయ యుద్ధం**

ఈ తీర్పుపై రాష్ట్రంలో రాజకీయ వేడి రాజుకుంది. ఎన్ఐఏ అనేక వాస్తవాలను తప్పుదోవ పట్టించిందని, రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రంగా విచారణ జరపకుండా అడ్డుకుందని మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బాఘేల్ ఆరోపించారు. నాటి బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులకు సరైన భద్రత కల్పించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ ఆరోపణలను మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత రమణ్ సింగ్ ఖండించారు. కాంగ్రెస్ నాయకులు ఈ సున్నితమైన అంశంపై కేవలం రాజకీయం చేయడానికే ప్రాధాన్యం ఇచ్చారని ఆయన తిప్పికొట్టారు.

### ఎన్ఐఏ విచారణ, సుదీర్ఘ న్యాయపోరాటం

ప్రారంభంలో బస్తర్ పోలీసులు ఈ కేసును నమోదు చేసినప్పటికీ, ఘటన తీవ్రత దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం విచారణను జాతీయ దర్యాప్తు సంస్థకి అప్పగించింది. ఎన్ఐఏ 2014 సెప్టెంబర్‌లో జగదల్‌పూర్ ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసి, ఈ కేసులో 101 మంది సాక్షులను విచారించింది. కేసు సమగ్ర విచారణకు రెండు జుడీషియల్ కమిషన్లు కూడా ఏర్పాటయ్యాయి.

# మూడు రోజులు యుద్ధానికి బ్రేక్

**అమల్లోకి వచ్చిన పుతిన్ ఆదేశాలు - అమెరికా ప్రతినిధులతో చర్చలే కారణం..**



ఉక్రెయిన్‌పై రష్యా వరుసగా దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఉక్రెయిన్‌పై దాడుల్ని మూడు రోజులపాటు నిలిపివేయాల్సిందిగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశించారు. శనివారం నుంచే ఈ ఆదేశాలు అమలవుతాయని పేర్కొన్నారు. దీనికి కారణం.. అమెరికా ప్రతినిధులు రష్యాలో పర్యటిస్తుండటమే. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేర్డ్ కుష్నర్ రష్యాలో పర్యటిస్తున్నారు. వారి రాక సందర్భంగా ఎలాంటి ఘర్షణ వాతావరణం ఉండకూడదనే ఉద్దేశంతో పుతిన్.. ఉక్రెయిన్‌పై దాడుల్ని నిలిపివేయాలని సైన్యాన్ని ఆదేశించారు. ఇప్పటికే ఇరువురూ రష్యా చేరుకున్నారు. అక్కడ ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని నివారించేందుకు, ఇరు దేశాల మధ్య సంధి కుదిర్చేందుకు రష్యాతో చర్చలు జరుపుతారు. రష్యా అధ్యక్షుడి ప్రతినిధి కిరిల్ డిమిట్రీవ్.. ఇద్దరు నేతలు స్టీవ్ విట్కాఫ్, జేర్డ్ కుష్నర్‌లు వారికి స్వాగతం పలికారు. కిరిల్ డిమిట్రీవ్.. గతంలో కూడా పుతిన్ తరపున ఉక్రెయిన్ యుద్ధం అంశంపై అమెరికా నేతలతో చర్చలు జరిపారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేసే అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు సరికొత్త, బలమైన ప్రతిపాదనలు తమ వద్ద ఉన్నాయని ట్రంప్ అన్నారు. అందుకోసమే తమ దేశ ప్రతినిధుల్ని రష్యా పంపిస్తున్నట్లు చెప్పారు. అయితే, ఆ ప్రతిపాదనలు ఏంటీ అనే విషయాన్ని మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. స్టీవ్ విట్కాఫ్, జేర్డ్ కుష్నర్‌లు గొప్పగా మధ్యవర్తిత్వం చేస్తారని, ఇప్పటికే వాళ్లు చాలా విజయం సాధించారని ట్రంప్ గుర్తు చేశారు. ఈ చర్చలు ఫలిస్తాయని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు.. తమపై దాడులు ఆపాల్సిందిగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ విజ్ఞప్తి చేశారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాలుగేళ్లకుపైగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

## విరిగిపడుతున్న కొండ చరియలు

# నేపాల్‌లో మళ్లీ ప్రకృతి విపత్తు?



హిమానీనదం విరిగిపడి భారీ వరదలతో అతలాకుతలమైన నేపాల్‌ను మరో ముప్పు వెంటాడుతోంది. తాజాగా జారీచేసిన వరద ప్రమాద హెచ్చరికలు ఆ దేశాన్ని తీవ్రంగా భయపెడుతున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో దార్చులా జిల్లాలోని భట్టార్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి చౌలానీ నది ప్రవాహానికి అడ్డంకిగా మారాయి. కొండలపై నుంచి జారిపడిన రాళ్లు, మట్టితో నదీ ప్రవాహం పాక్షికంగా నిలిచిపోయింది. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రాళ్లు తొలగిపోతే ఒక్కసారిగా దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ క్రమంలోనే నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా యంత్రాంగం సూచించింది. పరిస్థితిని పర్యవేక్షించేందుకు పోలీసులను రంగంలోకి దించింది. సహాయక చర్యల కోసం అత్యవసర ఫోన్ నంబర్లను విడుదల చేసింది. వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాలు ఇంకా కోలుకోకముందే ఈ కొత్త ముప్పు పొంచి ఉండటం ఆందోళనకరంగా మారింది.

# పాక్ సైన్యంపై బీఎల్ఏ పంజా

- **దాడిలో 25మంది సైనికులు దుర్మరణం**
- **అయినా.. నోరు మెదపని పాకిస్థాన్**

పాక్ సైన్యానికి, బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ)కు మధ్య భీకర పోరు జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా బీఎల్ఏ జరిపిన దాడిలో 25 మంది పాక్ సైనికులు మరణించారు. ఈ విషయాన్ని బీఎల్ఏ తాజాగా వెల్లడించింది. పాక్ దాడులకు బదులుగా, బీఎల్ఏ జరిపిన వేర్వేరు దాడుల్లో పాక్ సైనికులు మరణించినట్టు తెలిపింది. దీంతో బెలూచిస్తాన్ ప్రాంతంలో మరోసారి ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను కూడా బీఎల్ఏ రిలీజ్ చేసింది. బీఎల్ఏకు చెందిన ఫతేహ్ స్క్వాడ్ ఈ దాడి చేసినట్టు ప్రకటించింది. శుక్రవారం జియారత్ క్రాస్ వద్ద పాక్ మిలిటరీ కాన్వాయ్‌కు చెందిన రెండు వాహనాలు వెళ్తుండగా బీఎల్ఏ దాడి చేసింది. ఈ ఘటనలో 18మంది పాక్ సైనికులు మరణించగా, మరికొందరు గాయపడ్డారు. ఫతేహ్ స్క్వాడ్.. బీఎల్ఏలో చాలా బలమైన సాయుధ రెబెల్ గ్రూప్. బెలూచిస్తాన్ పర్వత ప్రాంతాల్లో, గెర్రిల్లా తరహా మెరుపు దాడులు చేయగల సామర్థ్యం ఈ గ్రూప్ సొంతం. ప్రమాదకరమైన దాడుల్ని ఈ గ్రూప్ చేపడుతుంది. గత ఏడాది మార్చిలో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను హైజాక్ చేసింది కూడా ఈ గ్రూపే. బీఎల్ఏకు చెందిన ఎస్‌టీఓఎస్ గ్రూపు పాక్ సైన్యంపై దాడి చేసింది. రిమోట్ కంట్రోల్ వాహనంతో దాడి చేయగా, ఏడుగురు సైనికులు



మరణించారు. ఈ రెండు దాడులపై పాక్ నుంచి ఎలాంటి ప్రకటనా రాలేదు. ఈ ఘటనలు పాక్ సైన్యం వైఫల్యంగా అక్కడి విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ వైఫల్యంగా స్థానికులు ఆరోపిస్తున్నారు. పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బెలూచిస్తాన్‌లో కొంతకాలంగా ఆందోళనలు జరుగుతున్నాయి. బలూచ్ పౌరులు తమను తాము స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నారు. పాక్ ప్రభుత్వం నుంచి విముక్తి కావాలని కోరుకుంటూ పోరాటం చేస్తున్నారు. అయితే, పాక్ ప్రభుత్వం మాత్రం ఈ ఉద్యమాన్ని తీవ్రంగా అణిచివేస్తోంది.

# పీకాక్స్ పర్వతంపై అటాక్ చేస్తాం: ట్రంప్



పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లోని 'పికాక్స్ పర్వతం' కింద ఉన్న భూగర్భ అణు కేంద్రంపై త్వరలోనే దాడిచేస్తామన్నారు. అక్కడ జరిగే అణు కార్యకలాపాలను అగ్రరాజ్యం నిశితంగా గమనిస్తోందని తెలిపారు. టెహ్రాన్ చేతికి అణ్వాయుధం దక్కకుండా చూడటమే తమ ప్రధాన ఉద్దేశమని ఓవల్ ఆఫీసులో నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌పై సైనిక చర్య ప్రారంభించి ఐదు నెలలైందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ ఐదు నెలల్లో ఆ దేశం అణ్వాయుధాలను తయారు చేయకుండా అడ్డుకోగలిగి తాము విజయం సాధించినట్టు తెలిపారు. ఇరాన్ లోని కుహ్-ఎ కోలంగ్ గాజ్ లా పర్వతాన్ని స్థానికంగా పికాక్స్ పర్వతం అని పిలుస్తారు. ఇది జాగ్రోస్ పర్వత శ్రేణిలో.. నతాంజ్ అణు కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇరాన్ తన అణు కార్యక్రమానికి అవసరమైన సెంట్రిఫ్యూజ్‌లను ఇక్కడికి తరలించి ఉండొచ్చని ఇజ్రాయెల్ నిఘా వర్గాలు గతంలో అంచనా వేశాయి. ఈ కేంద్రంలో ప్రస్తుతం ఎలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయనే దానిపై మాత్రం స్పష్టత లేదు. కాగా.. ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తమ సార్వభౌమత్వాన్ని అమెరికా ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. తమపై దాడులకు ప్రతిగా పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటున్నట్టు వెల్లడించింది. ఒకవేళ, ట్రంప్ హెచ్చరించినట్లు పికాక్స్ పర్వతంపై అమెరికా దాడి చేస్తే.. పశ్చిమాసియాలో ఘర్షణలు మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదముంది.

## ఇరాన్‌లోని ఖర్గ్‌పై అమెరికా అటాక్

అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం మరింత తీవ్రమవుతోంది. ఇరాన్‌కు చెందిన ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా దాడి చేసింది. ఖర్గ్ ఐలాండ్ వద్ద ఉన్న ఒక ఆయిల్ ట్యాంకర్‌పై అమెరికా మిస్సైల్ దాడి చేసింది. ఇరాన్ తీరానికి ఖర్గ్ ఐలాండ్ 33 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇరాన్ నుంచి చమురు రవాణాకు ఈ దీవి చాలా కీలకం. ఇక్కడినుంచే క్రూడాయిల్‌ను ఇరాన్.. విదేశాలకు తరలిస్తుంది. అందుకే, అమెరికా.. ఈ దీవిని లక్ష్యంగా ఎంచుకుని దాడి చేస్తోంది. ఇరాన్‌పై దాడి చేస్తామని శుక్రవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఇరాన్‌లోని పిక్కెక్స్ పర్వత ప్రాంతంలో ఉన్న భూగర్భ అణు కేంద్రంపై దాడి చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ అణ్వాయుధం తయారు చేయకుండా నిరోధించాలనేదే తమ లక్ష్యమని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఈ వార్నింగ్ ఇచ్చిన తర్వాత కొన్ని గంటల్లోనే ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా నాలుగు మిస్సైళ్లతో దాడి చేసింది. ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా దాడి చేయడం ఇది మూడోసారి. తాజా దాడికి సంబంధించి జరిగిన నష్టంపై ఎలాంటి ప్రకటనా రాలేదు. అటు అమెరికా.. ఇటు ఇరాన్.. ఈ దాడిపై ఇంకా స్పందించలేదు. మరోవైపు లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. దక్షిణ లెబనాన్‌లోని అలి తాహెర్ ప్రాంతాన్ని 'ఆపరేషన్ కంట్రోల్' ద్వారా అధీనంలోకి తెచ్చుకున్నామని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఉగ్రవాద సంస్థ హిజ్బుల్లాకు చెందిన భూగర్భ స్థావరాలు, ఆయుధ భాండాగారం వంటివి ఈ ప్రాంతంలోనే ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.






# పదిరోజుల తరువాత.. సజీవంగా

నేపాల్‌లో ఏవైపు చూసినా బురద.. శిథిలాలు.. కూలిపోయిన భవనాలే..! వరదలు సృష్టించిన బీభత్సం అనంతరం సహాయక బృందాలు చేపట్టిన ముమ్మర గాలింపులో పదో రోజైన శనివారం మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగంలో చిక్కుకున్న ఓ చైనా కార్మికుడిని సహాయక సిబ్బంది సురక్షితంగా వెలికితీశారు. అదే సమయంలో శిథిలమైన ఇంట్లో చిక్కుకున్న 64 ఏళ్ల మహిళను సైతం ప్రాణాలతో కాపాడారు. ఈ రెండు ఘటనలు తీవ్ర విషాదంలో కొట్టుమిట్టాడుతున్న నేపాల్లో కొత్త ఆశలు నింపాయి. చైనా కార్మికుడి రక్షణ కోసం నేపాల్ సైన్యం, దక్షిణ కొరియాకు చెందిన విపత్తు సహాయక నిపుణులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. 225 మీటర్ల పొడవైన సొరంగంలో చిక్కుకున్న అతడి కోసం తీవ్రంగా శ్రమించారు. బురద, శిథిలాలను తొలగిస్తూ ముందుకు సాగిన సిబ్బంది చివరకు అతడిని సజీవంగా గుర్తించారు. బయటకు తీసుకొచ్చిన వెంటనే వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తనను రక్షించేందుకు వచ్చిన సిబ్బందిని చూసిన క్షణం ఆ వ్యక్తి తీవ్ర భావోద్వేగానికి గురైనట్లు అధికారులు తెలిపారు. ఆగస్టు 26న నేపాల్లో హిమానీనదం విరిగిపడటంతో సంభవించిన వరదలకు పలు గ్రామాలు, ఇళ్లు, రహదారులు, వంతెనలు కొట్టుకుపోవడంతో పెను విషాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు 1300 మందికి పైగా మృతి చెందగా.. 5000 మందికి పైగా గల్లంతైనట్టు అధికారులు వెల్లడించారు. జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో చిక్కుకున్న వారి కోసం గాలింపు కొనసాగుతోంది.

# తండ్రి పేరిట సచిన్ ఫెలోషిప్



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తన తండ్రి ప్రొఫెసర్ రమేశ్ తెందుల్కర్ జ్ఞాపకార్థం క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ కీలక ప్రకటన చేశారు. ప్రతి సంవత్సరం ఎండీ (డాక్టర్ ఆఫ్ మెడిసిన్) చేసే ఒక విద్యార్థికి ఆర్థికంగా సాయం అందించనున్నారు. యువ డాక్టర్లను ప్రోత్సహించేందుకు ముందడుగు వేశారు. ఇంగా హెల్త్ ఫౌండేషన్‌తో కలిసి తెందుల్కర్ ఫౌండేషన్ ఈ ఫెలోషిప్‌ను ఇవ్వనుంది. శ్రీనగర్లోని క్లెఫ్ట్, క్రానియోఫేషియల్ కేర్‌లో ప్రత్యేక శిక్షణ కోసం ఏటా ఎండీ చేసే ఒకరిని ఎంపిక చేయనుంది. "నాకు చిన్నప్పటి నుంచి క్రికెట్ అంటే ఇష్టం. మా నాన్న నాలో అంతకంటే ఎక్కువ చూశారు. నేను ఏమవ్వాలో నిర్ణయించడానికి ఎప్పుడూ ప్రయత్నించలేదు. స్వయంగా కనుక్కొనేందుకు అవసరమైన స్వేచ్ఛను నాకు ఇచ్చారు. నా తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థుల కోసం ఫెలోషిప్‌ను అందించనుండటం సంతోషంగా ఉంది. మా నాన్న నమ్మిన సిద్ధాంతం ఇది. విద్యే అవకాశాలను సృష్టిస్తాయని ఆయన భావించారు. అది ఇతరులకు ఉపయోగపడితే అంతకుమించిన పరమార్థం మరొకటి ఉండదు. ఉపాధ్యాయుని పాఠాలు ఒక విద్యార్థితో ప్రారంభం కావచ్చు. కానీ, వారి ప్రభావం ఎందరో జీవితాలకు, ఎన్నో తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని సచిన్ పోస్టు పెట్టారు.

## 'పిరికి పందలతో పోటీ పడ్డాను'

డైమండ్ లీగ్ ఫైనల్స్‌లో ఓడిపోవడంతో ఒలింపిక్ పతక విజేతకు పట్టరాని కోపంవచ్చింది. తన ప్రత్యర్థులపై పరుష వ్యాఖ్యలు చేశాడు. వారంతా మూర్ఖులు, పిరికిపందలు అంటూ విమర్శించాడు. ఇంతకీ అసలేమైంది?

బ్రస్సెల్స్ వేదికగా డైమండ్ లీగ్ పోటీలు జరుగుతున్నా యి. అందులో 1500 మీటర్ల రేసును ఒలింపిక్ పతక విజేత, నార్వేకు చెందిన జాకబ్ ఇంగెబ్రిట్సెన్ నాలుగో ప్లేస్‌తో ముగించాడు. చివరివరకూ దాదాపు అగ్రస్థానంలో ఉన్న అతడు లైన్‌కు చేరువగా వస్తున్న తరుణంలో ఒక్కసారిగా వెనకబడ్డాడు. దీంతో టాప్–3లోనూ నిలవలేకపోయాడు. ఆస్ట్రేలియా అథ్లెట్ మేయర్స్ కామెరూన్ (3:30.14), కెన్యాకుచెందిన కోయిచ్ ఫన్యుయెల్(3:30.18),యూఎస్‌ఏ అథ్లెట్ స్ట్రాండ్ ఇథన్ (3:30.50) తొలి మూడు స్థానాల్లో ఉన్నారు. ఈ క్రమంలోనే రేసు ముగిసిన తర్వాత ఇంట ర్వ్యూలో జాకబ్ తీవ్ర వ్యాఖ్యలుచేశాడు. చివరి 30మీటర్లకు వచ్చేసరికి ప్రత్యర్థులు ఒక్కసారిగా తనకు అడ్డుగా పరిగెత్తి నట్టు అతడు ఆరోపించాడు. "నా ప్రత్యర్థులంతా పిరికిపంద లు. వారంతా ఓ క్యూ లైన్ మాదిరిగా పరిగెడుదామని భావించారు.ఒకరి వెనుక ఒకరు దాక్కున్నారు. ఇక, ఆఖరులో నా ముందున్న రన్నర్ సరిగా పరిగెత్తకపోవడంతో నా లైన్ తప్పిపోవాల్సి వచ్చింది. నేను అలాంటి పరిస్థితుల్లోకి వెళ్లాలని అనుకోలేదు. కానీ, చివరికి తప్పలేదు. ఇదంతా ప్రత్యర్థుల వ్యూహంలో భాగమే.తన సొంత టీమ్మేట్ కోసమే వారు అలాచేశారు.ఈరేసు ఫలితంతో చాలా నిరాశ చెందాను. కొంతమంది పిరికివాళ్లతో పోటీ పడ్డా. తొలిస్థానంలో ఉన్న కామెరూన్ మాత్రమే కాస్త మంచి రేసర్‌లా కనిపించా డు. మిగతావారంతా ఓడిపోయినవారే" అని జాకబ్ వ్యాఖ్యానించాడు.

## బీసీసీఐకి ఒలింపిక్ సంఘం షాక్




ఆసియా క్రీడల్లో క్రికెటర్ల సౌకర్యార్థం మౌలిక వసతులు లేకపోవడంపై అసంతృప్తితో ఉన్న బీసీసీఐకి భారత ఒలిం పిక్ సంఘం షాకిచ్చింది. జపాన్‌లోని ఐచీ–నగోయాలో టెంట్‌లోనే డ్రెస్సింగ్ రూమ్, 500 మీటర్ల దూరంలో వాష్ రూమ్‌పై భారత బోర్డు ఫిర్యాదును తిరస్కరించింది. నిర్వాహకులు ఏర్పాటుచేసిన వాటితోనే సర్దుకుపోవాలని సూచించింది ఐఓఏ. ఒకవేళ టీమిండియా క్రికెటర్లకు ఇబ్బందిగా ఉంటుందని భావిస్తే.. సొంత ఖర్చుతో ఏర్పాట్లు చేసుకోవచ్చని పేర్కొంది. దాంతో.. టోర్నీ నిర్వాహకులను నమ్ముకునే కంటే భారత ప్లేయర్ల కోసం మెరుగైన వసతులు కల్పించడంపై బీసీసీఐ దృష్టి సారించనుంది. సెప్టెంబర్ 19 నుంచి జపాన్ వేదికగా ఆసియాక్రీడలు మొదలవ్వనున్నాయి. అయితే.. ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొనే అథ్లెట్లు, క్రికెటర్లకు వసతులు, ఏర్పాట్లు మాత్రం ఆశించిన స్థాయిలో లేవు. టెంట్లలో లేదా కంటైనర్లలో వసతి,ఆమడదూరంలో టాయిలెట్లు.. వంటివి క్రికెటర్లకు అసౌకర్యాన్ని కలిగిస్తాయని వాపోతున్న బీసీసీఐకి కీలక సూచన చేసింది భారత ఒలింపిక్ సంఘం. టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం ప్రకారం.. వసతులపై అభ్యంతరం ఉంటే సొంతంగా ఏర్పాటు చేసుకునేందుకు అభ్యంతరం చెప్పబోమని బీసీసీఐకి ఐఓఏ స్పష్టం చేసింది.

# కేఎల్ లేకున్నా.. మేం రెడీ!

### దులీప్ ట్రోఫీ ఫైనల్ పోరుపై తిలక్ వర్మ



దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు సర్వం సిద్ధమైంది. ఆదివారం నుంచే ఈస్ట్ జోన్, సౌత్ జోన్ జట్ల మధ్య తుది పోరు జరగనుంది. తిలక్ వర్మ నాయకత్వంలోని సౌత్ జోన్ జట్టులో సిరాజ్, దేవదత్ పడిక్కల్ ఆడటం ఖాయమే. అయితే, కేఎల్ రాహుల్ రాకపై సందిగ్ధత ఉంది. రాహుల్ ఈ మ్యాచ్‌లో ఆడటం లేదని తిలక్ వెల్లడించాడు. ఫైనల్ నేపథ్యంలో ఇరు జట్ల కెప్టెన్లు తిలక్, ఇషాన్ కిషన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

**షమీని సమర్థంగా అడ్డుకొంటాం: తిలక్**

"సీనియర్ పేసర్ షమీని అడ్డుకొనేందుకు సిద్ధంగానే ఉన్నాం. ఈ మ్యాచ్ రసవత్తరంగానే ఉండబోతోంది. గత మ్యాచ్‌లో షమీ ఎలా బౌలింగ్ చేశాడో మేం గమనించాం. బ్యాటర్లను ఇబ్బంది పెడుతూ లైన్ అండ్ లెంగ్త్‌తో కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తాడు. అతడి బౌలింగును ఎదుర్కొని సత్తా చాటుతాం" అని తిలక్ వర్మ తెలిపాడు.

**అది.. కేవలం నంబర్ మాత్రమే: ఇషాన్**

"మహ్మద్ షమీ అత్యుత్తమ ప్లేయర్. బెంగాల్ తరఫున ఆడేటప్పటి నుంచి అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడు. వికెట్లు తీయడంతోపాటు మైదానంలో తన శక్తినంతా వినియోగిస్తాడు. భారత క్రికెట్‌కు ఎన్నో సేవలు అందించాడు. ఇప్పుడందరూ వయసు గురించి మాట్లాడుతున్నారు. కానీ, అది కేవలం ఒక నంబర్ మాత్రమే. అతడి కష్టం గురించి ఎవరూ అనడం లేదు. ఇప్పటికీ షమీ భాయ్‌లో వికెట్ల దాహం తీరలేదు" అని ఇషాన్ తెలిపాడు. షమీతోపాటు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఎలా ఆడతాడనేది ఆసక్తికరంగా మారింది. సెమీస్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు.

**దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు అగార్కర్**

చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ దులీప్ ట్రోఫీ ఫైనల్ చూసేందుకు చెన్నై వెళ్తున్నాడు. అతడి పదవీకాలంపై ఇటీవల పెద్ద చర్చే జరిగింది. అక్టోబర్ 4 వరకు ఉన్నప్పటికీ.. వచ్చే ఏడాది వరల్డ్ కప్ వరకూ పొడిగింపు ఉండే అవకాశం ఉంది. ఆ విషయంపై చెన్నైలో బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా అగార్కర్ మధ్య సమావేశం జరగనుంది. ఇటీవల రివ్యూ మీటింగ్‌కు వ్యక్తిగత కారణాల వల్ల అగార్కర్ గైర్హాజరైన సంగతి తెలిసిందే. ఇక ఆసియా గేమ్స్ కోసం భారత్ మరో రెండు వారాల్లో జపాన్‌కు వెళ్లనుంది. జట్టుతోపాటు అదనంగా మరికొందరిని నెట్ బౌలర్లుగా పంపించాలని మేనేజ్మెంట్ భావిస్తోంది. మయాంక్ యాదవ్, కార్తిక్ త్యాగితోపాటు మోసిన్ ఖాన్ అవకాశం ఇవ్వనున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఆసియా క్రీడలకు హెడ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్న వీవీఎస్ లక్ష్మణ్ విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకొన్నట్టు సమాచారం.

# పీసీబీ వద్దే రిమోట్ కంట్రోల్

### మాజీ క్రికెటర్ ఘాటు విమర్శలు

పాకిస్థాన్ క్రికెట్ పతనావస్థకు చేరడానికి ప్రధాన కారణం బోర్డేనని మాజీ ఆటగాళ్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్ చేతిలో ఘోర ఓటమిని చవిచూసిన తర్వాత ఆటగాళ్లతోపాటు కోచింగ్ సిబ్బందిపై పీసీబీ వేటు వేసింది. ప్రధాన కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌ను స్వదేశానికి పిలిపించింది. ఇక, సెలక్టర్ పదవికి మిస్బా ఉల్ హక్ రాజీనామా చేయడం సంచలనంగా మారింది. ఇప్పుడు పీసీబీ దృష్టంతా చీఫ్ సెలక్టర్ అకిబ్ జావెద్‌పైనే ఉంది. ఈ నేపథ్యంలోనే పాక్ బోర్డు తర్వాతి టార్గెట్.. కెప్టెన్ బాబర్ అజామ్ అంటూ మాజీ క్రికెటర్ రషీద్ లతీఫ్ వ్యాఖ్యానించాడు. "మీరు (పీసీబీని ఉద్దేశిస్తూ) జట్టును 'రిమోట్ కంట్రోల్ ద్వారానే నడపాలని అనుకుంటున్నట్లు ఉంది. సర్ఫరాజ్, ఉమర్ గుల్‌ను ఎందుకు ఇంగ్లాండ్‌కు పంపారు? ఇప్పుడు ఆ ఇద్దరిని ఎందుకు వెనక్కి పిలిచారు? గ్యారీ కిర్‌స్టెన్, జాసన్ గిలెస్పీ నుంచి అధికారాల ను ఎందుకు తొలగించారు? మీ నిర్ణయాలు ఏంటో అర్థం కావడం లేదు. మీ మాట కెప్టెన్ బాబర్ అజామ్ వినకపోతే అతడిని తొలగించి ఉండాల్సింది కదా..! అలా కాకుండా సర్ఫరాజ్, ఉమర్‌పై వేటు ఎందుకు? వీరి తర్వాత మీ లక్ష్యం ఎవరు? బాబర్ అజామేనా?" అని ఘాటుగా పోస్టు పెట్టాడు.



**బాబర్ రాజీనామా చేయాల్సింది..**

"పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చేతిలో బలిపశువులైన ఆటగాళ్లు, కోచ్లకు సంఘీభావంగా కెప్టెన్ బాబర్ అజామ్ ఇప్పటికే రాజీనామా చేస్తే బాగుండేది. స్క్వాడ్‌లోని సగం జట్టును వెనక్కి పిలిపించడమంటే చిన్న విషయం కాదు. ఒకవేళ నేను ఆ ప్లేస్‌లో ఉండుంటే.. కెప్టెన్సీని వదిలేసేవాడిని. ఇప్పుడు నువ్వు (బాబర్) డమ్మీ సారథిగా మారిపోయావు. ఇమామును స్వదేశానికి పంపించారంటే అతడికి గాయమైంది కాబట్టి అని అర్థం చేసుకుంటాం. మరో ఆటగురిని ఎందుకు పంపారు? పాక్‌కు చాంపియన్స్ ట్రోఫీని అందించిన కోచ్‌తోపాటు స్టార్ పేసర్‌నూ వెనక్కి పిలిపించారు. ఇలాంటప్పుడు వారికి మద్దతుగా నిలవాల్సింది. కానీ సైలెంట్‌గా ఉన్నావు. పీసీబీకి నీలాంటి డమ్మీ కెప్టెన్ అవసరం ఎప్పుడూ ఉంటుంది" అని లతీఫ్ విమర్శించాడు.

# చైతన్య రథం సినిమా



## వైరల్ అవుతున్న ప్యారడైజ్ క్లిప్!



హీరో నాని సినీ రంగ ప్రవేశం చేసి తాజాగా 18 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక పోస్టులు, ఎడిట్స్, వీడియోలతో అభిమానాన్ని చాటుకున్నా రు. నాని కెరీర్‌లోని కీలక చిత్రాలను గుర్తు చేసుకుంటూ.. ఆయన సాధిం చిన విజయాలను సెలబ్రేట్ చేశారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించి, తర్వాత హీరోగా మారి నేచురల్ స్టార్‌గా ఎదిగిన నాని ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచింది. తన 18 ఏళ్ల సినీ ప్రయాణంపై నాని కూడా సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 18 ఏళ్లు పూర్తవడంతో సినిమాల్లో తాను ఇప్పుడు పెద్దవాడిన య్యాననే భావనను సరదాగా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన మరో కామెంట్ అభిమానులను మరింతగా ఆకట్టుకుంది. ఇన్నేళ్లుగా తనపై అభిమానులు చూపిస్తున్న ప్రేమను ఎప్పటికీ తేలికగా తీసుకోనని నాని స్పష్టం చేశారు. తన కెరీర్‌లో అభిమానుల పాత్ర ఎంతో కీలకమనే విషయాన్ని నాని మరోసారి గుర్తు చేసుకున్నారు. తనపై ప్రేక్షకులు, అభిమానులు చూపిస్తున్న ప్రేమను తాను ఎప్పుడూ అలుసుగా తీసుకోలేదని.. భవిష్యత్తులోనూ తీసుకోనని ప్రామిస్ చేశారు. 18 ఏళ్ల కెరీర్‌ను పూర్తి చేసుకున్న సందర్భంగా నాని చేసిన ఈ మాటలు అభిమానులకు బాగా కనెక్ట్ అయ్యాయి. స్టార్ హీరోగా ఎదిగిన తర్వాత కూడా అభిమానుల ప్రేమకు ఇంత విలువ ఇస్తూ మాట్లాడటంతో సోషల్ మీడియాలో ఆయనపై ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఇక తన 18 ఏళ్ల సినీ ప్రయాణానికి సంబంధించిన ఈ ప్రత్యేక సందర్భాన్ని నాని తన రాబోయే చిత్రం 'ది ప్యారడైజ్'కు సంబంధించిన క్లిప్‌తో పంచుకోవడం మరింత ఆసక్తిని పెంచింది. సినిమానుంచి షేర్ చేసిన ఈ క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది.

## కోల్‌కతా బ్యాక్‌డ్రాప్ కథతో..



దిగ్గజ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న తదుపరి చిత్రంపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కమల్ హాసన్‌తో తీసిన గ్యాంగ్‌స్టర్ డ్రామా చిత్రం ఆశించిన విజయం సాధించకపోవడంతో, మణిరత్నం మళ్లీ తన మార్క్ రొమాంటిక్ జోనర్‌లోకి అడుగుపెట్టారు.

విజయ్ సేతుపతి, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన తొలి గ్లింప్స్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. కోల్‌కతా నగరంలోని విభిన్న రంగులు, అక్కడి వీధులు, స్థానిక రైళ్లు మరియు సాంస్కృతిక వాతావరణాన్ని ఈ టీజర్ అందంగా ఆవిష్కరించింది. మణిరత్నం ప్రతిష్టాత్మక చిత్రాల్లో ఒకరైన 'యువ' సినిమాను ఈ కోల్‌కతా బ్యాక్‌డ్రాప్ మరోసారి గుర్తుచేస్తోంది. మణిరత్నం విజువల్ స్టైల్‌కు తగినట్లుగా ఏ.ఆర్. రెహమాన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఈ చిత్రానికి ఏవీక్ ముఖోపాధ్యాయ్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఎస్. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఏకా లఖాని కాస్ట్యూమ్ డిజైనర్‌గా, శర్మిష్ఠ రాయ్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. ఈ సినిమా టైటిల్‌ను సెప్టెంబర్ 7న అధికారికంగా ప్రకటించబోతుంది.

### ఫన్ ఎలిమెంట్‌తో
## 'కామ్రేడ్ కళ్యాణ్'

కంటెంట్‌ను నమ్మి సినిమాలు చేసే యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు హీరో శ్రీవిష్ణు. అతను చేస్తున్న లేటెస్ట్ ప్రాజెక్టు 'కామ్రేడ్ కళ్యాణ్'. జానకిరామ్ మారెళ్ల దర్శకుడు. సినిమా ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 9న గ్రాండ్‌గావిడుదల కానుంది. థియేటర్లలో పూర్తిస్థాయి నవ్వుల విస్ఫోటనాన్ని పంచడానికి 'కామ్రేడ్ కళ్యాణ్' వస్తున్నా డని చిత్ర యూనిట్ ఇప్పటికే హింట్ ఇచ్చేసింది.తాజాగా మేకర్స్ టీజర్ లాంచ్ చేశారు. నక్సలైట్‌గా మారాలనుకున్నవ్యక్తి వెనుక ఓ కథ ఉంటుంది.. ఓ బాధ ఉంటుంది..నీ కథేంటి..అని సాగే వాయిస్ ఓవర్‌తో మొదలైంది టీజర్. నక్సలైట్ అంటే ఏంటి..నక్సల్ చేతిలో లైటు.. కమ్యూనిజం అంటే ఏంటీ.. కమ్యూనిస్టులు చెప్పే నిజం.. అందులో ఉన్న వేగుచుక్కలను, చీమల దండును ఊరు తండాలో చూసు కుందాం.. సాయి బుకింగ్స్ ఓపెన్ చేయిరా..? అంటూ శ్రీవిష్ణు స్టైల్‌లో సాగుతు న్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి.



పీరియడ్ యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న 1990ల కాలంనాటి వింటేజ్ ఫ్లేవర్‌లో.. ఆంధ్రా-ఒడిశా సరిహద్దులోని మాడుగుల నేపథ్యంతో తెరకెక్కుతోంది. మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సత్య, ముక్కు అవినాష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. కోన వెంకట్ సమర్పిస్తున్న చిత్రాన్ని వెంకట కృష్ణ కర్నాటి, సీత కర్నాటి నిర్మిస్తున్నారు. సినిమాకు విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తుంటే.. భాస్కరభట్ల సాహిత్యం సమకూర్చారు.

## మరో ప్రయోగంతో దర్శకుడు చంద్రసిద్ధార్థ్



ప్రముఖ దర్శకుడు చంద్ర సిద్ధార్థ్ మరో వినూత్న ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా 'ఈ పాట కోరినవారు నెమలిపాలెం నుండి రమ, జ్యోత్స్న, నందు, మురళి, కబీర్, ఢోల్ రవి మొదలగువారు' అనే హై-కాన్సెప్ట్ సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రానికి దర్శకత్వం వహించారు. 'ఏ ఫర్బిడెన్ రాగ ఫ్రమ్ ఎ ఫర్బిడెన్ సాగా' అనేది ఉప శీర్షిక. ఫిల్మోత్సవ్ బ్యానర్‌పై చంద్ర సిద్ధార్థ్ స్వయంగా నిర్మించిన సినిమా సెప్టెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇది కేవలం సినిమా మాత్రమే కాదని, భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత పొడవైన టైటిల్‌తో వస్తున్న తొలి చిత్రమని యూనిట్ చెబుతోంది. ప్రముఖ దివంగత దర్శక-రచయిత మదన్ అందించిన కథతో ఈ సినిమా రూపొందింది. మదన్ తన చివరి రోజుల్లో ప్లాన్ చేసిన ఈ కథాంశంపై చంద్ర సిద్ధార్థ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఒకప్పుడు మదన్ అందించిన కథతోనే 'ఆ నలుగురు' వంటి క్లాసిక్ చిత్రాన్ని తీసిన చంద్ర సిద్ధార్థ్, ఇప్పుడు మరోసారి ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేశారు. ఈ చిత్ర కథాంశం అత్యంత ఆసక్తికరంగా సాగుతుంది. ప్రతిరోజూ రాత్రి సరిగ్గా పదిన్నర గంటలకు ఒక నిర్దిష్ట రేడియో స్టేషన్‌నుంచి ఒకే పాట ప్రసారమవుతూ ఉంటుంది. ఆ పాటను నెమలిపాలెం నుండి రమ, జ్యోత్స్న, నందు, మురళి, కబీర్, ఢోల్ రవి మొదలగువారు కోరుతుంటారు. ఈ విభిన్నమైన కాన్సెప్ట్ ఆధారంగానే సినిమా టైటిల్‌ను పెట్టడం విశేషం. కేవలం వినోదం మాత్రమే కాకుండా, ఇది తెలుగు తెరపై వస్తున్న మొట్టమొదటి మిస్టరీ మ్యూజికల్ చిత్రం కావడం మరో ప్రత్యేకత. సౌండ్ థెరపీ, న్యూరోసైన్స్, బ్రెయిన్ మ్యాపింగ్, జ్ఞాపకాలు, మానవ మెదడుకు, ధ్వనికి మధ్య ఉన్న సంబంధం, అపరాధ భావన వంటి సరికొత్త అంశాలను మేళవించి దర్శకుడు ఈ మిస్టరీ కథనాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రంతో హర్ష హీరోగా టాలీవుడ్‌కు పరిచయమవుతున్నారు. ఆయన సరసన అమైరా గోస్వామి కథానాయికగా నటిస్తుండగా, సుజనా రెడ్డి, ఇనాయా సుల్తానా, రవివర్మ అనిరుధ్ శ్రీవాస్తవ, అశోక్‌వర్ధన్, రేఖా నిరోషా, సన్నీ, గిరి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రంలో సంగీతానికి అత్యంత ప్రాధాన్యత ఉండటంతో జే రెక్స్ అందించిన బాణీలు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

## ధర్మన్.. పరిగెత్తిస్తున్న మారిముత్తు

సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా ఇప్పుడు నటించిన సెన్సేషనల్ సీక్వెల్ సినిమా జైలర్-2 తర్వాత తను హీరోగా నటిస్తున్న మరో క్రేజీ మాస్ ప్రాజెక్టే "ధర్మన్". యువ దర్శకుడు అశ్వత్ మారిముత్తు తెరకెక్కి స్తున్న సినిమా షూట్ శరవేగంగా పూర్తవు తుంది. లేటెస్ట్‌గానే సినిమా రెండో షెడ్యూల్ కూడా పూర్తి చేసేసిన మేకర్స్ దీని పై క్రేజీప్రోమో కూడా వదిలారు. అయితే దర్శకుడు ఈ సినిమా ని మాములు స్పీడ్‌లో పూర్తి చేయడం లేదట. మామూలుగా నాలుగు రోజుల్లో ప్లాన్ చేసుకునే షెడ్యూల్ షూట్‌ని రెండే రోజుల్లో పూర్తి చేసేస్తున్నాడట. పైగా ఔట్ పుట్ కూడా ఏమాత్రం తగ్గకుండా వస్తున్నట్టు కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. సో ధర్మన్ ఇదే స్పీడ్‌లో వెళితే చాలా త్వరగానే షూట్ పూర్తి చేసుకొని రిలీజ్‌కి రావడం గ్యారెంటీ. ఇక ఈ సినిమాకి కూడా అనిరుద్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే యూనివర్సల్ హీరో కమల్ హాసన్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.




## మోహన్‌లాల్ 'ఆపరేషన్ గంగా'..

మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ తన కొత్త సినిమాను అధికారికంగా ప్రకటించారు. 'ఎల్367' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న సినిమాకు 'ఆపరేషన్ గంగా' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. ఈ మేరకు చిత్ర యూనిట్ విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను బట్టి ఈ సినిమా పూర్తిగా వార్ (యుద్ధం) బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్నట్టు స్పష్టమవుతోంది. ఈ భారీ ప్రాజెక్టును యువదర్శకుడు విష్ణు మోహన్ తెరకెక్కిస్తుండగా, ప్రముఖ నిర్మాత గోకులం గోపాలన్ శ్రీ గోకులం మూవీస్ పతాకంపై అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మోహన్‌లాల్‌తోపాటు అర్జున్ రాంపాల్, పార్తిబన్, ఆదిల్ హుస్సేన్,భాగ్యశ్రీ బోర్సే వంటి భారీ తారగణం నటించబోతుంది. కాగా.. చిత్రానికి టెక్నికల్ నిపుణులుగా గ్లోబల్ లెవెల్ టెక్నీషియన్స్ పనిచేస్తుండటం విశేషం. ప్రపంచస్థాయి యాక్షన్ మరియు విజువల్స్ అందించేందుకు మేకర్స్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన 'పుష్ప' చిత్రానికి పనిచేసిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మిరోస్లావ్ కుబా బ్రోజెక్ ఈ సినిమాకు కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు. శాశ్వత్ సచ్‌దేవ్ ఈ చిత్రానికి అదిరిపోయే సంగీతం అందిస్తున్నారు. 'కిల్', 'వార్'వంటి బాలీవుడ్, గ్లోబల్ యాక్షన్ చిత్రాలకు పనిచేసిన ప్రముఖ స్టంట్ డైరెక్టర్ ఓ సే-యోంగ్ ఈ సినిమాలోని భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను డిజైన్ చేయబోతున్నారు.

